THE ANDHRA PATRIKA (WEEKLY EDITION) MADRAS.

10 పేజీలు వెల 2 అణాలు

హైదరాబాదు ఉపాధ్యాయులకు ప్రాంతీయ భాషాభ్యాస సౌకర్యం ముఖ్యమంత్రి హామీ —4 వ పేజీ

ఆంధ్రపత్రిక

45 క్షేత్రములు బదరీనారాయణయాత్ర! 66 రోజులు
1—5—53 విజయవాడనుండి బయలుదేరును రైల్వే కిరాయి నీటు హిమాలయములో బస్ఛార్జీ రెండు పూటల భోజనము 1 పూట్ఫాస్ లేక టీతో సహా రు 465 0 0 వెంటనే పూర్తి వివరములకు వ్రాసి తెలుసుకొనుడు
మల్లికార్జున అండ్ కంపెనీ ఎలిగ్రిం పార్టీ ఆర్గనైజర్సు,
కంభం కర్నూలు జిల్లా
బ్రాంచీ 260, బి. నారాయణ & కంపెనీ 85 గిడ్డంగి వీధి మద్రాసు-1

Regd. No. M 5745 సంపుటం 40 సంచిక 12 FOUNDER : DESODHARAKA K NAGESWARA RAO ఆదివారము 12-4-1953

ఆస్తిఅప్పులు, సిబ్బంది విభజనకు కేంద్ర పర్యవేక్షణ మంచిదే

'ఆంధ్రరాజధాని, హైకోర్టు ఎక్కడ పెట్టుకోవలసే సమస్య సవ్యంగానే తేలుతుంది'

సంజీవరెడ్డిగారి ఆశాభావం

ప్రజాసోషలిస్ట్, కృషిక్ పార్టీల సహకారధోరణికి ఆంధ్రప్రదేశ కాంగ్రెస్ అధ్యక్షుని సంతృప్తి

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 ఆంధ్రరాజధాని హైకోర్టులను ఎక్కడ పెట్టటమా అనే విషయం చాలా సరసంగానే తేలిపోగలదని తాము విశ్వసిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి మా విలేఖరితో అన్నారు ప్రస్తుతం కాంగ్రెసు ప్రజాసోషలిస్టుపార్టీ కృషిక్‌లోక్ పార్టీవారు కలువుగోలు తనంగా ఉండాలనే వాంఛతోనే మాటలు చేతలు జరుపుతూ ఉన్నారని, ఇలాంటి వాతావరణంలో ఎట్టుదలలు తలెత్తటానికి అవకాశమేలేదని కూడా మాటల సందర్భంలో తెల్పారు.

ఆంధ్రకాంగ్రెసు శాసనసభా పక్షంతో కలిసి పని చేయటానికి వచ్చిన లోక్ పార్టీ సభ్యులు కాలా వెంకట్రావుతో ప్రకటిస్తున్నారని ఇలాటి మన వస్తత్వం భవిష్యత్తుకు ఎంతో ప్రయోజనకారిగా ఉంటుందని తాము భావిస్తున్నామని శ్రీ రెడ్డి అన్నారు

ఇలాగే ప్రజాసోషలిస్టు పార్టీవారు కూడా ఇంకా కాంగ్రెసుపార్టీతో సంబంధం విచ్ఛిన్నమనుకోక పోయినా రాజకీయ వాతావరణం చక్కబడటానికి కాంగ్రెసుతో సహకరిస్తారని ఆ పార్టీ నాయకులతో తమకు జరిగిన సంభాషణల సమ్మకం కలిగిస్తున్నవన్నారు.

రాజధాని, హైకోర్టు ఎక్కడ ఉండటమా అనేది సమస్యకూ సందర్భమేదని అంటూ శ్రీ సంజీవరెడ్డి అని ఆంధ్రదేశంలో నే ఉంటాయి!" అని చమత్కరించారు

నవ్యాంధ్రరాష్ట్రి అవతరణ

ఢిల్లీ ఆంధ్రసంఘంవారి ప్రత్యేక పరిషత్తు ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 నూతన ఆంధ్రరాష్ట్ర పర్యవసానాలు అభివృద్ధి పూర్వకాలనుగురించి శాస్త్రవిషయకమైన ఒక చర్చపరిషత్తును జరపడానికి ఢిల్లీ ఆంధ్రసంఘంవారు నిశ్చయించుకున్నారు. ఈ పరిషత్తు జూలైనెల మొదటి వారంలో ఢిల్లీలో జరుగుతుంది

ఈ పరిషత్తులో ఈ క్రింది అంశాలనుగురించి చర్చలు జరుగుతాయి, శాస్త్రాలు సమర్పింప బడతాయి (1) భూగర్భశాస్త్రం ఖనిజసంపదలు. (2) జీవోష్ణస్థితులు (3) నీరు విద్యుత్తు అభివృద్ధి (4) పరిశ్రమలు, వ్యాపారము, రవాణా (5) పంటలు, భూములు, వ్యవసాయం (6) ఆర్థికత, చరిత్ర, పురాతత్వం (7) భాష, సాహిత్యం, లలితకళలు, వార్తాపత్రికలు

ఈ చర్చల్లో అనేకమంది ప్రసిద్ధులు, పండితులు పాల్గొంటున్నారు పాల్గొనాలని ఇచ్ఛవున్నవారు, పై విషయాలలో దేనినిగూర్చి అయినా పత్రాలను పంపదలచుకున్నవారు, ఈ సంఘం కార్యదర్శికి 59, బాబర్ రోడ్డు, న్యూఢిల్లీ చిరునామాకు వ్రాసి వివరములను తెలుసుకోవచ్చును:

జర్మనీపై విమానాలకు భద్రత

బాన్, ఏప్రిల్ 10 జర్మనీపై విమానాలకు భద్రతా నిషేధం చేసేందుకుఇప్పుడున్న మూడుఎయిర్ కారిడార్లనూ కలిపి ఒక కారిడార్ ఏర్పాటు చేయడం మంచిదని రష్యా ప్రతిపాదించింది

బళ్ళారి ప్రాంతంలో రైల్వే ఆస్తి నష్టం

ప్రజాసభలో ఉపమంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 మార్చి 26 ఏప్రిల్ 8 తేదీలమధ్య బళ్ళారి ప్రాంతంలో రైళ్ళు ఆపడం, రైల్వే ఆస్తికి నష్టం కలిగించడం జరిగిందనీ సమయంలో ఇంకా తెలియలేదనీ రైల్వేల డిప్యూటీ మంత్రి నేడు ప్రజాసభలో తెలిపారు సివిల్, పోలీసు అధికారుల సహకారంతో పకాలంలో తగు చర్యలు తీసుకోవటానికి తగు ఏర్పాట్లు జరిగాయనీ, రైళ్ళవేగం తగించారనీ, రైలు కట్టకు గట్టి ఏర్పాటు చేయవలసిన అవసరముందేమో ఆలోచించ వలసిందిగా సదరన్ రైల్వేని కోరారనీ కూడా చెప్పారు

ఇంకా బళ్ళారి ప్రజల వ్యాయామైన కోర్కె పరిగణించదగిన పోవడం వల్లనేగదా అని ఒకరు అనగా, కోరికను తెలిపేందుకు మార్గం ఇదికాదని ఇక్కడ సభ్యులంతా వాళ్ళ ఏకీభవిస్తారను కొంటానని మంత్రి అన్నారు అంతేలో డిప్యూటీ స్పీకరు ఈ ప్రశ్నను, రాజకీయ సమస్యను లేపేందుకు ఉపయోగించుకో రాదన్నారు

పంపిణీ వ్యవహారాలపై ప్రభుత్వకమిటీ నియామకం: ప్రకాశంగారి అభిప్రాయం

ఆంధ్ర శాసన సభ్యుల తీర్మానంపట్ల కేంద్ర వైఖరి ఏమిటో గమనించాలని ప్రకటన

మద్రాసు ఏప్రిల్ 11 'ఆంధ్ర, పరిశిష్టరాష్ట్రాల ఆస్తి అప్పుల పంపకసూత్రాలను కేంద్రప్రభుత్వమే నిర్ణయిస్తుందని అంటున్నది ఆలోచించి పరిశీలింప వలసినదే అంతవరకూ బాగానేవుంది అంతేగాదు సిబ్బంది విభజన గూడా కేంద్రప్రభుత్వ అనుసంధానోద్యోగితో అనునిత్యమూ సంప్రదించి వ్యవహరిస్తారన్నదీ ఆలోచించదగిందే" అని ప్రజా సోషలిస్టునాయకులు టంగుటూరి ప్రకాశంపంతులుగారు ఆంధ్రరాష్ట్రి పంపకం వ్యవహారాలకు ఏర్పడిన విభజనసంఘ నియామకాన్నిగూర్చి ఇవాళ ఆంధ్ర పత్రిక ప్రతినిధిఅడగ్గా చెప్పారు

పంతులుగారు ఇంకా ఇట్లా చెప్పారు "కేంద్రమే ఆస్తిఅప్పుల పంపకం చేస్తుందంటున్నారు గదా? మద్రాసుప్రభుత్వం చేతుల్లో వాటి పూర్తిగా వదలి పెట్టలేదు అంతవరకూ బాగానే వుంది. అదీగా సిబ్బంది విభజనకూడా పీరికి వదిలి పెట్టక కేంద్రఉద్యోగి సంప్రదింపులతో పీరు వ్యవహరించవలసి ఉన్నదన్నారు ఇది ఆలోచించి పరిశీలించతగినదే"

ప్రశ్నించగా పంతులుగారు ఇట్లా అన్నారు: "కేంద్రమే ఆస్తిఅప్పుల పంపకం చేస్తుందంటున్నారు గదా? మద్రాసుప్రభుత్వం చేతుల్లో వాటి పూర్తిగా వదలి పెట్టలేదు అంతవరకూ బాగానే వుంది. అదీగా సిబ్బంది విభజనకూడా పీరికి వదిలి పెట్టక కేంద్రఉద్యోగి సంప్రదింపులతో పీరు వ్యవహరించవలసి ఉన్నదన్నారు ఇది ఆలోచించి పరిశీలించతగినదే"

ప్రకాశంగారు ఇవాళ ఉదయం కౌన్సిలు హాలులో విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్ర పత్రికతో మాట్లాడుతూ తెలియజెప్పారు ఇదంతా తూర్పు జర్మనీ డిప్యూటీ ప్రధాని వాల్టర్ ఆల్బ్రిట్స్‌కి తెలుసు కన్నారు

దేశంలో ఒట్టల మిల్లులు వాటి ఉత్పత్తి

కౌన్సిల్ ఆఫ్ స్టేటులో ప్రకటన

న్యూఢిల్లీ ఏప్రిల్ 10 దేశంలో ప్రతిదినిక మిల్లులు 118మిల్లులు 275 వున్నాయని నేడు స్టేట్సుకౌన్సిలు సభలో వాణిజ్యశాఖ మంత్రి సభివారి బల్లపై వుంచిన ప్రకటన తెలుపుతున్నది

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి సభివారి బల్లమీద వుంచిన ప్రకటనలో యింకా ఈ క్రింది విషయాలు వున్నాయి "మిల్లుల ఉత్పత్తిశక్తి ప్లానింగ్ కమిషను నివేదిక ననుసరించి 151 కోట్ల పౌండ్లనూలు 474 కోట్ల 40 లక్షల గజాలబట్ట అయి వున్నది 1952-53 సంవత్సరములో యిది 145 కోట్ల యల్ బి పౌండ్ల నూలు, 470 కోట్ల గజాల బట్ట ఉత్పత్తి చేస్తుందని అంచనా

దేశంలో 112 జతపవార మిల్లులు వున్నాయి వీటి ఉత్పత్తిశక్తి 13 లక్షల టన్నుల 1952 53 (జూలై జూన్)లో యిది 9,40,000 టన్నుల ఉత్పత్తి చేస్తుందని అంచనా

ఇండియా పాక్ ప్రధానుల సభ

ఢిల్లీలో 13న ప్రాతిపదిక చర్చలు

న్యూఢిల్లీ ఏప్రిల్ 10 ఇండియా పాకిస్తాన్ ప్రధానుల సమావేశానికి ప్రాతిపదికగా ఉద్యోగుల సమావేశం ఒకటి ఇక్కడ మే 13 న జరుగనున్నట్లు తెలిసింది

పాకిస్తాన్ విదేశాంగ శాఖ కార్యదర్శి అక్తర్ హుస్సేన్ సంయుక్త కార్యదర్శి హిల్లీ అదివారంనాడు ఇక్కడికి రానున్నారు ఇండియా తరపున విదేశాంగ వ్యవహారాల శాఖ పెర్మనెంట్ సెక్రటరీ ఆనంద్ విల్లా ఆర్ కె నెహ్రూ ఎ ఎఫ్ తయాబ్జీ మూడు నాలుగు రోజులు జరుగనున్న ఈ సమావేశంలో పాల్గొంటారు

దక్షిణాఫ్రికా పార్లమెంటు శాసనాలు

పరీక్షించే అధికారం కోర్టులకు ఉండకుండా చేస్తారట

జోహాన్స్‌బర్గ్, ఏప్రిల్ 9 దక్షిణాఫ్రికా పార్లమెంటు తనకిష్టమైన శాసనాన్ని పరీక్షించే అధికారం, ఏ కోర్టుకూ వుండకుండా చేసివేయగల ప్రభుత్వం త్వరలో ఒకబిల్లుప్రతిపాదిస్తుందని దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వ భూముల మంత్రి ఈ రాత్రి అన్నారు.

మూడేళ్లపాటు గోధుమ ఒప్పందం పొడిగింపు

అంతర్జాతీయసంఘనిర్ణయం

వాషింగ్టన్, ఏప్రిల్ 9 బుషెలుకు రెండు డాలర్ల 5 సెంట్ల గరిష్ఠధరతో ప్రస్తుత అంతర్జాతీయ గోధుమ ఒప్పందాన్ని యింకా మూడు సంవత్సరాల వరకూ పొడిగింప అంతర్జాతీయ గోధుమ సంఘసభ్యులలో అత్యధిక సంఖ్యాకులు అంగీకరించారని సదరు సంఘం నేడు ప్రకటించింది

ఈ ధరతో ఒప్పందాన్ని పొడిగించడానికి బ్రిటన్ అంగీకరించలేదు బుషెలుకు రెండుడాలర్ల గరిష్ఠధరకంటె హెచ్చుధర తమకు ఎంతమాత్రము సమ్మతం కాదని తెలిపారు.

ఈ అంతర్జాతీయ గోధుమ సంఘ అధ్యక్షుడు ఈవేళ ఈ క్రిందివిధంగా చెప్పారు 'బ్రిటన్ ఒప్పందంలో చేరకపోయినట్లయితే కోటాలు చాలా వరకు మార్చడం అవసరమవుతుంది

'ఈ ఒప్పందంలో పంతికొలుచేసే అవకాశం 14 రోజులవరకువుంటుంది సభ్యదేశాల ప్రభుత్వాలు జూలై 15 లోపుగా ఈ ఒప్పందాన్ని ధృవపరచాలి అంతేకాకుండా ఒప్పందంలో చేరివున్న దిగుమతి చేసుకునే దేశాలలో 100 కి 70 వంతులు ఎగుమతి చేస్తున్న దేశాలలో 100 కి 80 వంతులు ఒప్పందాన్ని ధృవపరిస్తే ఒప్పందం ఆగస్టు 1 న అమలులోనికివస్తుంది

అంతర్జాతీయ గోధుమ సంఘం నిర్ణయించిన కొత్త ధరను (బుషెలుకు 2 డాలర్ల 5 సెంట్లు) బ్రిటన్ నిరాకరించడంవల్ల ఒప్పందం పీటో కావచ్చునని లండన్‌లో అభిజ్ఞవర్గాలవారు తెలుస్తున్నారు దిగుమతి చేసుకునే దేశాల్లో 100 కి 70 వంతులు అంగీకరిస్తే గాని ఒప్పందాన్ని పొడిగించవీలులేదని సంఘాధ్యక్షులు నిన్న వాషింగ్‌టన్‌లో ప్రకటించారు మొత్తం దిగుమతి కోటాలలో బ్రిటన్‌కు 100 కి 30 వంతులకుపైగా ఉండడం వల్ల ఒప్పందాన్ని పొడిగించడం సాధ్యం కాదని ఈ వర్గాలవారు అంటున్నారు

బ్రిటను బుషెలుకు 2 డాలర్ల 5 సెంట్ల చొప్పున గోధుమను దిగుమతి చేసుకునే టయితే సంవత్సరానికి బ్రిటన్ అదనంగా 90 లక్షల డాలర్లు చెల్లించాల్సి వస్తుంది అచ్చే యూరోపు దేశాలలో తక్కువ ధరకు దిగుమతి చేసుకొనవలిసిన్యే ఎరిస్థితులు యేర్పడతవని బ్రిటన్ తెలుస్తున్నది

ప్రస్తుత అంతర్జాతీయ గోధుమ ఒప్పందం జూలై 31 న అంతమవుతుంది దీనిలో 46 దేశాలు సంతకాలు చేశాయి ఈ ఒప్పందాన్ని అనుసరించి సభ్యదేశాలకు గరిష్ఠ ఎగుమతి ధర బుషెలుకు 1 80 డాలర్లు కనిష్ఠ ధర బుషెలుకు 1 20 డాలర్లు

పశ్చిమ జర్మనీలో రష్యన్ గూఢచారులఅరెస్టు

బాన్ ఏప్రిల్ 10 పశ్చిమ జర్మనీ పోలీసులు నేడు తమదేశంలో పని చేస్తున్న సోవియట్ గూఢచారి మండలాన్ని పట్టుకొని బటబయలు చేసినట్లు ఉపాధ్యక్షుడు ఫ్రాన్ బ్లూచెల్ ప్రకటించారు.

ఈ గూఢచారి మండలంలో సోవియట్ సైనికోద్యోగుల వాయకత్వంలో తూర్పు బెర్లిన్‌లో వారి కార్యాలయం కేంద్రంగా పనిచేస్తున్నదని ఈ మండల ఆర్థిక శాస్త్ర విషయక శోధన పరిషత్తులోనుంచి దాగి వ్యవహరిస్తున్నదని గూడా ఈయన వ్యక్తం చేశారు

గతిశాత్రి పోలీసులు ఈ గూఢచారి మండలంమీద దాడిచేసి ఇంతవరకు ఖరీ మందిని అరెస్టుచేశారు ఇంకా కొన్ని అరెస్టులు ఈసందర్భంగా జరగగలవనుగూడా తెలుస్తున్నది ఇంతకూ అరెస్టు అయినవారిలో చాలామంది తూర్పుజర్మనీ సిటిజన్లు

నిముషం ఈ యేడులలో పశ్చిమ జర్మనీలో ఇటే గూఢచారి మండలాలు మూడింటిని పోలీసులు బద్దలు కొట్టారు ఇది మూడోది. ఇంతవరకు పగలకొట్టబడిన వాటి అన్నింటికంటే పెద్దది సోవియట్ యూనియన్‌కోసం పనిచేస్తున్నది. తిక్కిన రెండింటిలో బోలండుకోసం, మరొకటి ఫ్రాన్సుకోసం పనిచేశాయి

ఇప్పుడు బయటపడిన ఈ గూఢచారి మండలాని తూర్పు జర్మనీ సెక్యూరిటీ మంత్రి విల్ హెల్మ్ కెయిజర్ విదేశాంగమంత్రి అంటన్ ఆకర్మాన్, ప్రాంతాన్, హెన్‌డ్రిచ్ అనే ఇదరు ఉద్యోగులు పలాయనగావున్నట్లు ఇందులో వారి ప్రమేయం గూడా బాగావున్నట్లు డాక్టర్ బ్లూచెల్ పత్రికా విలేఖరులతో ఈ విషయాన్నిగూర్చి మాట్లాడుతూ తెలియజెప్పారు ఇదంతా తూర్పు జర్మనీ డిప్యూటీ ప్రధాని వాల్టర్ ఆల్బ్రిట్స్‌కి తెలుసు కన్నారు

సర్వీస్ కమిషన్ పరీక్షల్లో హిందీ

రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

తిరుపతి ఏప్రిల్ 9 రాష్ట్ర పబ్లిక్ సర్వీసెస్ కమిషన్‌తో సంప్రతించినమీదట పబ్లిక్ సర్వీసెస్ కమిషన్ పరీక్షలలో దేవనాగరి లిపిలో హిందీ ఎరీక్షణ కూడా యేర్పాటు చెయ్యాలని మద్రాసు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది హిందీ ప్రభుత్వభాషకనుక ఈ విధంగా యేర్పాటు జరిగింది ఈ ఎరీక్షల సందర్భంలో అవసరమైన సహాయం దక్షిణ భారత హిందీప్రచార సభనుంచి సర్వీసెస్ కమిషనువారు తీసుకొనవచ్చునని కూడా యీ వుత్తరువులో వున్నది (స్వ వి)

బందరు న్యాయవాదిపై ఆరోపణలు

హైకోర్టుతీర్పుపై అప్పీలుకు సుప్రీంకోర్టు అనుమతి

న్యూఢిల్లీ ఏప్రిల్ 10 మద్రాసు హైకోర్టు తీర్పుపై అప్పీలు చేసుకోవడానికి సుప్రీంకోర్టుకు బందరు న్యాయవాది బి నాగేశ్వరరావుగారికి ప్రత్యేక కారణమతి ఇచ్చింది

మద్రాసు హైకోర్టు ఇండియన్ బార్ కౌన్సిల్స్ ఆక్టు 12 (3) నిబంధనప్రకారం 5 ఏండ్లపాటు ప్రాక్టీసు చేయరాదని నాగేశ్వరరావుగారిని నిషేధించింది

సూర్యప్రకాశరావుగారు అనేవారు చేసిన ఆరోపణలను పురస్కరించుకొని కృష్ణాజిల్లా జడ్జి దర్యాప్తుచేసి నాగేశ్వరరావుగారిపై వృత్తిలో అక్రమ ప్రవర్తనకు సంబంధించిన 5 నేరాలు ఆరోపించారు ఆనేరాలు ఋజువుకాలేదని ఆ జడ్జి అభిప్రాయపడ్డారు హైకోర్టువారు 5 నేరాలలో 3 ఋజువుకాలేదంటూ, 4, 5 నేరాలక్రింద నాగేశ్వరరావుగారు దోషేనని అభిప్రాయపడారు దానిపై ఈఅప్పీలుకు అనుమతి కోరబడింది

పంజాబు నేషనల్ బాంకు కేసులో సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ ఏప్రిల్ 10: సుప్రీంకోర్టు ఇవ్వాళ పంజాబు నేషనల్ బాంక్ లేబర్ అప్పిలేట్ ట్రిబ్యునల్ నిర్ణయంపై చేసుకొన్న అప్పీలును కొట్టివేసింది ట్రిబ్యునల్ విచారణ జరుగుతూవుండగా బాంకువారు 150 మంది పనివారిని బరతరఫ్ చెయడం న్యాయవిరుద్ధమని కూడా నిర్ణయించారు.

ప్రభుత్వపు పెట్టుబడితో ఏర్పడిన ఫ్యాక్టరీలు: ఆర్థికశాఖ విచారణ

న్యూఢిల్లీ ఏప్రిల్ 10 ప్రభుత్వపు పెట్టుబడితో నెలకొల్పబడిన ఫ్యాక్టరీల పరిపాలనను లిమిటెడ్ కంపెనీలాగా నడపవచ్చునా లేదా అని—ఆర్థికశాఖ తీవ్ర విచారణలో పడ్డట్లు తెలుస్తున్నది

భారత ప్రభుత్వపు పెట్టుబడితో, సిందిఫర్టిలైజర్స్—కెమికల్స్ లిమిటెడ్ హిందుస్తాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ హిందుస్తాన్ షెడ్యూల్స్ లిమిటెడ్ హిందుస్తాన్ కేబుల్స్ లిమిటెడ్ హిందుస్తాన్ హౌసింగ్‌ఫ్యాక్టరీ లిమిటెడ్ నహాన్ ఫౌండ్రీ లిమిటెడ్ అనే కంపెనీలు నెలకొల్పబడిన సంగతి పాఠకులకు విదితమే ఈ కంపెనీల డైరెక్టర్ల బోర్డులలో అధికారులు అనధికారులు ఉన్నారు వీటి లెక్కలను అన్ని ప్రభుత్వ శాఖల లెక్కలను వీటేనే ఆడిటర్ జనరల్ తనిఖీ చేయరు ప్రభుత్వధనం తోటేనే ఖర్చులన్నీ ఆడిటర్ జనరల్ తప్పక తనిఖీ చేయాలి (స్వ వి)

నే నేను

మీ బిడ్డలకు ఏ బాధలున్నా విచారించి, మరి బాధనూ రాసిక మంచి బలాన్ని కలిగించేది నేనే మూలికలతో తయారైన ఆయుర్వేదౌషధాన్ని నేనే అర్నికా టోట్లా 1 4½ 8 ఔన్సులలో రు 0 6-0, 1-6-0; 2-4 0 ఖరీదులకు అమ్ముడవుచున్నది నేనే మీ

జె డబ్ల్యు డిపో గ్రైప్‌టానిక్

మద్రాసు జింఖానా రేసులు

1953

గిండీ, రేసు కోర్సులో

సోమవారము - 13 ఏప్రిల్ 1953

"ఉగాది" కప్పు

పాలసుగంధ లేహ్యం

ఆకస్మికమైన మేహములు మేహపొడలు మచ్చలు, కురుపులు దద్రువ్యాధులు కుష్ఠు మలబద్ధము, కీళ్లనొప్పులు మొదలగు వ్యాధులను అరికట్టుటలో అద్భుతమైనది. 2 డబ్బీలు వెలలు 20 తులములు డబ్బీ రు. 2-0-0 పోస్టేజి ప్రత్యేకము

పి సి ఏ అండ్ కంపెనీ, ఆయుర్వేద సమాజం పెరిదేవి (నెల్లూరు జిల్లా)

దక్షిణ రైల్వే.

దక్షిణ రైల్వే గ్రెయిన్ పాపులకు పచ్చి బియ్యము, ఉప్పుడు బియ్యము సప్లయి చేయుటకు టెండర్లు

రైల్వే గ్రెయిన్ పాపులకు పచ్చి బియ్యము, ఉప్పుడు బియ్యము సప్లయి చేయుటకు సీలు చేసిన కవర్లలో టెండర్లు, చీఫ్ కామర్స్, జాయింట్ పర్చేజింగు బోర్డు, సదరన్ గ్రూప్, C/o కంట్రోలర్ ఆఫ్ గ్రెయిన్ పాపులు దక్షిణ రైల్వే, మద్రాసు లిమిటెడ్ స్టేషన్ బిల్డింగ్సు మద్రాసు - 1 వారికి చేరవలెను—1953 తేది మధ్యాహ్నము 3-0 గంటలవరకు అంగీకరింపబడును

2 డెలివరీ చేయవలసిన స్థలములు, కావలసిన బియ్యము పరిమాణము దిగువ వివరింపబడినది కావలసిన బియ్యం డెలివరీ చేయ రకములు పరిమాణము వేసిన స్థలము: (టన్నులు)

1 తాడేపల్లిగూడెం	1 పచ్చిబియ్యము (మధ్య/మొతక రకము)	150 టన్నులు
2 నిడదవోలు		
3. ఆకివీడు		
4 భీమవరం		
5. కైకలూరు		
6 గుడివాడ	2 పచ్చిబియ్యము మేలు రకం (డబల్ పాలిష్ పాలిష్)	40 టన్నులు
7 మచిలీపట్నం		
8 విజయవాడ		
9 గుడ్లవల్లేరు		
10 భీమవరం-కోయల్ (మున్నా చువల్లూరు)	3 ఉప్పుడుబియ్యం (మధ్య/మొతక రకము)	400 టన్నులు
11 కుతైలం		
12 కుంభకోణం		
13. నిడమంగళం		
14 మన్నారుగుడి		
15 కొరడచేరి.		

3 పచ్చి బియ్యమునకు, ఉప్పుడు బియ్యమునకు వేరు వేరుగా టెండర్లు కుంపబలెను ఒకే టెండరు ఒకటి కన్న ఎక్కువ స్టేషనులకు సప్లయి చేయుటకు టెండర్లు పెటబచ్చును అయితే డెలివరీ యివ్వవలసిన ప్రతి స్టేషనుకును, ప్రతి రకము బియ్యము (ఉప్పుడు, పచ్చి)నకును వేరు వేరు టెండరు ఫారములు ఉపయోగింపవలెను

4. టెండర్లు పెట్టదలచినవారు, తమ టెండర్లను నిర్ణీత ఫారములో పంపవలెను ఫారము ఖరీదు క్రింద (ఒక్కొక్క ఫారమునకు) రు 1/ వంతున మద్రాసు, పార్కు టౌన్, దక్షిణ రైల్వే, పే-మాస్టరు అండ్ కాషియర్ పు చెల్లించి, దిగువ పంతికముదారు ఆఫీసునుండి పెడ్యూలు స్పెసిఫికేషనుతో పాటు టెండరు ఫారములను పొందవచ్చును టెండరు ఫారము ఒకరిది మరియొకరికి మార్చుకొనగూడదు దాని ఖరీదు వాపసు చేయబడదు

5. అంగీకరింపబడిన పరిమాణము నిలువలో 75% డెలివరీ యిచ్చిన వెంటనే చెల్లింపబడును

6. నిర్ణీతమైన ప్రోఫార్మాలో ఒరిజినలులో రాబడి పన్ను చెల్లుబడి సర్టిఫికేటు దాఖలు చేయుట, టెండర్లు గమనింపు పడుటకు ముఖ్యావసరము రాబడి పన్ను చెల్లుబడి సర్టిఫికేటు ప్రోఫార్మాదిగువ పంతికంచాలు ఆఫీసునుండి ఉచితంగా పొందవచ్చును

7 పన్ను విధింపదగిన ఆదాయము లేక, అందువల్ల పన్ను చెల్లుబడి సర్టిఫికేటు నిర్ణయించిన ప్రోఫార్మాలో పంపలేని టెండరుదార్లు ఆ విధముగా ఒక ప్రమాణ మూలకమైన అఫిడవిటును, దాని యథార్థతను గురించి ఆయా ఇన్‌కంటాక్సు ఆఫీసువారిచే గూడ పంతికం చేయించి దాఖలు చేయవలెను.

చీఫ్ కామర్స్,

జాయింట్ పర్చేజింగ్ బోర్డు,

(దక్షిణ & తూర్పు రైల్వేలు)

కంట్రోలర్ ఆఫ్ రైల్వే గ్రెయిన్ పాపులు ఆఫీసు దక్షిణ రైల్వే, మద్రాసు లిమిటెడ్ స్టేషన్ బిల్డింగ్సు మద్రాసు - 1

10 4 1953

ఆంధ్ర హరిజనులలో ఐకమత్యం

పెనుకొండ సమావేశంలో హరిజనసంఘ కార్యకర్తల తీర్మానాలు

పెనుకొండ, ఏప్రిల్ 6 "ఆంధ్ర హరిజన నాయకులలో ఐక్య నాయకత్వం ప్రబలిపోవడంవల్ల హరిజనులు అనేక విధాన నష్టపడవలసి వస్తున్నది కనుక ఆంధ్ర హరిజన నాయకులు, శాసనసభ్యులు పార్లమెంటు సభ్యులు పరస్పర విభేదాలు విస్మరించి ఏక నాయకత్వాన పాగిపోవాలని" విజ్ఞప్తి చేస్తూ మారు పేరు హరిజనహాస్టల్ లో జరగిన బెరిరెడ్డి గోవిందరెడ్డిగారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పశ్చిమ గోదావరిజిల్లా హరిజన హాస్టల్సు మేనేజర్ల యూనియన్ కార్యవర్గ సమావేశంలో కొన్ని తీర్మానాలు చేశారు వడలి జయసూర్యనారాయణ, పూడి లాజరస్, జి కృపాలిని, ఎమ్ వి సంధా ప్రభృతులు సమావేశానికి హాజరైనారు

హరిజన నాయకులలో ఐకమత్యం పెంపొందవలసిన అవసరం గురించి కృపాలినీగారు దీర్ఘంగా వుపన్యసించారు

ఆ తరువాత ఆంధ్ర హరిజన నాయకులు, శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు తమ విభేదాలు విస్మరించి సమైక్య కృషి సాగించాలని విజ్ఞప్తి చేస్తూ జయసూర్యనారాయణగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు ఆంధ్ర హైకోర్టు, రాజధానులను త్వరలో ఆంధ్రలో నెలకొల్పాటు చెయ్యాలనీ, ఆంధ్ర శాసన సభ్యుల నాయకుడుగా యెన్నికైన నీలం సంజీవరెడ్డిగారి నాయకత్వంపట్ల అనుకూలతి విశ్వాసం ప్రకటనూ వేరొక తీర్మానంచేశారు ఎమ్ వి సంధాగారి కృతజ్ఞతాభి వందనాలతో సభ ముగిసింది

హరిజనులు స్వయం కృషి అలవరచుకోవాలి

ప గో జిల్లా సేవాసమితి అధ్యక్షుని ఉద్బోధ

పెనుగొండ, ఏప్రిల్ 7: హరిజనులు కుడా సంఘంలో ఇతరులతో పాటు సమాజ గౌరవ ప్రతిపత్తి సమకూర్చుంటే తరవు వాడు ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేకుండా ప్రత్యేకత్వంగా కృషి చేయడం అవసరమని పర్వాపురం తాలూకా హరిజన సమితి బడిన జాతుల సంఘాలకు చెందిన కార్యకర్తల సమావేశానికి అధ్యక్షతన వహిస్తూ ప్రదేశ్ యువజన కాంగ్రెసు అధ్యక్షులు, జిల్లా సేవాసమితి అధ్యక్షులు అయిన తుమ్మలపల్లి పర్వతారాయణ మూర్తిగారు నిన్న ఉద్బోధించారు.

పర్వాపురం తాలూకా కాజమూరి జన వాడలో జరిగిన ఈ సమావేశానికి తాలూకాలో అన్ని ఫిర్కాల నుంచి హరిజన, క్రైస్తవ, వెనుకబడిన జాతుల ప్రతినిధులు హాజరైనారు. సుమారు 1500 మంది ప్రతినిధులు పాల్గొన్న ఈ సభను మంత్రి రావు పర్వతారాయణరావుగారు ప్రారంభించారు

శ్రీ గోడి వెంకటరెడ్డి వడలి జయసూర్యనారాయణ, జి కృపాలిని పూడి లాజరస్ గంటా వీరభద్రాయి ప్రభృతులు సమావేశంలో పాల్గొన్నారు

అధ్యక్షుడు పర్వతారాయణమూర్తిగారు ప్రసంగిస్తూ హరిజనుల పాంథిక ఆర్థిక, దుస్థితికి ప్రధాన కారణం అవిద్య అన్నారు హరిజన యువతీయువకులు విద్యావంతులై సమైక్య కృషి ద్వారా వివిధ రాజకీయపార్టీలకు దూరంగా వుండి, సమాజంలో ఇతరులతో పాటు సమాజ గౌరవ మర్యాదలు సంపాదించుకోవాలన్నారు స్వయం కృషి ద్వారా అభ్యున్నతి పొందడానికి హరిజనులు కృషి చెయ్యాలనీ వారికి తమ చేతనైన సహాయం చెయ్యడానికి సర్వదా సిద్ధంగా వున్నామని కూడా పర్వతారాయణ మూర్తిగారన్నారు

మన దేశంలో అధిక సంఖ్యాకులయిన హరిజనుల వెనుకబడిన జాతులవారు అన్ని రంగాలలో అభివృద్ధి చెందితేకానీ దేశం అభివృద్ధి చెందదని సభను ప్రారంభిస్తూ మంత్రిరావు సత్యనారాయణ రావు గారన్నారు

అర్గనైజర్ కె వి యల్ స్వామిగారు సేవాసమితి ఆశయాలను సభికులకు వివరించారు శ్రీయుతులు గొడి వెంకటరెడ్డి పూడిలాజరస్, పురుషోత్తం, కృపాలిని ప్రభృతులు కూడా ప్రసంగించారు హరిజన వసతి గృహాలకు రావలసిన అదనపు గ్రాంట్లను గురించి జి కృపాలినీగారు వివరంగా ప్రసంగించిన తరువాత ఆ గ్రాంట్లను వెంటనే ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఒక తీర్మానం, చేశారు శ్రీయుతులు జి వెంకటరెడ్డి పాలపర్తి సరస్వతీరావు గారలతో తాలూకా సేవా సమితి ఎన్నికైంది.

చీరాలలో నూతన సర్పింగు హోమ్ ప్రారంభోత్సవం

కొందిశీయుడుగావచ్చిన బర్మా డాక్టరు అవిరళకృషి

చీరాల, ఏప్రిల్ 7 ఈ పూరిలో డా॥ ఏ వి పాల్‌మన్ గారిచే నిర్మించబడిన అతిథిశాలమను 'పాల్ మన్ నర్సింగ్ హోం' నూతన భవనములకు నిన్న ఉదయం అనేక వందల మంది పౌరుల సమక్షములో (మదరాసు) బల్లారం కొపరేటివ్ బ్యాంకు శ్రీ ఎస్ ఇ ఎడ్వర్డు పాల్‌మన్ గారిచే ప్రారంభోత్సవము చేశారు కరతాళధ్వనుల మధ్య ఎడ్వర్డు పాల్‌మన్ గారు భవన ద్వారతోరణ పుమెనితీసి ద్వారములు తెరచిరి

అనంతరం స్థానిక గౌరవ మేజస్ట్రీటులలో వొకరగు శ్రీ నూనె గోవిందరాజులు శ్రేష్ఠి గారు కరతాళధ్వనుల మధ్య జాతీయ పతాకోత్సవమును గావించిరి

భవనము ముందు ఖాళీ స్థలములో నిశాలమగు అలంకరించబడిన పందిరిలో శ్రీయుత రావుల హరిప్రసాదరావు పంతులుగారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగినది సభకు గ్రామములోని ప్రముఖులేగాక జిల్లాలోని పలుతావులనుండి అనేకమంది ప్రముఖులు, డాక్టరు రైతులు వర్తకులు విచ్చేసిరి

సభా కార్యక్రమము దైవ ప్రార్థన జనమనగణ గీతపు పాడుటతో ప్రారంభమైనది నర్సింగు హోం యజమానులు డా॥ ఏ వి పాల్‌మన్ గారి తిరపున అందరికీ శ్రీ వి యల్ సుందరరావుగారు స్వాగతము దల్పిరి తదుపరి సభాధ్యక్షులు పాల్‌మన్ గారి ఆనుపత్రి చరిత్ర పాల్‌మన్ గారి సుగుణములు పౌరుష్యము వారి ఔదార్యము గురించి దెల్పారు

నర్సింగు హోంకు ప్రారంభోత్సవమును పురస్కరించుకొని డా॥ ఏ వి పాల్‌మన్ గారి రోగులకు చెసిన సేవ అందులో బీదలకు చేసిన ఉచిత సేవను కొనియాడుచూ డాక్టర్ గారికిమున్ముందుశుభాకాంక్షలు గోరుచు జాండ్రపేట, చీరాల పౌరుల తిరపున అభినందన పత్రములు తెలుగులోను ఇంగ్లీషులోను సమర్పింపబడినవి

నర్సింగు హోం పనివారల తరపున మరియొక అభినందన పత్రము పద్యరూపమున చదివి సమర్పించబడెను కొంతమంది వర్తకులు బైబిల్ మండి కొన్ని గేయములు శ్రావ్యముగా పాడిరి డా॥ యస్ ఇ ఎడ్వర్డు పాల్‌మన్ గారు సభను ప్రారంభిస్తూ పాల్‌మన్ నర్సింగు హోం ఈ జిల్లాకేగాక ఈ రాష్ట్ర మంతటికీ ఆదర్శప్రాయమగు కావలెనని ఆశించిరి

ఈ నర్సింగు హోంకు ప్రారంభోత్సవము తో బాటు మద్రాసు ప్రభుత్వ స్వయరిపాలనా శాఖామంత్రి గౌ॥ ఎన్ శంకరరెడ్డిగారు జరుపవలసిన పుండెను కె వి కారణాంతరములచే వారు రాలేకపోయినందున, అనిశి తాము ఆహ్వానించబడి నామన్నారు పాల్‌మన్ గారివద్ద (నర్సింగు హోం యజమాని) బీదగుడ్డి, రోగులకు సేవ చేయుటకు పక్కన స్కీం కలదనీ ప్రజలందరు సహకరించుచో అది జయప్రదమగునని కోరుచున్నదనీ ఇంకను అభివృద్ధి చెందుటకు అవకాశములు గలవని జేమ్సు గారు దెలిపిరి

ఏ వి పాల్‌మన్ గారి ఔదార్యము, పౌరుష్యము కొనియాడుతూ వారి భవిష్యత్ శ్రేయస్సుకోరుతూ స్థానిక వి ఆర్ యస్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ డాక్టరు టి రామారావు శ్రీ ప్రకడ కోటయ్య, తిమ్మసముద్రం హైస్కూలు హెడ్ మాస్టరు శ్రీ జి యల్ లక్ష్మీనారాయణగారు దీర్ఘోపన్యాసములు గావించిరి పలువురు ప్రముఖులు పంపిన శుభాకాంక్షలు సభలో చదువబడినవి

డాక్టరు ఏ వి పాల్‌మన్ గారి జీవితమును గురించి వి యల్ సుందరరావుగారు దెల్పిరి పాల్‌మన్ గారు బర్మానివాసియు యుద్ధానంతరంవారు బర్మానుంచి కొందిశీయులుగవచ్చి చీరాలలో ఆసుపత్రి స్థాపించిరనీ ప్రథమములో పాల్‌మన్ గారు ఒక్కరే డాక్టరుగను కంపౌండరుగను వార్డుబాయిగను పనిచేసే క్రమముగా ఆసుపత్రిని వృద్ధిలోనికి తెచ్చి ప్రజాభిమానము చూరగొని గలిగిరని దెల్పిరి అందుకు నేటి ఈ విశాల భవన నిర్మాణమే సాక్ష్యమనిరి

డాక్టరు పాల్‌మన్ గారు (నర్సింగు హోం యజమాని) తమ్మగూర్చి మాట్లాడినవారికి కృతజ్ఞత దెల్పిరి మిత్రులు సమర్పించిన వినతిపత్రములకు ధన్యవాదము లర్పించిరి

ఈనూతన నర్సింగ్ హోం భవననిర్మాణం అనేక దాతలయొక్క సహాయము వల్ల కట్టబడినదని తూలిపుంగు హోంకు పౌరులూరి కొపరస్తులు శ్రీమద్దులూరి శేషాచలపతిరావు పంతులుగారు ఒక ప్రసూతి చికిత్సాలయం కట్టించి యిచ్చిరనీ అదీగాక నూతనముగా ఒక దంత వైద్యశాల ఏర్పాటు చేసితిమని దెల్పి భవన నిర్మాణమునకు విరాళము విచ్చిన దాతలకు ప్రసూతిశాల కట్టించి యిచ్చిన శేషాచలపతి రావుగారికి ధన్యవాదము లర్పించిరి

ఈభవన నిర్మాణ ప్రారంభోత్సవము పురస్కరించుకొని ఆస్పత్రిసిబ్బంది అందరికీ ఒక అర్థరూపాయి బహుమతి బోనసుగా యిచ్చుచున్నామని వారందరికీ కొత్తదుస్తులు కూడ యిచ్చుటకు తీరుమానించామని డాక్టరుగారు దెల్పిరి. భవన నిర్మాణ సందర్భములో 11 భవన నిర్మాణ ప్రవీణ శ్రీ చిమటా వారాయణాచార్యులు శ్రీ చిమటా దురయ్య శ్రీ వడ్డి పుల్లయ్యగార్లకు, ఈపూరిపాలెం కొపరస్తులు శ్రీమాన్ ఆపురాతి రంగనాయకప్పాయి వారికి డాక్టరుగారు మానవ పత్రము లిచ్చి బహూకరించి.

వందన సమర్పణముతో సభ ముగిసింది

నిన్న మధ్యాహ్నం అందరికీ డాక్టరు గారు గొప్పవిందు గావించిరి నిన్న సాయంకాలమున వెయ్యిమంది బీదవారలకు సమాబాధన చేయబడెను ఆరాత్రి 10 గంటలకు తెనాలి వాస్తవ్యులు మిస్ అంజలీకుమారిచే ఆరు వగర్భధింగం హరికథా కాలక్షేపము గావింపబడెను నేటి సాయంకాలము నూతన భవనములో మిత్రులు సుమారు 500 మందికి గొప్ప తేనీటివిందు గావింపబడెను

ప్రజాసోషలిస్టుపార్టీ లక్ష్యాలు

తాడేపల్లిగూడెంసభలో వివరణ

తాడేపల్లిగూడెం ఏప్రిల్ 8 ఈ సారు దేశంలో ముఖ్యమైన సమస్యలలో ఒకటయిన భూసమస్య పరిష్కారానికి పెద్దపెద్ద పరిశ్రమలను జాతీయం చేయడానికి నిరుద్యోగ సమస్యా పరిష్కారానికి ప్రజాసోషలిస్టుపార్టీ కృషి చెస్తుందని నిన్న సాయంకాలం జరిగిన స్థానిక ప్రజాసోషలిస్టు పార్టీ కార్యకర్తల సమావేశంలో కె వి కృష్ణారావు తెరంగా రన్నారు.

సుమారు 20 మంది కార్యకర్తలు పాల్గొన్న ఆ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ తమ పార్టీకి కమ్యూనిస్టుపార్టీకి గల తేడాలు వివరించారు అదర్శాలలో నేమి కార్యక్రమంలో నేమి సోషలిస్టుపార్టీకి, ప్రజాపార్టీకి అనేక సమానలక్షణాలు నున్నందువలనే ఎన్నికల తరువాత ఈ రెండుపార్టీలు కలిసిపోయినవని కూడా వివరించారు. ఒకే ఒకసారి పెద్దవిప్లవం ద్వారా గొప్ప మార్పు తీసుకురాజాలంటే సమాజంలో ఒకవర్గానికి హానిచెయ్యక తప్పదనీ కాలానుగుణంగా శాసనముల ద్వారా మార్పులు ప్రవేశపెట్టడమే కర్తవ్యమన్నారు ఆచార్యభావే అమలు జరుపుతున్న భూదానయజ్ఞ కార్యక్రమం భూసమస్యలను చక్కగా పరిష్కరించగల దన్నారు.

జిల్లా ప్రజాసోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణరావుగారు ప్రసంగించిన తరువాత శ్రీయుతులు మంతెన గోపాలరాజు, బుద్దన వెంకటస్వామినాయుడు, కర్రెగోపాలరావు ఈదుమల్లి అప్పలస్వామి, కొనూరి సుబ్బారావు, కొండాలబత్తుల ఆనందం బొడ్డు అప్పారావు మూరా బత్తుల రామారావు, గుడ వెంకన్న, బాడిలంక శేషయ్య, చింతకాయల కొండలరావు, చలంచర్ల సత్యేశ్వరరావు నూకవరపు వెంకటేశ్వరరావు మహమ్మద్ యూసాగారలతో పట్టణ ప్రజాసోషలిస్టుపార్టీ అడ్‌హాక్ కమిటీని నియమించారు కన్వీనరుగా కె. సాంబశివరావు గారిని ఏకగ్రీవంగా యెన్నుకున్నారు. (స్వ వి)

ధర్మవరం తాలూకా క్షామపరిస్థితులు

ప్రభుత్వాధికారుల అశ్రద్ధపై విమర్శ

ధర్మవరం, ఏప్రిల్ 9 ఈ తాలూకాలోని క్షామపరిస్థితులను పరిశీలించుటకుగాను, తాలూకా కాంగ్రెసు సంఘమువారిచే, శ్రీయుతులు లక్ష్మీనారాయణమూర్తి, యం వి కోటిరావు టి రామసుబ్బారావుగార్లుఎత్తుగా నియమింపబడిన ఉపసంఘమువారు, తూర్యవంతము, బత్తలపల్లి, పోట్లమర్రి వేల్పుచెరువు కంబూరు, వాగసముద్రము చెన్నేకొత్తపల్లి మేడాపురము, కుంటిమర్రి చేనుద్దేల, నసనకోట, రామగిరి, పేరూరు మొదలైన గ్రామములలో పర్యటించి ఏప్రిల్ 6 వ తేదీన తాలూకా కాంగ్రెసు సంఘాలు వారు నివేదిక సమర్పించారు

ఇప్పటికి మూడు పంటకాలు తగినంత వర్షం లేక పంటలుపోయి ప్రజలు తిండికి అల్లాడుతున్నారని, మేతలేనందున పశువులను తెగనమ్ముకుని కొందరు పరాయిచోట్లకు వలసపోయారని జీవనోపాధికి ఎటూపోలేక ఉన్న కుంటి, గుడ్డి, ప్రజల పరిస్థితి హృదయ విదారకంగా ఉన్నదని యీ నివేదికలో పేర్కొన్నారు

గంజికేంద్రాలు పెట్టించండని ప్రజలు ఎన్నిమారులు విజ్ఞప్తులు పంపుకొన్నా ఖద్దుపెట్టి మనవిచేసుకొన్న జిల్లా అధికారులు పట్టించుకోవడం లేదని, యింకా అధికారులు మానవదిమించపోతే అకటి మరణాలు పంథి విందవచ్చునని యిప్పటి వారానికి 6 దినములు పస్తులతో బ్రతుకు పాగిస్తున్నారని, కనీ ప్రభుత్వం వారు గంజికేంద్రాలు పెట్టించవలసిందిగా తక్షణం తగు అధికారులకు ఉత్తర్వులు చేయడం అవసరమని వీరు తమ నివేదికలో హెచ్చరించారు.

ఒంగోలులో కోఆపరేటివ్ బ్యాంకు ఏర్పాటు

సబ్‌కలెక్టరు ప్రారంభోత్సవం

ఒంగోలు, ఏప్రిల్ 8: గుంటూరు జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు బ్రాంచి యీ పట్టణంలో శ్రీ యన మేదల అప్పయ్యగారి మాతవ భవనమున నెలకొల్పబడినది రాష్ట్ర సహకార శాఖామంత్రి గౌ॥ శ్రీ డి సంజీవయ్యగారు రాజాలవని తెలియపరచినందున స్థానిక సబ్‌కలెక్టరు శ్రీ కె. రామనాథన్ గారు నిన్న సాయంత్రం బ్యాంకు ప్రారంభోత్సవము జరిపారు.

ఆ సందర్భమున శ్రీ రామనాథన్ గారు మాట్లాడుచూ, భారతి జీవితములో మద్రాసు రాష్ట్రాయ సహకారోద్యమం విషయంలో చాలా ముందంజ వేసినదనియు, కేవలం కాలములో యీ సంస్థలు ప్రజలకు సర్వవిధములా తోడ్పడినవనియూ, యీ రోజు వ్యవసాయాభివృద్ధికి కూడ యీ సంస్థలు అవసరమని ఈ పుణ్యకార్యములో పని చేయువారు, స్వార్థమును వదలి జీవనాభివృద్ధి, సంఘాభివృద్ధి మనస్సులో నుంచుకొని పనిచేయుట అత్యావసరమని ఉద్బోధించారు. ఈలాంటి బ్యాంకు ఒంగోలువంటి పట్టణంలో ఏర్పాడో స్థాపించబడి యున్నప్పటికి, ఇప్పుడైనా ఆపని జరగటం చాల సంతోషమన్నారు. బాపట్ల, గుంటూరు డిప్యూటీ కోఆపరేటివ్ రిజిస్ట్రారు గారుకూడ స్థాపన కార్యక్రమములో పాలొనారి శ్రీ కె వి చలపతిరావు (కో ఆపరేటివ్ సీనియర్ యిన్స్పెక్టరు) గారి ప్రార్థనతో కార్యక్రమము ప్రారంభమైనది గుంటూరుజిల్లా సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారు గూడా రాజాలవట్లు తెలుపారని ప్రారంభోత్సవము జరుపవలసిందని, కోఆపరేటివ్ యూనియన్ అధ్యక్షులు శ్రీ ధేనువకొండ సుబ్బారావుగారు సబ్‌కలెక్టరుగారిని ఆహ్వానించారు పండితులు వేదము పఠించిరి వారికి తగుదీక్షిత పత్కారము చేసిరి బ్యాంకు ప్రారంభోత్సవం జరగగానే 19203 రూ డిపాజిట్లు వచ్చినవి తిరి తర ప్రారంభోత్సవ కార్యక్రమం వల్ల డిపాజిట్లు స్వీకరణ తాత్కాలికంగా నిలుపుదల చేయబడింది

కోఆపరేటివ్ యూనియన్ రజతోత్సవం

స్థానిక కోఆపరేటివ్ యూనియన్ రజతోత్సవమును గూడ సబ్‌కలెక్టరు శ్రీ కె రామనాథన్ గారు జరిపారు యూనియన్ అధ్యక్షులు మాట్లాడుచూ యీ యూనియన్ గ్రామాలవారికి ఏ విధంగా తోడ్పడుచున్నది. దాని కార్యక్రమము విఫలంగా చెప్పారి ముఖ్యంగా పట్టణ మున్సిపల్ పరిమాణాలలో వున్న భవనముల హామీపై పట్టణ ప్రజలకు అప్పులు యిచ్చుటకు వీలుగా ఒక సొసైటి స్థాపించుట ప్రస్తుత పరిస్థితులలో ఎంతయు అవసరమని అన్నారు.

తాలూకాలోని వివిధ కోఆపరేటివ్ సంస్థలకు చెందిన డైరెక్టర్లు, అధ్యక్షులు తదితర పుత్సాహవంతులు, అధికారులు కార్యక్రమములో పాల్గొన్నారు వచ్చిన పభికులకు పాయంత్రం అల్పాహారవిందును రాత్రివిందు చేసిరి

రాత్రి 10 గం భరతనాట్య ప్రదర్శన యేర్పాటు చేయబడినది

స్థానిక సబ్‌కలెక్టరు శ్రీ కె రామనాథన్ గారు, జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారి చిత్రపటమును ఒంగోలు బ్రాంచి భవనమున ఆవిష్కరించారు. (స్వ వి)

రాయవరం రామయ్య హైస్కూలు వార్షికోత్సవం

సారస్వత సంఘం తృతీయ వార్షికోత్సవం

రాయవరం ఏప్రిల్ 6 స్థానిక శ్రీ రామయ్య హైస్కూలు సారస్వత సంఘం తృతీయ వార్షికోత్సవం ఈనెల 4, 5 తేదీలలో దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి అధ్యక్షతన జరిగింది సుప్రసిద్ధ సినిమానటుడు వి నాగయ్యగారు లలితకళాశాఖకు ప్రారంభోత్సవం జరిపారు. శ్రీయుతులు శివశంకరస్వామి ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి, బూగంటి లాపనీకు, పైడిమర్రి పర్వతాలాయణ, డాక్టరు టి కనకరాజు, దేవత రామమోహనరావు ప్రభృతులు, అనేకమంది ఉపాధ్యాయ విద్యార్థులు ఈ సభలలో పాల్గొన్నారు కాలికల ప్రార్థన, స్వాగతముతో సభా కార్యక్రమం ప్రారంభమయింది తదుపరి సారస్వతసంఘ కార్యదర్శి వార్షిక నివేదిక సమర్పించారు ఆ తరువాత అతిథులిద్దరికి పాఠశాల తరపున సమ్మాన పత్రాలు సమర్పించబడినవి తిరవాత బాటిని చదివాక తాంబూలాలతోను, పట్టువస్త్రాలతోను విద్యార్థులు సత్కరించారు.

కృష్ణశాస్త్రిగారు తమ అధ్యక్షోపన్యాసంలో యిలా అన్నారు

"నేటి వాగరికత వాలుకు గోడల మధ్య కట్టబడిన నగరాలలో పుట్టింది అందు చేత నే అది విశ్వవ్యాప్తం కాలేకపోతున్నది. పల్లెసీమలు స్వేచ్ఛకు పుటినిండ్లు నేనిప్పుడు చెన్నపురి పంటి మహానగరంలో నివసిస్తున్నప్పటికీ నా జన్మస్థలమైన పంథం పాలెం పేరు చెపితే ప్రాణం లేచిపట్టుంటుంది. అర్యుల నాగరికత పల్లెలలో పుట్టి దేశమంతా అలముకొన్నది ఆనాటి సుగుణములు పరమార్థబుద్ధితో విద్య నేర్చేవారు విద్యార్థులు కూడా జ్ఞానార్జనకై విద్యనభ్యసించే వారు నేడు విత్తంతోసం చదువుకొన్నవారు ధనార్జనకోసం విద్యార్థులు చదువు నేర్చుకొంటున్నారు ఈ పద్ధతి సంకుచితమైనది. అందుచేతనే యీనాడు విద్యార్థులలో భాషజ్ఞానం సన్నగిలుతున్నది"

తదనంతరం నాగయ్యగారు తమ ప్రసంగంలో ఇలా అన్నారు

"ఈ రాయవరం గ్రామం, ఈ పాఠశాల, ఇక్కడి ఉపాధ్యాయులు విద్యార్థులను చూడడం నాకు చాలా ఆనందంగా వున్నది. ఎంతో మచ్చటగా నాటకరంగస్థలం నిర్మించుకొన్నారు మంచి పటుత్వితతతో ఇక్కడ కొన్నారు కావలసిన పరికరాలను చాతల సహకారంతో సంపాదించుకొన్నారు ఇక్కడి నాటకరణం చూస్తుంటే విద్యార్థులు విజ్ఞానాభివృద్ధికి వినియోగపడే 16 ఎమ్ ఎమ్ చిత్రాలు ఇక్కడ తయారు చెయ్యాలన్నంత ఆశేం నాకు కలుగుతున్నది ఈ స్కూలు ప్రధానోపాధ్యాయులు చక్కగా పాడగలరనీ, పటిస్ఫూర్తనీ, వారి సహోపాధ్యాయులలో కొందరు మంచి పటులున్నారనీ విని నేను చాలా ఆనందించాను ఈ పాఠశాల పర్వతో ముఖంగా అభివృద్ధిచెందే లక్షణాలనే కనబడిస్తున్నవి"

తరువాత విద్యార్థుల నాటక ప్రదర్శనలు జరిగినవి మరునాడు ఉదయం 8 గంటలకు పండితగోష్ఠి కవిసమ్మేళనం జరిగినవి శ్రీయుతులు కృష్ణశాస్త్రి, హనుమచ్ఛాస్త్రి, శివశంకరస్వామిగారులు గోష్ఠిలో పాల్గొన్నారు నాగయ్యగారు తమ సినిమా అనుభవాలను గురించి ప్రసంగించారు తురుపోళ్ళ వెంకట్రావుగారు కృష్ణశాస్త్రిగారి పద్యాలు రసవంతంగా చదివారు విద్యార్థులు విచిత్ర వేష ధారణ జరిగింది అతిథివాక శ్రీమతి అల్లు సత్యవతి గానకచ్చేరీ జరిగింది పాఠశాల తరపున ఆమెకు రజత పాత్ర, పతకము బహూకరించబడినవి ప్రధానోపాధ్యాయులు పద్మనాభశాస్త్రిగారి కృతజ్ఞతాభి వందనాలతో సభ ముగిసింది

అమృతపురం ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం

తిరుత్తని, ఏప్రిల్ 4: తిరుత్తని అమృతపురం బోర్డు ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం మొన్న సాయంత్రం పాఠశాల ప్రాంగణంలో నిర్మించబడినపందిరిలో జయప్రదంగా జరిగింది ఈ సందర్భంలో జరిగిన సభకు తిరుత్తని రెండో స్కూళ్ళ సీనియర్ డెప్యుటి ఇన్స్పెక్టర్ ఎ ఎం సుబ్రహ్మణ్యంపిళ్లై గారు అధ్యక్షతన వహించారు సభికులు పుత్రప్రముఖులు, తల్లితండ్రులు అనేకమంది విచ్చేశారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి మాణిక్యశాస్త్రిగారు పాఠశాల నివేదికను చదివారు పాఠశాల సహోపాధ్యాయురాలు శ్రీమతి ఎం వెంకటమ్మగారి పర్యవేక్షణమున పాఠశాల బాలబాలికలు భరతనాట్యము సంగీతము, హాస్యము పంపూర్ణరామాయణము మున్నగు ప్రదర్శనములు గావించి ప్రేక్షకుల నానందింపజేశారు. శ్రీ పండిత బూదూరు రామానుజులు రెడ్డిగారు "పాఠశాలలు తల్లిదండ్రుల కర్తవ్యము" అను విషయమునుగూర్చి ఉపన్యసించారు తిరువరి విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టుటతోడను, వందన సమర్పణములతోడను సభ ముగిసింది (స్వ వి)

ఎల్లప్పుడూ సుప్రసిద్ధమైన

"రాజామార్కు" శ్రేష్ఠమైన ఇటికలు & పెంకులు ఇప్పుడు గుంటూరు (మైసూరు రాష్ట్రము)లో ఇటీవల తెరువబడిన మా ఫాక్టరీలో తయారు చేయబడుచున్నవి హిందూపురం

ఉపాధ్యాయులు కావలెను

(1953 '54 సంవత్సరమునకు)

తెల్గులు ని ఇడిలు	4
సీనియర్ తెలుగు పండితులు	2
లోయర్ గ్రేడు తెలుగు పండితులు	3
క్రాఫ్టు టీచరు (Weaving Ins)	1
డ్రిల్లుటీచర్సు (Y M C A Higher)	2
డ్రాయింగు టీచరు	1
పెండరీ గ్రేడు టీచర్సు	5
హిందీ టీచరు	1
పైన్సు ని ఇడిలు	3

దరఖాస్తులను యీదిగువవారికిపంపుచూ D E O West Krishna గారికి కూడ కాపీ పంపవలెను గవర్నమెంటు స్కేలు ప్రకారము వేతనములు యివ్వబడును

ఎచ్చివులను వెంకటసుబ్బారావు
Hon Secretary&Correspondent
S K P V V Hindu
High School Committee,
VIJAYAWADA

దివ్యజ్ఞాన సమాజము, అడయారు

ఎస్టేటుకు ప్రవేశము

అడయారునందున్న దివ్యజ్ఞాన సమాజమువారి ఎస్టేటు కృషికి వసతుల మనుటకు కేంద్రముగ ఉద్దేశింపబడినది కాబట్టి జంతువుల ప్రవేశమును నియమబద్ధము చేయుచున్నది ఈ సొసైటీవారి స్థలము ప్రైవేటు అస్తి బహిరంగోపయోగమునకు ఉద్దేశింపబడలేదు ఇది నీచికి రహదారి కదు పెద్దపెద్ద పార్టీలు ముందుగ అనుమతి పొందవలెను ప్రత్యేకించి ఎట్టివసిగాని లేకుండ వచ్చువారు రాదగిన వేళలు ఉదయం 11గం॥ నుండి 4 గంటల వరకు

(మిస్) హెలెన్ జహారా,
కిచార్డింగ్ సెక్రటరీ

కావలెను

ముడి మాంగనీస్ (Manganese Ore) కనీసము 38% లేక 42% ఉన్నది వరసమైన దరలకు F O B గాగాని వీలైనచో F O R గాగాని సప్లయి చేయుటకు ఆపర్లు కావలెను అవసరిక్షము అన్నిటి యొక్క పూర్తి వివరములు ఎనాలిసిస్‌తో వ్రాయగోరెదము : Lalbhai Patel & Company 20 Pherozshah Mehta Road BOMBAY

ప్రకటన

తూర్పుగోదావరిజిల్లా కొత్తపేట గ్రామమున గల స్థానికోన్నత పాఠశాలావరణలో 13 4 53 తేది పొయింతకాలము 4 గంటలకు మద్రాసు ప్రభుత్వ గ్రామోద్ధరణ శాఖామాత్యులు గౌరవనీయులైన శ్రీ బలుసు ప్రభాకర పట్టాభిరామారావుగారి పూర్వ విద్యార్థులు సమ్మానింతురు ఈ ప్రకటననే ఆహ్వానముగా భావించి కొత్తపేట ఉన్నత పాఠశాలా పూర్వవిద్యార్థులందరును రాగోరుచున్నాము ఇట్లు

కార్యనిర్వాహకవర్గము,
పూర్వవిద్యార్థిసంఘము
స్థానికోన్నత పాఠశాల కొత్తపేట

నోటీసు

తీరప్రకృషిగల ప్రాంతాలలోని (ఇరిగేటెడ్ కల్టివేషన్ ఏరియా) సహకార సంఘాలు నీలైన వ్యవసాయదారులను మాత్రమే వ్యవసాయశాఖవలన ట్రాక్టర్లు వాటికి సంబంధించిన పనిముట్లును అద్దెకొనుగోలు (హైరుపర్చేత) పద్ధతిపై పొందుటకు నియమించబడిన నమూనా పారమములో 25 4 1953 లోపుగా డైరెక్టరు ఆఫ్ అగ్రికల్చరు మద్రాసునకు దరఖాస్తులపంపవలెను ఆయాదరఖాస్తు పారాలను ఇతర వివరాలను వారికి సంబంధించిన జిల్లా వ్యవసాయాధికారివద్దగాని అసిస్టెంటు అగ్రికల్చరల్ ఇంజినీరు వద్దగాని పుచ్చుకొనవచ్చును

(2) తే 25 4 1953 ది తర్వాతవచ్చునవి గాని సవ్యముగా పూర్తిచేయబడనటువంటివిగాని అయిన దరఖాస్తులు అంగీకరించబడవు

(3) ఈ నోటీసునకిదివరలో ఎవరైన ఇటువంటి దరఖాస్తులేవి యున్నప్పటికి యిపుడు మూసించిన ప్రకారము తిరిగి కొత్తగా వారు దరఖాస్తులను పంపవలెను

వ్యవసాయశాఖ – డైరెక్టరు

బెందరు నోటీసు

తూర్పుగోదావరిజిల్లా బోర్డు యాజమాన్యములో నున్న రాజోలు, ఎలాపురం లోకలు ఫండు ఆసుపత్రులకు 1953–54 సంవత్సరము కు కావలసిన ఆహార పదార్థములు, తదితర వస్తువులు సరఫరా చేయుటకుగాను సీల్డు టెండర్లు 20—4—1953 తేది మధ్యాహ్నము 3 గంటలకు తూర్పుగోదావరి జిల్లా బోర్డు ఆఫీసు, కాకినాడలో తీసికొనబడును టెండరు పరతులు, కావలసిన పరతులు జాబితాలు తూర్పుగోదావరి జిల్లా బోర్డు ఆఫీసులోను రాజోలు పిఠాపురం లోకలు ఫండు ఆసుపత్రులలోను దొరుకును

కాకినాడ } పి వి రమణయ్య,
8-4-53 } ఛైర్ పెర్సెడెంటు,
డిస్ట్రిక్టు బోర్డు తూర్పుగోదావరి

కాశ్మీర్
అన్నిదగులకుటమోయిపై ది
నీజాబాకోకాజమండ్రి

గనోక్వెల్
అన్నిసెగలకు గంబులలోగుణము
ఈశ్వరఫార్మసీ రాజమండ్రి

తిరువాన్కూరు కొచ్చిన్ హైకోర్టు విభజన

విచారణకు ఏర్పాటు

న్యూఢిల్లీ ఏప్రిల్ 9 కొచ్చిన్ అఫ్ స్టేట్సు సభ్యులు నేడు తిరువాన్కూరు-కొచ్చిన్ హైకోర్టు సవరణ బిల్లును ఆమోదించారు ఈ బిల్లు ద్వారా త్రివాండ్రంలో ఒక హైకోర్టు 'బెంచి' యేర్పడుతుంది కొంతమంది న్యాయమూర్తులు త్రివాండ్రంలో వుండి కేసులను విచారిస్తూ వుంటారు

తిరువాన్కూరు-కొచ్చి న్లను ఏకం చేసిన తరువాత హైకోర్టును అదివరలా కొచ్చిన్ గావుండిన భూభాగంరాజధాని అయిన ఎర్నాకులంలో పెట్టారు దక్షిణ జిల్లాలవారికి ఇది చాలా అసౌకర్యంగా వుండడంవల్ల హైకోర్టును త్రివాండ్రం మార్చాలని ఆందోళన బయలుదేరింది కేరళ ప్రభుత్వం యీవిషయాన్ని జాగ్రత్తగా ఆలోచించి త్రివాండ్రమ్‌లో ఒక హైకోర్టు బెంచివుంటే సౌకర్యంగా వుంటుందని హైకోర్టుల విషయం కేంద్రానికి సంబంధించిన దవడంవలన త్రివాండ్రంలో ఒక 'బెంచి యేర్పాటుచేసే చట్టాన్ని కేంద్రం చేయాలని కోరింది తదనుసారంగ కేంద్రప్రభుత్వం ఈ బిల్లు ప్రతిపాదించింది

స్వల్పకాల విరామానంతర సభ్యవారు నేడు సమావేశంకాగానే హోంశాఖమంత్రి గజాల్ కట్టూ ఈ బిలును ప్రతిపాదిస్తూ ఇట్టి చట్టాన్ని చేయాలని తిరువాన్కూరు కొచ్చిన్ ప్రభుత్వం కోరిందని, ఈ సూచనను కేంద్రం అంగీకరించిందని అన్నారు 'ఉత్తర ప్రదేశ్‌లో హైకోర్టు అలహాబాదులో వున్నప్పటికీలక్నోలో ఒక డివిజన బెంచివున్నది రాజస్థాన, మధ్యభారత, ఢిల్లీలలోగూడా యిట్టి యేర్పాట్లు వున్నాయి. ఢిల్లీలో పంజాబు హైకోర్టు సంచార న్యాయస్థానం వున్నది కనుక త్రివాండ్రంలో ఒక హైకోర్టు బెంచి యేర్పాటు చేయడానికి యీ బిల్లు ప్రతిపాదిస్తున్నాము' అని కట్టూ అన్నారు

తలవని తలంపుగా చాలామంది సభ్యులు ప్రతిపాదనమును ప్రతిఘటించారు రాజకీయములయిన ఎత్తులే ఈ బిల్లుకు కారణమని కేరళ ప్రతినిధులు అన్నారు బిల్లు అవసరమని గోవిందరెడ్డిగారు అన్నారు

శ్రీ కె రామారావుగారు బిల్లును సమర్థిస్తూ ప్రజలసంతృప్తి పరచడానికి ప్రభుత్వం ఒక పనిచేయాల్సి వచ్చినయెడల ప్రభుత్వాన్ని తిప్పబట్టగూడదు విభజన ప్రతిమకు భంగమని తలచరాదు అని అన్నారు

డా॥ కట్టూ ఇర్కకు సమాధానమిస్తూ ఈరోజులలో సంచార కార్యస్థానాలు వుండాలి. కక్షిదారుల స్వప్నాల్లో న్యాయం ప్రసాదించాలి (ప్రజల సౌకర్యమును ఆలోచించే రాష్ట్రీయప్రభుత్వం ఈచటం చేయాలని కోరింది అని అన్నారు

సభ్యవారు చర్చ లేకుండా షెడ్యూల్డు ప్రాంతాల బిల్లును ఆమోదించారు షెడ్యూల్డు ప్రాంతాల్లో అమలులో వున్న చట్టాలను ఆ ప్రాంతాలకు గాంగ్, సిబ్ పాగర్ జిల్లాలలో అమలులోవున్న చట్టాలలో లీనం చేయడమే ఈబిలు ఉద్దేశ్యము

ప్రజాసభ ఉదయపు సమావేశాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9 ఇప్పటివలె సాయంకాలం సమావేశమవుతూ వుండాలా? లేక ఎండకాలంరు వడంవల్ల ఉదయం సమావేశం కావాలా? అనే విషయాన్ని ప్రజాసభ వారు నేడు వోటుమూలంగా నిర్ణయించారు కాంగ్రెస్ సభ్యులు ప్రతిపక్షవర్గ సభ్యులు తమ ప్లాకార్డులనుంచుమ ఉదయం సమావేశమయ్యే నూతన అనుభవంగా వోట్లు యిచ్చారు సభ్యవారు ఇలాచేయడం యిదే మొదలు

ఉ॥ 8 15 నుంచి అపరాహ్నం 1 15 వరకు సమావేశం జరప సభ్యవారు నిశ్చయించారు

యంత్రసామగ్రి దిగుమతి

కౌన్సిలులో ప్రశ్నోత్తరాలు

న్యూఢిల్లీ ఏప్రిల్ 9 '1947 48 నుంచి 1952 సం॥ అంతం వరకు అమెరికానుంచి దిగుమతి అయిన యంత్ర సామగ్రి విలువ 125 కోట్ల రూపాయలు ఈకాలంలో సోవియట్ రష్యాను చిదిగుమతి అయిన యంత్ర సామగ్రి బహు స్వల్పము 1952 53 సం॥ లో కర్మాగారాల స్థాపనకు ఉచితంగా దేశంలోనికి దిగుమతి అయిన సామగ్రి యంత్ర పరికరాల విలువ 9 కోట్ల రూపాయిలని అంచనా ఇతర ఎంబత్సరాలలో యిట్టి దిగుమతులు లేవు సోవియట్ రష్యానుంచి భారతదేశానికి ఉచితంగా యంత్రాలేమీ అందలేదు' అని కౌన్సిల్ ఆఫ్ స్టేట్సు సభలో ఆరికశాఖ మంత్రి శ్రీ దేశముఖ్ ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ తెలిపారు

తమకు పైతరగతి యివ్వాలని పశ్చిమబంగాల చెరసాలలలో నిర్బంధించబడిన 14 గురు మణిపూరు రాజకీయ ఖైదీలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు కాని వారికి పైతరగతి యివ్వవల్సిన అవసరం ప్రభుత్వం వారికి కలుపబడలేదు' అని సంస్థాశాఖ మంత్రి డా॥ కట్టూ సభ్యవారికి తెలియజేశారు.

భారతప్రభుత్వ వైదేశిక విధానం

ప్రధాని నెహ్రూతో ప్రతిపక్ష సభ్యుల దీర్ఘచర్చ

న్యూఢిల్లీ ఏప్రిల్ 9 కాంగ్రెసుకు ప్రతికూల పక్షాలకు చెందిన సభ్యులు సుమారు 20 మంది ఈ ఉదయం ప్రధానమంత్రి శ్రీ నెహ్రూను కలుసుకొని విదేశాంగ వ్యవహారాలను గూర్చి 3 గంటలసేపు చర్చించారు ఫ్రాయీ సంఘాలను రద్దుచేసినప్పటికి ప్రతికూలపక్షాల సభ్యులతో ప్రభుత్వ విధానాలనుగూర్చి మధ్యమధ్య సంప్రతింపులు జరుగుతూ వారి సలహా సహకారాలను తాను స్వీకరిస్తూ వుంటానని ప్రధానమంత్రి హామీ యిచ్చివున్న విషయం పాఠకులు ఎరిగిందే

నేటి ఈ సమావేశంలో, ఇండో పాకిస్తాన్ వ్యవహారాలు, ప్రాచ్య పాశ్చాత్యుల వివాదాలు, సమితి కార్యకలాపాలు చర్చకు వచ్చినట్లు తెలుస్తున్నది ప్రధానమంత్రి విదేశాంగ వ్యవహారాలను కూలంకషంగా ఎమోక్షి చేశారు

సప్తమ నౌకాదళ ఉద్వాసన ప్రసక్తి

పార్లమెంటులో ప్రశ్నకు సహాయమంత్రి జవాబు

న్యూఢిల్లీలో, ఏప్రిల్ 9 ఫాల్గుణ నుంచి సప్తమ నౌకాదళాన్ని ఉపసంహరించాలని అమెరికా ప్రభుత్వం నిర్ణయించే ముందు భారత ప్రభుత్వంతో ఆ విషయమై ఏమైనా సంప్రతింపులు జరిపందా? అని విద్యాలంకార గారడిగిన ప్రశ్నకు జవాబిస్తూ విదేశాంగ శాఖ సహాయమంత్రి ఎ కె చందా గారు, అమెరికా ఇండియాలమధ్య ఆ విషయమై ఎట్టి సంప్రతింపులు జరగలేదనీ, ఆ నిర్ణయంపట్ల ఇండియా అధిక్షేపణ ఏమీ తెలియజేయలేదనీ వివరించారు

ఎన్ సి చటర్జీపై కేసు ఉపసంహారం

న్యూఢిల్లీ ఏప్రిల్ 9: ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం ఎన్ సి చటర్జీపై, ఆ సాధ్యోల్లంఘనానికి, పెట్టిన కేసును ఉపసంహరించుకొంది చటర్జీ అల్లుడు 8 రోజుల క్రితం కలకత్తాలో జరిపోయాడు ఆ మీదనే ఇది జరిగింది అయితే ఇది కేవలం కనికరంతో చేసిన పనే అనీ చటర్జీ ఏమీ అడగలేదనీ తెలిసింది

మైసూరు రాష్ట్రంలో ఇనాములు రద్దు

శాసనసభలో బిల్లు ప్రతిపాదన

మైసూరు ఏప్రిల్ 9 మైసూరు రాష్ట్రంలో ఇనాములు పోయేగ్రామాలు రద్దుపరచే ఒక బిల్లు శాసన సభలో ప్రవేశపెట్ట బడింది చర్చ ప్రారంభిమై జరుగుతూవుంది

శృంగేరి సుత్తూరు మొదలైన మఠములకై యివ్వబడిన ఇనాములు యీ చట్టంక్రిందికి రాకుండా రక్షణ యివ్వబడుతుందని తెలుస్తున్నది

విశ్వశాంతికి సహస్రచండికా హోమం

మైసూరు ఏప్రిల్ 9 విశ్వశాంతికిగాను శృంగేరి మఠం అగ్నిర్యం క్రింద అతి రుద్ర హోమమూ సహస్రచండికా హోమమూ ప్రారంభిమై పరిసమాప్తమైంది

మైసూరులోనూ పొగాకుపై హెచ్చు పన్ను

మైసూరు ఏప్రిల్ 10 మద్రాసు రాష్ట్రంలో తెచ్చినట్టు మైసూర్ సంస్థాన లోకూడా పొగాకుమీద నూటికి 30 వంతుల పన్నును హెచ్చించడానికి శాసనసభలో ప్రతిపాదన ప్రభుత్వం చేసింది (స్వ వి)

కోలారువద్ద కొట్లాట, పోలీస్ కాల్పులు

60 మంది అరెస్టు

మైసూరు, 9 కోలారు పట్టణానికి 16 మైళ్లలోనుండే కాయలూరు గ్రామంలో హిందూ మహమ్మదీయుల కలహం కారణంగా పోలీసు కాల్పు జరిగింది ఒకరు మరణించారు ఈ సందర్భంలో 60 మందిని అరెస్టు చేశారు ప్రభుత్వం తీవ్రంగా దర్యాప్తు చేస్తూవున్నట్టు శాసనసభలో చేసిన ప్రశ్నకు ఉత్తరం వచ్చింది

హిందువులు పొలకొల బండ్ల మెరవణిని మసీదుముందు తీసుకపోతూ తప్పిట్లు మేళాల వాద్యాలు వాయించి వారిని మహమ్మదీయులు ఆక్షేపణ చేయటంతో గల్లంతు లేగి విపరీతంగా పరిణమించింది (స్వ వి)

కోలారు బంగారు గనుల్లోని ఊరిగాంగనుల మూసివేత

మైసూరు, ఏప్రిల్ 9 మే 31 తేదీ నుంచే కోలారు బంగారు గనులోని 'ఊరిగాం' అనే గనును మూసివేస్తారు సుమారు 2500 మంది కార్మికులకు పనిపోతుంది



ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు, ఆంధ్ర కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకులూ అయిన శ్రీ నీలం సంజీవరెడ్డిగారికి గుంటూరులో పట్టణ కాంగ్రెస్ తరపున పురప్రజల తరపున సభ్యత్వవినతి పత్రాలు సమర్పించారు సభ్యత్వపత్రం చదువుతున్నవారు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ చావలి సూర్యనారాయణగారు

కాశ్మీర్ ఇండియాలో చేరడం తథ్యం

ఆస్ట్రేలియా పరిశీలకుని అభిప్రాయం

న్యూఢిల్లీ ఏప్రిల్ 10 కాశ్మీర్‌లో జనవాక్య నిర్ధారణ ఎప్పుడు జరిపినా అచ్చటి ప్రజలు భారతదేశంతో చేరవుండే పొరబాటికి ఓటు చేస్తారు గాని పాకిస్తానితో కలియడానికి ఓటు చేయరని ఆస్ట్రేలియన్ ప్రెస్ ప్రతినిధివర్గం సభ్యుడు డగ్లస్ విల్కీ కాశ్మీర్‌లో తిన అనుభవాలను గురించి సన్‌డే న్యూస్ ఎడిటోరియల్ అనే పిడ్నీ పత్రికలో వ్రాసిన వ్యాసంలో స్పష్టంగా పేర్కొన్నారు

ప్రస్తుతం ఈ సమస్య సమితి పరిశీలనలో వుంది గాబట్టిన్నీ, ఆ సమితి ఈ సమస్య పరిష్కరించ లేక పోతున్నది గాబట్టిన్నీ దీన్ని గూర్చి సమాధానం ఒకరు గూర్చి నేను వ్రాయదలచుకోలేదు కాని ఒక్క విషయం మాత్రం చెప్పదలచుకున్నాను ఈ సమస్యకు సంబంధించిన వ్యాయశాస్త్ర విషయక సమస్యల కన్నా సాంఘిక సమస్యలు ముఖ్యమైనవి కాశ్మీర్లో 100కి 90 మంది ముస్లిం లయి వారికి వారి నాయకుడు అబ్దుల్లాకు వెర్రిమాలట్ట, ఇండియాపట్ల వున్న విశ్వాసం పాకిస్తాన్ పట్ల లేదు కాశ్మీర్ లో మతి వాదనలు లేని ప్రజాస్వామ్య స్థాపనకు వెర్రిమాలబద్ధకం కణుడై వున్నాడు అని ఈయన ఆ వ్యాసంలో వ్రాసారు

ఉద్యోగవిశ్రాంతి వయః పరిమాణం

న్యూఢిల్లీ ఏప్రిల్ 9 తమ క్రింది ఉద్యోగులు ఉద్యోగంనుంచి విరమించుకొనవలసిన వయః పరిమాణాన్ని 55 సం॥ నుంచి 58 సం॥కి పెంచాలనే ప్రతిపాదనను భారత ప్రభుత్వం వారు తోసి రాజాచేసినట్లు ఇవాళ తెలిసింది కాని ఒకానొక నిర్దిష్ట పైన కార్యానికి తప్పని ఎరిగా అవసరమనిపించే కొందరు అసామీలను మాత్రం అనుకొన్న కాలం తీరిన తర్వాత కూడ ప్రభుత్వంవారు మరికొన్నాళ్లు ఉండనిస్తారు

బొంబాయి తెలుగుపాఠశాల

బొంబాయి, ఏప్రిల్ 10: ఆంధ్రాఎడ్యుకేషన్ సొసైటి స్కూలు అధ్వర్యాన 4వ తేదీన తిలిదండ్రుల దినోత్సవం, శ్రీ కూర్మా రాజగోపాలస్వామి గారి అధ్యక్షతన జరిగినది కేంద్రప్రభుత్వపు కార్మిక శాఖామంత్రి శ్రీ వి వి గిరిగారికి సొసైటితరపున ఆహ్వానమిచ్చారు శ్రీ గిరిగారు స్కూలు పాఠించిన ఫలితాలకు ఎంతో సన్నిచెలిబుచ్చారు పాఠశాలల బాలబాలికలు నృత్యగాన నాటక ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆనందపరిచారు పథిలో పంటపై పాఠశాలకై ఉదారంగా విరాళములు యిచ్చారు ఉపాధ్యాయులు తిలిదండ్రుల సహకారం విద్యార్థుల క్రమాభివృద్ధికి అతి అవసరమో వివరించారు ఎంతో ఉత్సాహముతో సభ జయప్రదముగా ముగిసినది

కమ్యూనిస్టుపార్టీ సభ

కమ్యూనిస్టుపార్టీ మదరాసు కమిటీ జనరల్ బాడీ ఎనూ వేశం ఆదివారం 12వ తేదీ సా 6 గం॥ బ్రాడ్వే సెం 1/73 లో జరుగుతుంది. కామ్రేడ్ పి, రామమూర్తిగారు స్టాలిన్ వారి జాతీయ సమస్యగురించి నివేదిస్తారు

బర్మాలో విజాతీయ చైనా సేనలు

పరిష్కార సూచన విషయం తమకు తెలియదని రంగూన్ ప్రకటన

రంగూన్ ఏప్రిల్ 9 బర్మా పరిసరాలు ప్రాంతాలలో కూమింగ్‌టాంగ్ సేనల ఉనికి సంబంధించిన తగాదాను పరిష్కరించుకొ చేందుకు జాతీయ చెలా ఒక సూచనం సూచించబట్లు న్యూయార్కు నుంచి వార్త వచ్చిన విషయం తమకు తెలియదని బర్మా విదేశాంగశాఖవారు ప్రకటించారు ఈ సమస్యా పరిష్కారానికి ప్రతిపాదన లేమీ తమ కందలేదని ఆ శాఖ కార్యాలయ ప్రతినిధి అన్నారు

అమెరికానూనె కంపెనీలు

సివిల్ అభియోగానికి ప్రభుత్వాలోచన

వాషింగ్టన్ ఏప్రిల్ 9 అమెరికన్ నూనె కంపెనీలమీద, మరికొన్ని ఇతర దేశాల కంపెనీలమీద అమెరికా ప్రభుత్వం సివిల్ అభియోగాన్ని తీసుకు రావన్నట్లు నేడు ప్రకటితమైంది

ఈ కంపెనీలు ఎన్నో ఏవో, ఈ ప్రకటనలో లేదు గాని మొత్తం ఇవి 20 కంపెనీల దాకా వున్నట్టు తెలుస్తున్నది ఈ కంపెనీలన్నీ సత్వ్యాపారాన్ని నిషేధిస్తూ చేసిన శాసనాలు ధిక్కరించి నందుకుగాను ఈ అభియోగం వాటిమీద తీసుకురాబడుతున్నది

పర్షియా నుంచి పెట్రోలు రవాణా

రోమ్, ఏప్రిల్ 9: బ్రిటిష్ అధికారుల కన్ను కప్పి పర్షియానుంచి పెట్రోలు తీసుకొనివస్తున్న ఆల్బేనియన్ ఇటాలియన్ నౌక ఇవ్వాళరాత్రి సురక్షితంగా లెగ్‌హార్న్ రేవులో ప్రవేశించింది

పెర్షియా నుంచి మరికొంత పెట్రోలు ఎకౌ అనే నౌకమీద ఇటలీకి త్వరలో రవాణా కాగలదని తెలుస్తున్నది

ఆల్బేనియాద ఎటి లీగల్ చర్యలు తీసుకోవాలి అనేవిషయమై ఆంగ్లో ఇరానియన్ అధికారులు సమాలోచనలు జరుపుతున్నారు

'రాజకీయ ఖైదీలను విడుదలచేయాలి'

ముఖ్యమంత్రికి ప్రతిపక్ష శాసనసభ్యుల మహజరు

మదరాసు ఏప్రిల్ 10 మదరాసు అసెంబ్లీ కమ్యూనిస్టుసభ్యులు, తమిళనాడు శ్రమజీవులపార్టీ సభ్యులు, కేయం ఎ పవిత్రత్రిసభ్యులు మొత్తం 64 మంది సంతకాలు చేసి రాష్ట్రంలో నిర్బంధమున నున్నరాజకీయ ఖైదీలనందిరిని వదిలేయమని కోరుతూ ముఖ్యమంత్రి శ్రీ సి రాజగోపాలాచారి గారికి ఒకవిజ్ఞప్తిని అందజేసియున్నారు రాష్ట్రంలో ప్రస్తుతపరిస్థితులు ప్రశాంతంగాను సుముఖముగాను ఉండుటవల్ల రాజకీయ ఖైదీలను వదిలివేయవలసిందనీ వీరు విజ్ఞప్తిలో అభ్యర్థించారు.

కృష్ణా బ్రిడ్జి అంచెనాలు

పబ్లిక్ వర్క్సుమంత్రి ప్రకటన

మద్రాసు, ఏప్రిల్ 10 కృష్ణా రెవ్యులేటర్ బ్రిడ్జి అంచెనాలు ప్రతిపాదనలు కేంద్రానికి మద్రాస్ ప్రభుత్వం పంపినదని తమిళనాడు శాసనసభలో నేడు ఉప్పనదే నిజమైనవార్తఅనీ కేంద్ర ఉపమంత్రి తమకుఅందలేదని చెప్పారన్నవార్త అసత్యమేనని వార్త అనీ పబ్లిక్ వర్క్సుమంత్రి నాయుడుగారెడ్డి అన్నారు ఎప్పుడు పంపారని అడగ్గా ఫలానప్పుడు అని చెప్పలేము అని మంత్రిగారు అన్నారు

మదరాసు కౌన్సిలు ఎన్నికలు

మదరాసు ఏప్రిల్ 9 మదరాసు అసెంబ్లినుండి కౌన్సిలుకు ఎన్నికైన 24 మంది సభ్యుల పేర్లు యీ దినం హార్డుసెంటుజార్జి ప్రత్యేక గెజిటులో ప్రకటింపబడ్డది

ముస్లింలీగ్ నుంచి దౌలతానా రాజీనామా

లాహోర్, ఏప్రిల్ 10 మొన్న నీ మధ్యనే పాక్ పంజాబులో పదవి చ్యుతుడైన మియా దౌలతానా ముస్లిం లీగునుంచి రాజీనామా ఇచ్చినట్లు రాజీనామా ఉత్తరాన్ని పాక్ ముస్లిం లీగు అధ్యక్షుడు నజీముద్దీన్‌కు పంపినట్లు తెలుస్తున్నది

బ్యూనస్ఐయర్స్, ఏప్రిల్ 9 ప్రెసిడెంటు పెరాన్‌లాలనుండి ఆయన భార్య ఆవా పెరాన్ తమ్ముడు, ప్రస్తుతం అధ్యక్షుని కార్యదర్శిగా వుంటూ, రెండురోజుల క్రితం రాజీనామా ఇచ్చినవాడు అయిన నేవార్ జాఅన్‌దు పార్టీ పేరు ఎస్టోల కాల్పులకు గురియై ఎరుపుదించాగ

ఏథెన్స్, ఏప్రిల్ 9 గ్రీసు తన కరెన్సీ మారకపు రేటును సగానికి సగం తగ్గించింది.

హైదరాబాదులో కుంభవర్షం

సికిందరాబాదు ఏప్రిల్ 10 ప్రచండమైన గాలితో ఇవాళమధ్యాహ్నం హైదరాబాదులో అపూర్వంగా పెద్దవాన కురిసింది పెక్కుసుడిగాలులు తాత్కాలికంగా చేసుకొన్న కట్టడాలూ ఈగాలివాన దెబ్బకు కడిపోయినట్లు తీలివార్తలు తెలుపుతున్నాయి చాలా చెట్లు కూడా కూలిపోయాయి.

మైసూరులో వానలు

మైసూరు, ఏప్రిల్ 10 మైసూరులో మొన్నటినుంచి వర్షం పడుతూవుంది ఇప్పటికి 3 అంగుళాలవర్షం పడింది

కోలారులో నుంచి వర్షంపడింది. పడిగండ్లతో కూడిన వాన యిదివరలో 50 సంవత్సరాలుగా రాజంతటి ప్రమాణంలో పడిందట.

జాతీయకరణం హాయిగా వుంది (స్వ వి)

అఖిలభారత ఆయుర్వేద మహాసభ

మైసూర్, ఏప్రిల్ 10. అఖిలభారతీ ఆయుర్వేద మహాసభ ఈనెల 24 తేదీనుండి మూడురోజులపాటు బెంగుళూరులో జరుగుతుంది మహాసభకు ఆయుర్వేద రత్న పండిట్ శివశర్మజీ అధ్యక్షత వహిస్తారు. ఈ మహాసభ అధ్వర్యాన ఆయుర్వేదానికి సంబంధించిన వస్తు ప్రదర్శనకూడా వుంటుంది (స్వ వి)

మైసూరు గ్రామోద్యోగులకు నెలజీతాలు

మైసూరు ఏప్రిల్ 10: ఇకమీదట మైసూరురాష్ట్ర గ్రామోద్యోగులకు నెలజీతాలను ఏర్పాటుచేసేపద్ధతి ప్రభుత్వపర్యాలోచనలో వుందని రెవిన్యూ మంత్రి శాసనసభలో తెలియజేశారు. (స్వ వి)

కొండ్లా రేవు

బొంబాయి ఏప్రిల్ 9 కాండ్లా రేవులో బలమైన నిర్మాణాలు పాగించగలంగులకై భారతీప్రభుత్వం రెండు భారతీయ కంపెనీలకు ఒక జర్మన్ కంపెనీకి కాంట్రాక్టు ఇచ్చింది ఈ కాంట్రాక్టుక్రింద భారతీప్రభుత్వం ఆ కంపెనీలకు ఇవ్వవలసిన డబ్బు మొత్తం 6 కోట్ల 25 లక్షలు రేవు నిర్మాణం త్వరలో నే ప్రారంభం కాగలదని తెలుస్తున్నది

పశ్చిమ బెంగాలు గవర్నరు కారుపై రాళ్ళు

కలకత్తా ఏప్రిల్ 10. కలకత్తాకు 22 మైళ్ళ దూరంలో ఒకపట్టణంలో జరిగిన పశ్చిమ బెంగాలు గవర్నరు కారును చుట్టుముట్టి రాళ్లువిసిరిన కారణంగా ఆయన కారు దెబ్బతిన్నది తిరిగి ఆయన పోలీసు బందోబస్తుతో కలకత్తా చేరుకున్నారు

సవరణ

'ఆంధ్రపత్రిక 1953 మార్చి 14 వ తేదీ 21 వ తేదీ శనివారం సంచికలో వ పేజీలో వెలువడిన "దక్షిణ ఆయుర్వేదాశ్రమ ధార్మపి, లిమిటెడ్" వారి ప్రకటనలలో "ఆమండ్" అని యున్నది "ఆమాద్" అని చదువుకొనవలెను

ప్రకటన

విశాఖపట్నం టౌనులో "శ్రీ గరుడ జగన్నాయకులు సన్నిధి" అని తెలియబడుచున్న ధర్మదాయ సంస్థ పరిపాలనలో దీనిని పెద్యూలులో విడిచిపెట్టినట్లు అనేక లోటు పాట్లు ఉన్నట్లు మద్రాసు ప్రభుత్వమునకు నివేదింపబడినది గమనిక,

ఈ ధర్మదాయ సంస్థ సరిగా నిర్వహింపబడుట లేదని ప్రభుత్వమునకు నమ్మదగిన కారణములున్నవి గమనిక,

పైతెల్పిన ధర్మదాయసంస్థ పరిపాలనయొక్క యోగక్షేమము ఆధ్యక్షత మద్రాసు హిందూ దేవాదాయ ధర్మదాయ చట్టము, 1951 (1951 సం॥పు మద్రాసు చట్టము XIX) యొక్క అన్ని ప్రావిజనుల, అందుక్రింద చేయబడిన రూల్సును పరిపాలనయుట అవసరమని ప్రభుత్వము తీర్పు చెందియున్నది గమనిక

పై తెల్పిన చటములయొక్క శిక్షణలవల్ల ప్రవర్తింపబడిన అధికారములను పురస్కరించుకొని మద్రాసు గవర్నమెంటువారు పైన తెల్పిన ధర్మదాయ సంస్థకు పదరు చటములయొక్క అన్ని ప్రావిజన్లను, అందుక్రింద చేయబడిన రూల్సును పరిపాలనయందలచుచున్నారు గమనిక,

పదరు చటములయొక్క శిక్షణకు గల ప్రావిజన్లు పరిశీలించి ఇందు మూలముగ నోటీసు ఇవ్వడమేమనగ, ఈ ధర్మదాయ సంస్థతో సంబంధమున కలవారు ఈ సంస్థకు పదరు చట్టమును, అందుక్రింద చేయబడిన రూల్సును పరిపాలనయందుకు ప్రతిపాదింపబడిన ప్రకటన ఏల జారీ చేయబడకూడదో కారణములను ది 15—6—1953వ గాని అలోపువగాని తెలియబరచవలెను ఈ తేదీలోపు రూరల్ వెల్ ఫేర్ శాఖలో, మద్రాసు ప్రభుత్వపు సెక్రటరీగారికి చేరు ఏ విన్నపము గాని మద్రాసు ప్రభుత్వముచే గమనింపబడును.

(మద్రాసు ప్రభుత్వపు ఉత్తరువున)
టి కె శంకరవడివేలు,
ప్రభుత్వపు సెక్రటరీ.

షెడ్యూలు

బి) సివిల్ ప్రొసీజరు కోడ్ యొక్క 92వ సెక్షను క్రింద ఓ యస్ 2/1916లో విశాఖపట్నం జిల్లాకోర్టు వారిచే పరిష్కరింపబడిన పరిపాలనా వ్యవహారములో ఏర్పరిచబడినతీతిని సత్రమును మూసివేజి చేయుటకు లాప్రకారం ఏర్పరుపబడిన ధర్మకర్తలు ప్రస్తుతము లేరు

బి) జిల్లా కోర్టువారు పరిష్కరించిన ఎరిపాలనా ప్రణాళికలో ప్రావిజన దృష్ట్యా ఈ ధర్మసంస్థ సవ్యముగ మూసివేజి చేయబడుట లేదు

సి) సత్రమును ఉంచుటకు అడ్డులు కాక ఇచ్చలకు భిన్నముగ పనులు చేయబడుచున్నవి

డి) దాతి కోరియున్న ప్రకారము ఆగంతిక బ్రాహ్మణులకు భోజనము, పెట్టవలసియుండగా అట్లుజరుపబడుట లేదు

ఇ) ఈ ధర్మసంస్థ ఏ కార్యములకు గాను నిర్మింపబడినదో ఆ కార్యములకు గాను దీని భూమిపై వచ్చు రాబడి సవ్యముగ వెచ్చింపబడుటలేదు.

ఎఫ్) ఈ పత్రిపు భూములు సత్రమునకు అత్యధిక ప్రయోజనకరమగుటకు సవ్యముగ సుస్థితి ఇవ్వబడుట లేదు

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్.
స్థాపితము 1923 హెడ్డాఫీసు మచిలీపట్టణము
సీ

సమితి ప్రధాన కార్యదర్శి పదవి

హామర్‌షెల్డు పదవీ ప్రమాణ స్వీకారం

యునైటెడ్ నేషన్స్, ఏప్రిల్ 10: సమితి ప్రధాన కార్యదర్శిగా డాగ్ హామర్‌షెల్డు నేడు ప్రమాణాన్ని స్వీకరించారు.

ఈ ప్రమాణాన్ని స్వీకరిస్తూ తాను సమితిపట్ల సర్వమైన బాధ్యతలను సరిగ్గా నిర్వర్తించ గలనని, సమితిలో సభ్యత్వంవున్న సర్వ దేశాలకు నేనచేయుడమే తన ఆశయమని, సర్వ సభ్యులను నిష్పక్షమైన సుపుష్పులో ఆలోచించి వ్యవహరించడం తన విధి అని, నేను తప్పదన్నా చేస్తే, సమితి సభ్యులంతా దాన్ని దిద్దడానికి ప్రయత్నించవలసి వుంటుందని ఆయన చెప్పారు.

ఒంగోలు మునిసిపల్ పక్షు ప్రదర్శనములు ఇండస్ట్రియల్

ఎగ్జిబిషను ఒంగోలు

1953 పంట సీజనులో ప్రారంభము.
తేదీల వివరములు తరిగి ప్రచురింపబడును

1 పక్షుప్రదర్శనములు- బహుమతులు
2 కుస్తీ పోటీలు-పొట్లు
తరగతులు - 100, 120
132, 185 పౌనులకు పై
బడిన బరువుగలవారు— బహుమతులు
145 పౌనులకు మించిన
బరువుకలవారికి ప్రత్యేక
పోటీ— బహుమతులు
3. ఎగ్జిబిషన్ ప్లాట్లు } బహుమతులు
12' × 12' } అర్హదారు 20/
ఎగ్జిబిషను మొదటినుండి
పూర్తి అగువరకు
4. ఆట సుజ్ఞుల } బహుమతులు
పోటీలు— }
5. బరువులాగు పందెములు:—
(1) ఒక ఎద్దు బండి
(ii) రెండు ఎద్దుల బండి.
ఇతర వినోదములు — నాటకములు, డాన్సులు, పాటకచ్చేరీలు వగైరా
పై పోటీలు, ప్రదర్శనములలో పాల్గొనువారు, ఎగ్జిబిషను స్టాల్సు వలయువారు, తమ దరఖాస్తులు యీ దినుక పంతకము చేసిన వారికి 25-4-1953 తేదీలోగా చేరునట్లు పంపుకలెను

స్టాల్సు విషయమైన దరఖాస్తులతో పాటు కట్టవలసిన మొత్తములో సగము భాగము పంపవలెను. పదవ డిపాజిట్టు మే కారణము చేత నైనను రాకపుచేయబడదు. తదితర వివరములు యీ దినుక పంతకము చేసిన వారిమండి తెలుసుకొనవలెను.

బి. వి. నాయుడు,
కమిటీవారు & కార్యదర్శి,
ఒంగోలు కౌంటీ షో &
ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్,
మునిసిపల్ ఆఫీసు, ఒంగోలు 9-4-53

నోటీసు

బళ్లారి డిస్ట్రిక్టు జడ్జిగారి కోర్టులో

O P 11/1953.

కాకాపురం K. హనుమంతరావు, K ప్రహ్లాదరావు, K పాండురంగరావు వీరి మైనారిటీ విషయములో అర్జీదారుడు K వాసుదేవరావు కర్నూలు } 1. K రాధమ్మ
అర్జీదార్లు } 2. K. వెంకోబరావు

పైకన్న మైనర్ల తండ్రి బళ్లారి జిల్లా అదవాని తాలూకా తారాపురం కరణం భీమప్ప 19-7-52 తేదీ గతించినాడు అర్జీదారుడు అతని కొడుకు మైనర్లు అర్జీదారుని తిమ్మలు 1-వ కర్నూలు అర్జీదారురాలు మైనర్ల తల్లి రోటు భీమప్పకు రోడ్డు కాంట్రాక్టులు కాబట్టు Highway department నుండి 17 000/ రూపాయలు రావలసి వున్నది అది రాబట్టుకొనుటకు Succession certificate పొందుటకు గాను మైనర్లకు గార్డియన్ ఏర్పాటు చేయుటకెలనని అర్జీదారుడు ఈ అర్జీపై వుంటున్నాడు వాయిదా 21-4-1953 తేదీ వున్నది తగరారు వున్న బాధ్యుడువగాని వకీలుద్వారా గాని హాజరై తగరారు పెట్టవచ్చును గార్డియన్నుగా వుండ కోరువారు ఆ విషయము కోర్టులో జడిగారికి చెప్పుకోవచ్చును దీనికి ప్రత్యేక అర్జీ అవసరపరదు

బళ్లారి } S. B. Joshi,
7-4-53 } అర్జీదారుని వకీలు

హిందూ దేశమంతటా దొరకును

లక్ష్యాల ననుసరించి లక్షణాల మార్పు

భాషాసమస్యపై శ్రీ గిడుగు సీతాపతిగారి ప్రసంగం

ఒంగోలు, ఏప్రిల్ 10 స్థానిక మున్సిపల్ హైస్కూలులో రెండవ రోజున జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనములకు శ్రీ ఆర్. రామచంద్రరావు గారు అధ్యక్షత వహించారు శ్రీ గిడుగు సీతాపతిగారు ప్రసంగిస్తూ యిలా అన్నారు.

"శబ్దప్రపంచం మూడువిధములుగ నున్నది సారస్వతం, సాహిత్యం, వాఙ్మయం మొదటిది పరస్వతీసంబంధం, రెండవది కళారూపం, మూడవది విజ్ఞానదాయకము, తత్త్వబోధకము నన్నయకు 200 సంవత్సరాలకు పూర్వమే తెలుగు కవిత్వమున్నట్లు తెలుస్తున్నది రాజరాజనరేంద్రుని ఆదరణతో అది పైకివచ్చినది కాని సంస్కృతమున కున్నంత గౌరవం అప్పుడు దేశభాషలకు లేదు జగన్నాథుడు పండితభాషలో భాగవతం వ్రాసేందుకు అతన్ని చెలి పేశాడు.

కావ్యవస్తువు ప్రఖ్యాతము, మిశ్రమము ఉత్పాద్యము, అని మూడువిధములుగమంతేను ఉత్పాద్యము అనగా కల్పనాకథలు భవభూతి మాలతీ మాధవమునకు సాంఘికకథ కల్పన వస్తువు ఆంధ్రులు కల్పనకథలను తీసికొనలేదు కృష్ణరాయలకాలమున సాహిత్యమునకు కొంతవన్నెమూడుగలిగినది రాజు మెప్పుకొరకు సంస్కృతి సమాదరణ ప్రారంభించారు

ఇంగ్లీషు సంపర్కంతో దేశభాషలలో వుత్పాద్యము వ్యాప్తిచెందినది టాల్‌స్టాయికథలతో భావకవిత్వం ఎక్కువైనది భావస్వాతంత్ర్యాలలో నివరిని వాయిగ్రహాయకుడుగ నియమించుట లక్షణగ్రంథాలనుబట్టి బాధాకరమైనప్పటికీ లక్షణముల మార్పు అవసరం లక్ష్యములనుబట్టి లక్షణములుకూడ మారుతవి కవికి లోకభావయే కరణ్యం

భావదారాయణం పెరగగానే స్వతంత్రత క్షీణించినది వ్యాఖ్యానము లెక్కువైనవి బాడుకభాషకు లక్షణములేదు పూర్వ సంప్రదాయాన్నమనుసరించి కథలు వాడుక భాషలో నే వుండవలెను అయినా వుద్రేకపూరితములైన భావములను రచనారూపంలో పలికుచుటకు వ్యాకరణం, అడ్డురాదు యువకులు రచనలు ఎక్కువగా చేస్తూ వుండాలి పద్యకవనంపిల్లలకుముఖ్యం ప్రస్తుతం పెద్దకావ్యాలు చదవటానికి ఓపిక లేదు క్రమక్రమభావ ఒకప్రాచీన రూపంపొందగలదు"

అధ్యక్షులు శ్రీ సీతాపతిగారి ప్రతిభను, సాహిత్యమునకు వారొనరించిన సేవను విపులంగా జక్కికులకు తెలియజేశారు.

శ్రీమతి న్యాయపతి కామేశ్వరమ్మ గారు మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎల్లలను శ్రేదతో పెంచాలనీ, క్రమశిక్షణ పెర్పాలనీ, భారమంతా వుపాధ్యాయులపై వేయడంతగదనీ, ఎల్లలను ప్రవృత్తి కనుగుణంగా తెలుశిక్షణ యివ్వాలనీ అన్నారు.

శ్రీ డి రాఘవరావుగారి వందనములతో సభముగిసినది

మూడవరోజున జరిగిన సభకు శ్రీ వి. కె. శాస్త్రిగారు అధ్యక్షతవహించారు. శ్రీ వసంతరావు వంకట్రావు వైజ్ఞానిక ప్రదర్శనముల ప్రాముఖ్యతనుగురించి వివరించారు.

ఆంధ్రరాష్ట్రానికి గవర్నరు

స్వామీసీతారాం సూచన

శ్రీకాకుళం, ఏప్రిల్ 8 రవ తేదీ సాయంకాలం ఒక్కటిలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు పరోయ కార్యదర్శి చెండి కొర్మన్నగారి అధ్యక్షతన ఆంధ్రదేశ ఎన్నోదయయాత్ర సందర్భంలో జరిగిన బహిరంగసభలో స్వామి సీతారామ్ ప్రసంగించారు పరోదయయాత్ర ప్రాముఖ్యం వివరించుతూ స్వామీసీతారామ్ ఇలా అన్నారు

"పంచభూతములను ప్రమాణంగా అనుభవించే హక్కు మానవులందరికీ వున్నది వీటిలో భూమి మనవి మిగతా వాటిని మానవులందరు సమానంగా అనుభవించవానికి ఆటంకం కలిపించరు అటువంటప్పుడు భూమిని కూడా మానవులందరు సమానంగా అనుభవించే వీలు ఎందుకుండరాదు? ఈ ఆశయ సిద్ధికి గాను ఆచార్య వినోబా భావే హైదరాబాదుపర్యటనంలో భూమిదానయజ్ఞం ప్రారంభించి జయప్రదంగా కొనసాగించారు తమరాడు ప్రధాని నెహ్రూ, జయప్రకాశ్ నారాయణగారలుకూడ ఈ కార్యక్రమాన్ని బలపరుచుతున్నారు దీనికి పరోదయ విధానమని గాంధీజీ ఎన్నడో అన్నాడు"

ఆంధ్రరాష్ట్రం గురించి ప్రస్తావిస్తూ ప్రభుత్వ భాషగా తెలుగే వుండాలనీ, నీలయినంత వరకు తెలుగువ్యక్తినే ఆంధ్రరాష్ట్రానికి గవర్నరుగా నియమించాలనీ, అవసరమైతే డా॥ పట్టాభి సీతారామయ్యగారిని ఆంధ్రరాష్ట్రగవర్నరుగా నియమించాలనీ స్వామి సీతారామ్ అన్నారు కొర్మన్నగారు ప్రసంగిస్తూ భూమి సమస్యల పరిష్కారానికి కాంగ్రెసు ప్రభుత్వం చేసిన కృషి వివరించారు మద్రాసు శాసనసభ్యులు కొన్నిచోట్ల సభ్యులు పురైల సీతారామయ్యగారు ప్రసంగిస్తూ భూవిధానంలో వస్తున్న మార్పులు తెలుసుకుని ఈ పరోదయ విధానానికి ప్రజలు తోడ్పడవలె నన్నారు. (స్వ వి)

హైదరాబాదు ఉపాధ్యాయులకు ప్రాంతీయ భాషాభ్యాస సౌకర్యం

తగినంతమంది ముందుకువస్తే ప్రభుత్వమే కలిగిస్తుందని ముఖ్యమంత్రి హామీ

హైదరాబాదు, ఏప్రిల్ 10: తగినంత మంది ముందుకు వచ్చేటట్లయితే ప్రైమరీ పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రాంతీయ భాషలను ఉచితంగా నేర్చుకోవడానికి అవకాశములు సౌకర్యాలు కల్పించగలరని హైదరాబాదు విద్యామంత్రి దేవిసింగ్ చౌహాన్‌గారు ఇవాళ ఇక్కడ పి టి ఐ విలేకరితో చెప్పారు.

ఇంతవరకూ ప్రాంతీయ భాషల పరీక్షలలో నెగ్గని వారిని తక్షణం తిరిగి పనిలో చేర్చుకోవాలనీ, ఉద్యోగంలో ఉంటూనే తిరిగి ఆ పరీక్షలకు కట్టి ఉత్తీర్ణులు కావడానికి వారికి తగిన సౌకర్యాలు కల్పించవలెననీ కోరడానికై ప్రైమరీ పాఠశాలల ఉపాధ్యాయ ప్రతినిధులు నిన్నటి దినం తమ వద్దకు రాయబారం వచ్చినట్లు ఆయన తెలియజేశారు

ఈ నెల ఆఖరున జరగనున్న పరీక్షలో ఉత్తీర్ణులయ్యే ఉపాధ్యాయులు తక్షణం పనిలోకి తీసుకోబడతారనీ ఒక వేళ అందులో ఎవరైనా నెగ్గలేకపోతే అట్టోబరులో తిరిగి పరీక్షకు హాజరోవడానికి వారికి మరొక అవకాశ మివ్వబడ గలదనీ చౌహాన్‌గారు చెప్పారు

12 00 మంది ప్రైమరీ పాఠశాలల ఉపాధ్యాయులను తిరిగి పనిలోకి తీసుకోవలసిందిగానూ, ఉద్యోగంలో ఉంటూనే రీక్షలకు హాజరోవ్రాని వృత్తి స్థులు కావడానికి వారికి అన్ని సౌకర్యాలూ కల్పించవలసిందిగానూ కోరుతూ గిర్దారీ ప్రసాద్ అనే ఒక ప్రైమరీ బడి పంతులు ఈ నెల 6వ తేదీ నుంచి నిరశన దీక్ష పట్టి పూర్తిస్తున్నారు

అత్తనుచంపిన యువకునికి ఉరిశిక్ష

కర్నూలు సెషన్సు జడ్జితీర్పు

కర్నూలు ఏప్రిల్ 9 కర్నూలుపట్టణములో అహమ్మద్ హుస్సేన్ అను యువకుడు తనభార్య మఱదళ్లను బాకుతో పొడిచి గాయపరచిన తరువాత తన అత్తను ఖూనీచేసినాడని మానవ వధము పై కర్నూలు సెషన్స్ జడ్జి కె ఆర్ కృష్ణయ్యగారు మొన్న ఆరోజున అరిగికి ఉరిశిక్ష విధించిరి డిఫెన్స్ పాక్షికుడుగావచ్చిన కర్నూలు జిల్లా మెడికల్ ఆఫీసర్ డా॥ జి తిమ్మారెడ్డిగారి హత్యమును, జడీగారు తమ తీర్పులో, తీవ్రంగా విమర్శించారు

ప్రాసిక్యూషన్ కథనం ఇది: ముద్దాయి అహమ్మద్ హుస్సేన్ కాలు గెండ్లి క్రిందట, బీబీజా అను అమ్మాయిని పెండ్లిచేసుకున్నాడు ఇటీవల అతడు తనభార్య వగలను తీసుకొనిపోయి అమ్మివేయు చుండుటవల్ల, వాటిని తీసుకొనివచ్చి తనకు తిరిగి ఇవ్వవలెనని అమె బలవంతం పెట్టుచుండెను అందుకు కోపమువచ్చి అప్పుడప్పుడు, అతడు తనభార్యను తిట్టడము కొట్టడం, మొదలయిన హింసలు పెట్టుచుండెను గత జూలైనెల 6వ తేదీ పొయంత్రం పడకగదిలో ఇదను కొట్టుకొనుచుండగా, అతని మఱదలు సలీమాబీ వచ్చెను ఆపోట్లాటలో, ముద్దాయి దూలమునందు పెట్టి యుంచిన బాకును లాగి తనభార్యను మళాత్తుగా పొడిచివాడు తరువాత, తన మఱదలను పట్టుకొని ఆమెను కూడ పొడిచివాడు అక్కడనుండి ముద్దాయి ప్రక్కన్న ఇటికి పరుగెత్తి, అక్కడ ఉన్న తన అత్తగారైన మహమ్మద్ బీబీ పొడిచి తక్షణమే చంపివేసినాడు పిమ్మట, రక్తమయమైన బాకు చేతిలో పట్టుకొని రక్తమఱకల గల దుస్తులతో నే ముద్దాయి పోలీసు స్టేషనుకు పరుగెత్తుకొని పోయి పోలీసు వశమై, తానుచేసిన పనిని చెప్పుకొన్నాడు అతనిభార్య మఱదళ్లు తిట్టుటమే కారణమని ప్రభుత్వ అనుపక్షంలో చెప్పబడి, క్రమేణవారి గాయములు పక్షమైనవని పోలీసువారు ముద్దాయిపై 302, 307 ఐ పి సి సెక్షనక్రింద చార్జిషీట్ పెట్టారు

ముద్దాయి కోర్టులో ముగ్గురు స్త్రీలను తాను పొడిచినమాట నిజమేనని ఒప్పుకొనుచు, తన ప్రాణరక్షణకు గాను అట్లు చేయవలసి వచ్చినదని చెప్పాడు,

ఒడీ తమతీర్పులో ఇలా అన్నారు ముద్దాయి, తన ప్రాణరక్షణకుగాను, పొడిచినానని చెప్పిన కథనం ఆశ్చర్యముగా నున్నది ముద్దాయి ప్రక్క ఇంటికి పరుగెత్తుకొనిపోయి అక్కడ నున్న తన అత్తను పొడిచి చంపుటకు ఏకారణములేదు ముద్దాయి తనభార్యను, మరదలును గూడ్డ దంపుటకు ప్రయత్నం చేసినాడని చెప్పబడిన అనుమానంలేదు తన భార్యయొక్క సొత్తులను తీసుకొని పోయి అమ్మివేసినందువల్ల వాటిని మఱల భార్యకు తెచ్చి ఇచ్చుటకు బాధ్యతు కొనందున, ముద్దాయి ఇటువంటి ఘోర కృత్యం చేసినాడు

ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పులికుర్తి లక్ష్మీరెడ్డి గారు ముద్దాయితరపున వి రామకృష్ణ రెడ్డిగారును కేసు నడిపారు (స్వ వి)

దుగ్గిరాల మేజరు పంచాయతీ బోర్డు అధ్యక్షులు శ్రీ పరుచూరి లలిత ప్రసాద్ గారు

కనిగిరి మేజరు పంచాయతీ బోర్డు అధ్యక్షులుగ ఏక గ్రీవంగా ఎన్నికైన విశ్వనాథుని వెంకటకొండయ్యగారు

మద్రాసు ట్రామ్వే కంపెనీ ఆలోచన

అసెంబ్లీ ప్రతిపక్షనాయకుడు రామమూర్తిగారి ప్రకటన

మదరాసు, ఏప్రిల్ 11 మదరాసు ఎలెక్ట్రిక్ కంపెనీవారు ఈ నెల్లూరు పట్టణం నుండీ సీజను టిక్కెట్టును నిలిపివేయటంగురించి అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి రామమూర్తి నేడొక ప్రకటన చేస్తూ నష్టం వస్తోందనే మిషమీద పూర్తిగ ట్రాములను నిలిపివేయుటకు ఇంగ్లీషు వారి చేసిదుపబడితే ఈ కంపెనీ యత్నిస్తున్నదని అన్నారు.

"మొదట్లో 294 పనివారలను తీసివేసి కంపెనీని పడుపుటకు తగినంత మగుల్పుదామని అనుకున్నారు. పారిశ్రామిక ట్రిబ్యునల్ 184 గురిని తీసివేసేందుకు మాత్రం అంగీకరించింది వారు అనుకున్నటు జరుగ నందున ఇప్పుడు కంపెనీనే మూసివేయాలని చూస్తున్నారు రెండు కార్మిక యూనియనులు మేనేజుమెంటు అసమర్థతవల్ల జరుగుతున్న దుబారాను తగ్గించి ఖర్చు తగ్గింపుకు సూచనలు చేసి వున్నాయి తగినంత విరాళము ఇచ్చి 55 ఏళ్లు పైబడిన వారికి పిందను ఇవ్వాలని కూడ వారు సూచించివున్నారు ముఖ్యమంత్రి కార్మికమంత్రికి ఈ విషయం తెలియజేయగా వారు కూడ హార్మిక సంఘాల ప్రతిపాదనలు వ్యాయముగ, సరసముగ వున్నాయని అభిప్రాయం విచ్చారు అయితే మేనేజుమెంటు ఈ ప్రతిపాదనలు త్రోసిపుచ్చి ఏకక్షణంలో పైవాట్రాములను నిలిపి వేయుటకు యోచిస్తున్నది మేనేజుమెంటువారి ఈ మొండితనమును చూచి కార్మిక యూనియనులు ట్రాంవే కంపెనీ యాజమాన్యమును స్వీకరించి ప్రజా సౌకర్యం కొరకు ప్రభుత్వమే నడపాలని కోరి వున్నాయి ట్రాములను నిలిపి వేసిన 1600 మంది కార్మికులకు పని పోవుటయేగాక లక్షలకొలది నగర ప్రజలకు నష్టపరచలని కాని ఇబ్బంది కలుగుతుంది కనుక కార్మిక సంఘాలు చేసిన ప్రతిపాదనను బలపర్చి ట్రాము కంపెనీ యాజమాన్యమును తానే తీసుకొని నిర్వహించాలని మదరాసు పౌరులు ప్రభుత్వం పైవత్తిడి తీసుకొని రాగలరని ఆశిస్తున్నాను వేలకొలది కార్మికులకు కష్టం సంభవించకుండా ప్రభుత్వం వెంటనే జర్యతీసుకొని ప్రమాదాన్ని అరికట్ట కలదని ఆశిస్తున్నాను" అని కూడ శ్రీ పి. రామమూర్తి ప్రకటనలో అన్నారు

తిమ్మసముద్రం గ్రామంలో ధాన్య సేకరణ

విలువుచేస్తూ ప్రభుత్వ వుత్తర్వు

మదరాసు, ఏప్రిల్ 11: ఒంగోలు తాలూకా తిమ్మసముద్రం గ్రామంలో లెవీధాన్య సేకరణను నిలువు చేస్తూ ప్రభుత్వం వుత్తర్వుచేసినట్లు తెలుస్తున్నది

ఈ సందర్భంలో శ్రీ ప్రకాశంపంతులు, శ్రీ బాచినవుభ్యారావు, శ్రీ కంభంపాటి చినపేరయ్య, శ్రీ గోరంట్ల రాఘవులుగారలు తిమ్మసముద్రం రైతులతరుపున 9 తేదీన ఆహారమంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యంగారిని, ఆహారశాఖ కార్యదర్శిని కలుసుకొని ఒక విజ్ఞప్తిని అందజేశారు

"లెవీపద్ధతిలో ధాన్యసేకరణ ఉత్తర్వులు పరించే పూనూలు, ప్రాంతాలు ఉదహరిస్తూ జారీచేసిన ప్రభుత్వం వారి ప్రకటనలో ఒంగోలు తాలూకా పూర్తిగా మినహాయింపబడింది ఈ తాలూకాలో మూగాణిగ్రామం ఒక్క తిమ్మసముద్రంమాత్రమే మినహాయించబడిన గ్రామమైనందున ధాన్య సేకరణకు ఉద్యోగులు మేలాంటి చర్యతీసుకొనలేదు అందువలన కుటుంబ వ్యవసాయ ఖర్చులకుపోను, మిగులుధాన్యమంతియూ రైతులు అమ్ముకొనిరి ఈ పరిస్థితులలో గతవంద సర్వరం కెళ్ళు ప్రకారం లెవీధాన్యం ఏప్రెయల్ 10 వ తేదీలోగా అప్పగించాలని సుమారు 100 మంది రైతులకు ఏప్రెయల్ 3 వ తేదీన నోటీసులు జారీచేయబడినవి తమవద్ద యున్న మిగులుధాన్యమంతియూ అమ్ముకొని యున్నందున యీ నోటీసులవలన రైతులలో ఆందోళన కలిగింది పశాలములో నోటీసులు యివ్వనందున రైతులు ధాన్యం అమ్ముకొనినతర్వాత ధాన్యసేకరణకు పూనుకొనుట పలబలుగా లేదు" అనికూడ విజ్ఞప్తిలో కోరారు

కాని మీద తిమ్మసముద్రంలో ధాన్యసేకరణను ఆపివేయుచు ప్రభుత్వం నిర్దేశించి ఆ మేరకు తంతి ద్వారా సుంటూరు జిల్లాకలెక్టరుకు తెలియజేయబడినట్లు తెలుస్తున్నది.

క్రీడారంగం

క్రీడా కళాపాల సమన్వయ సంబాళింపులకు కేంద్రక్రీడాసంఘం

అవసరమని ఒలింపిక్ అసోసియేషన్ ఉపసంఘం సూచన

న్యూఢిల్లీ ఏప్రిల్ 10: దేశంలో వివిధ క్రీడా కళాపాలను సమన్వయపరచి, పంపాలిస్తూ వుండేందుకు కేంద్ర క్రీడా సంఘాన్నొకదాని ఏర్పాటు చేయాలని భారతీయ ఒలింపిక్ అసోసియేషన్ నియమించిన ఉపసంఘం సూచించినట్లు తెలిసింది.

దేశంలో క్రీడా కళాపాలను వివిధంగా పూర్వ వ్యవస్థీకరణలో జరిపించి సూచనలు చేసేందుకు ఈ ఉపసంఘం నిరుడు నియోగింపబడింది దేశములో వివిధ క్రీడా కళాపాలు, వివిధ క్రీడా సంస్థలకు ప్రభుత్వాలిచ్చే గ్రాంట్లు, వాటి వినియోగం మొదలైన వాటిని గురించి వచ్చిన ఫిర్యాదులను పురస్కరించుకొని తా నియామకం జరిగింది ఉపసంఘ నివేదిక ఈ మాసారంభంలో సమర్పింపబడింది. ఒలింపిక్ అసోసియేషన్ కార్యాలయం దీని పై వచ్చే నెలలో చర్చ జరుపనున్నది ఈలోగా శాఖ సూచనల పరించి చర్చించేందు సంఘంవారు రేపు ఒ అ అధ్యక్షుడు పాటియాలా మహారాజును సంప్రదింపనున్నారు

ఉపసంఘం ఈ దినుక సూచనలు చేసినట్లు తెలిసింది దేశంలోని ఫుట్ బాల్ ఫెడరేషన్, ఫుట్ బాల్ అసోసియేషన్, క్రికెట్ కంట్రోల్ బోర్డు మొదలైన అన్ని కేంద్ర క్రీడా సంఘాలకి అనుబంధం కావాలి ప్రతి రాష్ట్రములోనూ అట్టి సంఘాలు ఏర్పరచాలి కేంద్ర, రాష్ట్ర సంఘాలు క్రీడా కళాపాలను సమన్వయ పరచడమే కాక, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలిచ్చే గ్రాంట్లను ఏకస్థంచేయాలి అరిత్య అభివృద్ధిలో అస్తవ్యస్తత లేకుండానూ ప్రభుత్వ గ్రాంట్లుకూడా ఇప్పటి వలె కాకుండా ఒక క్రమాన్నుసరించి వచ్చేటట్లున్నూ చూడవచ్చు

ఈ సూచనలను కనక ఒ అ. కాన్సిలు ఆమోదించి, సంఘం పెలకొల్పితే అప్పుడు వాటిని పరిగణించ వలసందిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరవచ్చు

ఉపసంఘంలో ఈ దినుకవారు సభ్యులుగా వున్నారు. మేజర్ జనరల్ దిలవ్సన్ డాక్టర్ కృష్ణప్రసాద్ అస్సాక్ హుస్సేన్, డి చోప్రా, మేజర్ లక్ష్మణసింగ్

విజయవాడ క్రికెట్

విజయవాడ, ఏప్రిలు 8 స్థానిక యునైటెడ్ క్రికెటు క్లబ్బుకు మచిలీపట్నం క్రికెటు క్లబ్బుకు మధ్య జరిగిన క్రికెటు పోటీలో విజయవాడజట్టు 78 పరుగులతో గెలిచింది.

పోర్టు విజయాలు విజయవాడ యునైటెడ్ క్రికెటుక్లబ్బు: 152 పరుగులు (కె వి వర్మబారాయణ 54, వంకట్ 33, కాధారమణ 20, సూర్యప్రకాశరావు 15 పరుగులు సంపాదించారు లక్ష్మీనరావు 58 పరుగుల నిమిత్తి 5 వికెట్లు, వరసింహారావు 34 పరుగుల నిమిత్తి 8 వికెట్లు సంపాదించారు)

మచిలీపట్నం క్రికెటు క్లబ్బు 74: (కె పాలుపిళ్ళ 19, మూర్తిరాజు 17 (అవుటు కాలేదు) పరుగులు సంపాదించారు జంధ్యాల శంకర్ 34 పరుగుల నిమిత్తి 5 వికెట్లు, రాధారమణ 8 పరుగుల నిమిత్తి 2 వికెటు, సత్యబారాయణ 11 పరుగుల నిమిత్తి 3 వికెట్లు సంపాదించారు) (స్వ వి)

రేడియో

సోమవారం ఏప్రిల్ 13 వ తేదీ

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వార్తలు, 7 15 మద్రాసు (బి) పలె, 7 30 మద్రాసు పలె 8 ఆంగ్లమున వార్తలు

మ॥ 1 మద్రాసు (బి) పలె, 1 30 మద్రాసు (ఎ) పలె, 1 50 తెలుగున వార్తలు 4 గానసుధ (రి)

సా॥ 5-30 కాకి రామకృష్ణారావు గారు, 5-50 ఘంటాశాల సుబ్రహ్మణ్యశాస్త్రి: వీణ, 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణం, 6 15 సంగీత శిక్షణ, 6 30 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 కాకి రామకృష్ణారావు (గాత్రం), 7 45 అతిపర్వత్ర వర్జయేత్ (మొక్కపాటి నరసింహశాస్త్రి - ప్రవచనం), 8 షేక్ ఆదంసాహెబ్ నాదస్వరం, 9 ఆంగ్లమున వార్తలు, 9 15 ఆంధ్ర దేశంలో నీ పరిణామ సంపదలు

మద్రాసు (ఎ)

ఉ॥ 7 పలిపుత్తాండు: బృందగానం 7 15 తమిళమున వార్తలు, 7 30 తేవారం: ఎమ్ ఎమ్ దండపాణి దేశికర్, 8 ఆంగ్లమున వార్తలు, 8 15 కలిరంగం (తమిళం)

మ॥ 12-30 పదమంగళం జి కృష్ణమూర్తి వేణువు, 1 మహిళామండలి (తమిళం) 1-30 గీతమంజరి (రి), 1 40 హిందీలో వార్తా 1-50 గీత మాలిక (రి) 3 తమిళమున వార్తలు, 3-10 మదరాసు (బి) పలె, 4 మదరాసు (బి) పలె, 4-30 పాశ్చాత్య సంగీతం (రి)

సా॥ 5 30 కమల విమల (జంట గాత్రములు) 6 ఆంగ్లమున వార్తా సూచక ప్రకటనలు, వాతావరణం (ఆంగం) 6 10 యస్ కాలచందర్ వీణ, 7 30 మదరాసు (బి) పలె, 7 45 భారతియార్ పాడల్ కళి; 8 తిరుపతిలో కవితాంశం సంగీతరూపకం (తమిళం) 8 30 అతడు తలక్ష్మీ కుమారిగోపాల్ (గాత్రం) 9 ఆంగ్లమున వార్తా 9 15 హిందీపాటలు, (తమిళం) 9 30 మదరాసు (బి) పలె; 9-30 మదరాసు (బి) పలె

మద్రాసు (బి)

ఉ 7 తెలుగున వార్తా 7 15 ఉదయగానం (రి) 7 30 మదరాసు (ఎ) పలె, మ 12 కార్మికుల కార్యక్రమం, 12 30 మదరాసు (ఎ) పలె, 1 గీతమాలిక (రి) 1-30 ఆంగ్లమున వార్తా 1 40 గానమంజరి (రి) 1-50 తెలుగున వార్తా 2 క్వార్టెట్ నిలయవిద్వాంసుడు, 2 10 తేదియూర్ అర్ నారాయణస్వామి, 4 పూర్వతీమహాదేవన్ (గాత్రం) 4 30 మదరాసు (ఎ) పలె

సా 5 30 మదరాసు (ఎ) పలె; 6-20 పాయంసంగీతం (తె) 6 30 గ్రామస్థుల కార్యక్రమం, మాడలోపుట (రూపకం) 7 తెలుగున వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7 30 జంత్ర పమ్మేళనం, 7 45 భరణకార్యంగళి (మలయాళ ప్రసంగం) 8 మద్రాసు (ఎ) పలె, 9 15 కరగినపిల (వాటిక) 9 ఎమ్ ఇ. త్యాగరాజ భాగవతార్ (గాత్రం)

హైదరాబాద్

ఉ॥ 7 తెలుగున వార్తలు, 7 15 పి భువనేశ్వరి (గాత్రం), 7 45 గీయాంజలి (రి), 8 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు, 8 30 భజన్ 8 40 ఖయాల్ జాఫర్ పురి 9 జహీద్ అలీ: దాద్రా, ఘజల్

మ॥ 12-30 గీత్ పంగ్రహ్ (రి) 12-50 మరాటీలో వార్తలు, మహిళాసమాజము, 1-30 గీతమంజరి (రి) 1 50 తెలుగున వార్తలు

సా॥ 5-30 కన్నడమున కార్యక్రమం 6 హాపక్ మహమ్మద్, కౌసూవాద్యము, 6-10 స్థానిక ప్రకటనలు 6 15 శ్రోతల ఉత్తరాలు, 6-20 టి పార్థసారథి వేణువు 6 45 గ్రామసీమ, 7 తెలుగున వార్తలు, 7 15 గ్రామసీమ 7 45 కన్నడమున వార్తలు, 8 ఉర్దూలో వార్తలు, 8 15 హిందీలో వార్తలు (సంగీతం), 8 30 క్వమర్ జహాన్ ఘజలే (రి), 8-40 ఖయాల్ 9 ఆంగ్లమున వార్తలు, 9-15 గీత్ (రి), 9-25 జహీద్ అలీ దాద్రా ఘజలే, 9-40 హాకీ మహమ్మద్: కవితా వాద్యము, 9 55 ఖయాల్

మదరాసు ధరలు

మదరాసు, ఏప్రిల్ 11:

బంగారు-వెండి పేటిమధ్యాహ్నం 1 గంటకు పవరము 1-8 ఎడ్డుర్దుబొస్సు సేల్సుటాక్సుతో పవరు రు. 58-12-0
పెట్టాబంగారు తులం రు. 69-4-0
మాస బంగారు రు 67 4 0
సీమవెండి తులం100 కి రెడి 157 8-0

వేరుశనగ:

(581 పౌ॥ 1-8 ఎక్సుబోస్టా కిడ్డంతులు మెషిన్ సేల్సుటాక్సుతో పవరు)

కొత్త పరకు రు. 185 186
తేరుశనగనూనె ఎక్సు పెల్లర్ టిలో8% (500పౌ) రెడి చిల్లరధర రు. 895-0-0
కొబ్బరినూనె (37½ పౌనులు గల) అంబుమార్కు రు. 88-8-9
ఎం ఎస్ బ్రాండ్ డబ్బా 88-8 9
కా బ్రాండ్ ,, రు. 88-4-9
టిలం లోటస్ స్పెషల్ బ్రాండ్ 67½ పౌ రు. 25-0-9

ఇనుము

500 పౌనులు గల బారుకు ఒకటికి తిరుపత్తూరు రు. 835-0-0

పంచదార

పాకీ
ఉయ్యూరు
కోట్పుట్ } రు 87 0-0
కీకాకరం
పిఠాపురం

హైద్రాబాద్ మార్కెట్ ధరలు

(సప్లయిదారు సుబ్బా అప్పయ్య గారి వెంకటేశం)

హైద్రాబాద్, ఏప్రిలు 11:

బంగారం తు 1-8	86 9 2
వెండి 100 తు.	157-11 5
పసుపుపల్లా	60 66-0-0
పెసలు	50-60-0-0
కందులు	89 0 0-48-8-0
మినుములు	56 62 0-0
లంకలు	45 0-0-47 0-0
ఉలవలు	27-12-0-28 0-0
కందిపప్పు పెద్దది	54 55-0-0
కందిపప్పు చిన్నది	48 8-0-50-0 0
పెసరపప్పు	80 82 0-0
వేరుశనగపప్పు	93 93 8-0
మినప పప్పు	88 89-0 0
ఆముదాలు

"విభజనలో ఆంధ్రులకు అన్యాయం జరుగకూడదు"

మద్రాసు ప్రభుత్వంలోని తెలుగు మంత్రుల తరపున డా॥ ఎం వి కృష్ణారావుగారి హామీ

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

విజయవాడ, ఏప్రిలు 10 "అక్టోబరు 1 నాటికి ఆంధ్ర రాష్ట్రం యేర్పడనున్నది అంతవరకు ప్రస్తుత మంత్రివర్గం వ్యవహరించవలసిందే ఆంధ్రరాష్ట్ర అవతరణ సందర్భంగా ఆస్తి అప్పుల పంపకం తదితర విషయాలలో ఆంధ్రుల హక్కులకు భంగం కలుగకుండా ఆంధ్రమంత్రులు వ్యవహరించగలరు ఆంధ్రులహక్కులను కాపాడలేక పోయిందోజున మా పదవులను వదలిపెట్టి బయటకు వచ్చెయ్యగలమని మద్రాసు మంత్రివర్గంలోని ఆంధ్రమంత్రులందరి తరపున, నా వ్యక్తిగతంగాను గూడ మీకు హామీ నిస్తున్నాను" అని మద్రాసు విద్యామంత్రి డా॥ మల్లవరపు వెంకట కృష్ణరావు గారు ఈ ఉదయం విజయవాడ గవర్నరుపేట మునిసిపలు స్కూలు ఆవరణలో జరిగిన బారసాలోత్సవానికి సమాధానంగా చెప్పారు

పురపాలక సంఘాధ్యక్షులు డాక్టరు తెన్నేటి చలపతిరావుగారు పౌరసన్మాన పత్రమును సమర్పిస్తూ, "భాగోళికముగాను, రాజకీయముగాను, ప్రయాణ సౌకర్యముల దృష్ట్యాను ఆంధ్రదేశమునకు కేంద్ర స్థానమైన విజయవాడ పట్టణమున కరదెంచిన అమాత్య శేఖరులకు స్వాగతి" మిచ్చారు. సన్మానపత్రములో యింకా యిలా పేర్కొన్నారు:

"ఈ విద్యార్థిదశలో అహింసాత్మక విప్లవపంథాన దేశస్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న మీరు విద్యాశాఖా మంత్రిగా పదవిస్వీకారం చేసినతరువాత విద్యాశాఖలో విప్లవాత్మక మార్పులు తెచ్చెదరని ఆశించాము బ్రిటిషువారి హయాంలో ప్రవేశపెట్టబడిన 'ద్వంద్వ విధానం' యీ నాటికీ విద్యాశాఖలో అమలులో నున్నది యిందులవల్ల ప్రజలనుండి పన్నులు వసూలుచేసినా, ప్రభుత్వ అనుమతిలేకుండా ఒక పాఠశాలనైనా నిర్మించుటకుగాని, కొనసాగించు ఉపాధ్యాయులను నియమించుటకుగాని పురపాలకసంఘాలకు వీలులేక చాలయిబ్బందిగా వున్నది ఎంతోకాలం ఉపాధ్యాయులు లేకుండా పాఠశాలలు నడుపవలసి వస్తున్నది

విజయవాడ పురపాలకసంఘము గత 19 సంవత్సరములనుండి నిర్బంధ ప్రాథమిక విద్యావిధానం అమలు జరుపుతున్నది ప్రస్తుతం 223 నుండి ఉపాధ్యాయులు కలిగిన 88 ప్రాథమిక పాఠశాలల్లో 6798 మంది విద్యార్థులు ఈ విద్యావిధానంవలన విద్య నేర్చుకుంటున్నప్పటికి పాంఖీక, ఆర్థిక కారణములచేత మరి 5000 మంది బాలబాలికలకు విద్య బోధించుటకు వీలుకలుగలేదు ఈ పాఠశాలలలో పాలకుడు రు 291780 లు ఖర్చు చేయబడుతున్నవి అందులో రు. 109 00 ప్రభుత్వగ్రాంటు వస్తున్నది అయినప్పటికి ఉపాధ్యాయులకు తృప్తికర మైన జీతములు నివ్వలేక పోవుచున్నాము

ఇతర హైస్కూళ్లకువలె మునిసిపల్ హైస్కూళ్లకు ప్రభుత్వ గ్రాంటులు లభించనందున ఈ పురపాలకసంఘమువారు నడుపుచున్న 8 ఉన్నతపాఠశాలలు, ఒక మిడిలు స్కూలు నిర్వహణకు పాలకుడు రు 86 వేలు వరకు వస్తున్నది ఈ పాఠశాలల నిర్వహణ ప్రభుత్వము తీసుకొనవలసిందిగా కోరుతున్నాము

'వాంచూ శిక్షార్థులు అమలు జరపాలి

పొట్టి శ్రీరాములుగారి ఆత్మత్యాగం కలవ యింతి త్వరలో ఆంధ్రరాష్ట్రం యేర్పాటు చేయబడుట వంతోషమే అయినప్పటికి వారి ఆశయములకు విరుద్ధంగా తెలంగాణం యేర్పడుట చాల శోచనీయం ఆంధ్ర శాసనసభ్యులందరు ఏక కంఠంతో వాంచూ సూచనలను అన్ని విషయములలోను అమలు జరుపవలసినదిగా భారత ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి, ఆత్మత్యాగమూర్తి కోరిన సౌకర్యమైన ఆంధ్రరాష్ట్రము త్వరితగతిలో ఏర్పడుటకు కేంద్ర ప్రభుత్వం విడిగా శాసనాన్ని ఆశిస్తున్నాము ఆత్మత్యాగమూర్తి ఆశయములచే సాధించి ఆంధ్రరాష్ట్రంలో గట్టి ప్రభుత్వము యేర్పాటు చేయుటకు మీరు కృషి చేయవలయును" అని సన్మాన పత్రంలో వారు పేర్కొన్నారు.

మంత్రిగారి సమాధానం

సన్మాన పత్రానికి సమాధానంగా మంత్రిగారు యిలా చెప్పారు

"మన విద్యావిధానంలో మార్పులు చాల అవసరం కాని మార్పులు మంత్రించి చేసినట్లుగా చేయటానికి వీలు లేదు ఏమార్పు తలపెట్టినా బాగా ఆలోచించి చెయ్యాలి లేకపోతే చాల విపరీత పరిణామాలకు దారితీయగలదు భారతి దేశానికి రాజకీయ స్వాతంత్ర్యం వచ్చిన తరువాత సెకండరీ విద్యావిధానంలో కొన్ని మార్పులు తలపెటబడినవి మన పంచవర్ష ప్రణాళికలో గూడ విద్యావిధానానికి ఎక్కువ ప్రాధాన్యం యివ్వబడింది గతంలో చేయబోయేమార్పుల ఫలితాలు చూడంటే త్రోత్తి మార్పులు తీసుకుంటు వసంపాధ్యాయులు మార్పులుచేసి "ఏ రోజుకారోజు ముక్క ఎంత పెరిగిందో కొలుచుకుంటూ మార్పులకు వీలులేదు' కొంత వ్యవధి కావాలి

మద్రాసు రాష్ట్రంలో పాల్గు భాషలున్నవి మూడు విశ్వవిద్యాలయములున్నవి దేశం భాషా ప్రయుక్తంగా విభజింపబడితే తప్ప, విద్యా విధానంలో విప్లవాత్మకమార్పులు చెయ్యటానికి వీలులేదు మూడవ ఆంధ్రరాష్ట్రంలో ఈ మార్పులు తీసుకురావటానికి తగినకృషి జరుపవలసిగలదని వారు ఆశించారు

ప్రభుత్వానికి, పురపాలక సంఘములకు ఏమీ కాలేదు రెండూ ప్రజల ప్రతినిధులే స్వాతంత్ర్యభారతదేశంలో పురపాలకసంఘాలు విద్యాశాఖాధికారులు ప్రకారంలో సంప్రతించుకొని అవసరములను గుర్తించి వ్యవహరించుకొనుట ఒక్కటే ఉత్తమమార్గం

భారతదేశంలో నిర్బంధ ప్రాథమిక విద్యా విధానం అమలు చేయటం ప్రధాన సమస్య వయస్సు వచ్చిన ప్రతి బాలబాలికకు విద్య అందజేయ్యాలి ప్రతి ఉపాధ్యాయునికి జీవనవృత్తి కల్గించాలి వస్తున్న ఆదాయం చాలతక్కువ పురపాలక సంఘాలనుండి తీసుకొని ఉన్నతి విద్యాలయాలను ప్రభుత్వం నడుపగల స్థితి లో లేదు కృష్ణాజిల్లాబోర్డువారికి అభ్యంతరం లేకపోతే ఈ విజయవాడ పురపాలక సంఘంవారి హైస్కూళ్లను వారు తీసుకొనవచ్చు -

ప్రస్తుతం సెకండరీ ఎడ్యుకేషన్ కమీషను విచారణలు జరిపి కొన్ని సూచనలు చేస్తుంది వారిని పరిశీలించి మార్పులు చేసుకొనవచ్చు ప్రాథమిక విద్య పరిణామ పుస్తకములలో వున్నప్పటికి కొన్ని పొరపాట్లు వున్నవి దీనిని కొంత కాలం పట్టవచ్చు ఈ విషయంలో ప్రజలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వం కలిసి కృషి చెయ్యాలి

పొట్టి శ్రీరాములుగారి ఆత్మార్పణ జరిగియుండకపూర్వం, భారతి ప్రభుత్వ నిర్ణయం వచ్చియుంటే బాగుండేది రాలేదు అందుకు విచారపడకతప్పదు

ప్రజాస్వామ్య పక్షాలపార్టీలు ఎన్నికల విధానమువిస్మరించి దగ్గరకువస్తున్న విషయం వంతోషించవలసిన విషయం ఏర్పడబోయే ఆంధ్రరాష్ట్రానికి యిది శుభసూచన కాంగ్రెసునుండి విడిపోయినవారు, అందరూ—ప్రకాశం లచ్చన్నగారలు మరల పంజీవ రెడ్డిగారితో ఒక వేదికమీద కలిసి సంప్రతింపులు జరుపుకొంటున్నారు నూతన ఆంధ్రరాష్ట్రానికి ఇది సభ ప్రదం

శాశ్వతరాజధానిని గూర్చి వాంచూసూచన ప్రభుత్వం ఆమోదించలేదు మిగతా చాల సూచనలను గూర్చి ప్రభుత్వం నిర్ణయించలేదు కొన్ని సూచనలలో మనకు చాల అన్యాయం జరుగుతోంది వాంచూ సూచించినదానికంటే ఎక్కువగా ఆస్తి అప్పుల పంపకంలో మనం అడగాలి ప్రజాస్వామిక పక్షాలన్నీ ఏకంగా కృషి చెయ్యాలి ఈ విషయంలో ప్రజాస్వామికపక్ష సభ్యులతో ఒక సంఘం నిర్ణయించమని శ్రీ సంజీవరెడ్డిగారు సౌహార్దానుకలుసుకొని అర్థించనున్నారు ఈ కోర్కె తప్పక మన్నింపబడగలదని ఆశిస్తున్నాను

మన న్యాయమైన హక్కులకు భంగం కలుగకుండా కేంద్రప్రభుత్వం రాజీమార్గం సూచిస్తే మనం ఆలోచిస్తాం మన హక్కులను పూర్తిగా సంరక్షించుకొనుటకు ప్రజాస్వామిక పక్షాలన్నీ కలిసి కృషి చెయ్యాలి ఏమీ అపోహలు లేకుండా కేంద్ర ప్రభుత్వంలో విశ్వాసం ఉంచాలని విజ్ఞప్తి చేస్తున్నాను"

శ్రీ కన్యకాపరమేశ్వరి బాలభటుల దళం 18 వ వార్షికోత్సవము బహుమతులు పంచుట మొదలైన కార్యక్రమము గౌ॥ శ్రీ కే వెంకటస్వామి నాయుడుగారి అధ్యక్షతనుయస్ కే పి డి బాలుర ఉన్నతి పాఠశాల ఆవరణలో రేపు 12 వ తేదీ ఉదయం 9-30 గం జరుగుతుంది

జాతీయవారోత్సవాలు

విజయవాడలో మురికివాడల అభివృద్ధికి కృషి

(స్వకీయ విలేఖరి)

విజయవాడ ఏప్రిల్ 10: మద్రాసు విద్యాశాఖా మాత్యులు శ్రీ మల్లవరపు వెంకటకృష్ణరావుగారు విజయవాడ ఇజరాయేలు పేటలో ఈ ఉదయం జాతీయవారము ప్రారంభించారు.

ఇజరాయేలు పేటలో జాతీయవార కార్యక్రమ భాగంగా మురికి గూడెముల పరిశుభ్రము చేయుట, గూడెములకు కావలసిన వసతులను కల్పించుట మొదలగునవి ప్రారంభింప బడినవి

డా॥ కృష్ణరావుగారు యీ సందర్భములో మాట్లాడుతూ పంచవర్ష ప్రణాళిక జయప్రదంగా అమలు జరుగుటకు ప్రజలు అధికారులు సంపూర్ణ సహకారం చేయాలని విజ్ఞప్తిచేశారు ప్రజలు ప్రభుత్వ ఉద్యోగస్థులు ఆ భేదము లేకుండా కృషి చేయాలని మూతివిఆంధ్రరాష్ట్రములో ఈ కార్యక్రమము పరిశీలింపబడక పోతే శ్రేయస్సుకు అందరూ సహకరించి కృషి చేయగలరని వారు ఆశించారు.

ఈ స్వచ్ఛంద కృషిలో పాల్గొంటున్న ప్రజలను, ప్రజాసంఘములను ప్రభుత్వ ఉద్యోగస్థులను మంత్రిగారు అభినందించారు ప్రభుత్వపరంగా హృదయపూర్వక సహకారం లభించగలదని వారు హామీనిచ్చారు.

విజయవాడ పురపాలక సంఘాధ్యక్షులు డా॥ తెన్నేటి చలపతిరావుగారు మాట్లాడుతూ పట్టణంలోని మురికి గూడెముల అభివృద్ధికి ప్రారంభింపబడిన ఈ కృషికి పురపాలకసంఘం తరపున సంపూర్ణ సహకారం చేయబడగలదని హామీనిచ్చారు యిదేవిధంగా పట్టణంలోని మిగిలిన మురికిగూడెముల అభివృద్ధికి గూడ పూనుకొనబడి గలదని వారు ఆశించారు

ఈనాటి కార్యక్రమంలో విద్యాశాఖా మంత్రి డా॥ మల్లవరపు వెంకటకృష్ణరావుగారితో బాటు కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ జి రామిరెడ్డి, జిల్లాబోర్డు అధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు, ఆంధ్రకాంగ్రెసు కార్మిక సంఘములు మరుపిళ్ళచిట్టి, విజయవాడ పురపాలక సంఘాధ్యక్షులు డా॥ తెన్నేటి చలపతిరావుగారు, పశ్చిమ కృష్ణాజిలా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ పేటబాయ్యగారు, అప్పిరెడ్డిగోఖ్ విజయవాడ ఎజీకే లక్చరర్ శ్రీయస్ రాఘవ, విజయవాడ పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీయం యి రెడ్డి, విజయవాడ పురపాలక సంఘ కమీషనరు శ్రీ వానుజేవక్, ఇంజనీర్లు శ్రీ వి, రామమూర్తి శ్రీ కే సుబ్బారావుగారలు, ఆరోగ్యశాఖాధికారి శ్రీ వి వికలయ్య, పబ్లిసిటీ శాఖకు చెందిన యింజనీర్లు శ్రీయుతులు టి భాస్కరరాయగ మహమ్మద్ హుస్సేన్, కబీర్ భాస్గారలు, తదితర ఉద్యోగులు, ప్రజాసంఘములు, వందలాది ఉత్సాహపూరిత స్వచ్ఛంద సేవకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

'మహారాష్ట్ర, కర్నాటకరాష్ట్రాలు ఏర్పడితేగాని హైదరాబాద్ విభజన ప్రసక్తి రాదు'

అసెంబ్లీలో అనధికార బిల్లుపై ముఖ్యమంత్రి రామకృష్ణరావుగారి స్పష్టీకరణ

కాంగ్రెసువాదుల లక్ష్యం నానాల్ నగర్ తీర్మానమేనని ప్రకటన

హైదరాబాదు, ఏప్రిల్ 10: హైదరాబాదును భాషలవారీగా విభజనచేసే విషయం మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాలు ఏర్పాటయ్యేదాకా రాదని ముఖ్యమంత్రిబూర్గుల రామకృష్ణరావుగారు ఇవాళ హైదరాబాదు శాసనసభలో ఉద్ఘాటించారు

హైదరాబాదును విభజించాలనీ, అందలి తెలుగు మాటాడే ప్రాంతాలనుఅవతరించనున్న ఆంధ్ర రాష్ట్రంలో చేర్చాలనీ పార్లమెంటులో ఒక బిలును ప్రవేశ పెట్టడానికి సిద్ధాన్ని చేయమంటూ రాష్ట్రపతిని కోరాలని శ్రీ వెంకట రామారావుగారు (పిడియఫ్) ప్రతిపాదించిన ఒక అనధికార తీర్మానంపై మాట్లాడే సందర్భంలో రావుగారి ప్రస్తావన చేశారు దేశం సురక్షితంగా భద్రంగా ఐక్యతతో వర్ధిల్లడమే పేటికి మన యెదుట ముఖ్యధ్యేయంగా ఉండాలని కూడ రామకృష్ణరావుగారన్నారు "భాషల ప్రాతిపదికపై రాష్ట్రాలను పునఃసంవిధానీకరించే విషయం నిస్సందేహంగా ముఖ్యమైందే కాని, దేశంయొక్క అభ్యుదయమూ ఐక్యతా అంతకన్న ముఖ్యమైనవి" అని అయన అన్నారు "దేశికులై, వాయకులై మనలను స్వాతంత్ర్యలక్ష్యానికి పడిపించిన మనవాయకులు ఈ భాషా రాష్ట్రాల దోరణిపట్ల దోహదమిస్తాడానికి ఇది తిగిన అదను కాదని అభిప్రాయపడారు వారి చిత్తశుద్ధిని గాని, దేశాభ్యుదయ విషయంలో వారికిగల బంధమును గాని మనం శంకించడానికి వీలులేదు భాషాసంస్థా విషయంలోని అన్ని అంశాలను సాకల్యంగా పరిశీలించి ఈ విషయమై తిగిన కైఖరిని కాంగ్రెసు వాళ్లే పనరు తీర్మానంలో విస్పష్టం చేసింది కాంగ్రెసు వాదులలో వ్యక్తిగతంగా ఎవరి అభిప్రాయం ఎట్లాగున్నా ఒక సంస్థగా కాంగ్రెసు అభిప్రాయం స్పష్టంగా తెలిపింది. కాంగ్రెసు వాదులందరూ దానికి విధిగా కట్టుబడి యుండాలి" అని కూడ అన్నారు.

పేటి శాసనసభలో ప్రతిపాదింపబడిన ఈ అనధికార తీర్మానాన్ని ముఖ్యమంత్రి ఆమోదయోగ్యం గానూ, అసాధ్య పతితంగానూ ఆశ్చర్యపోయారు ఉన్న అసలు చిక్కులనన్నిటినీ గమనించి తీర్మానాన్ని ఉపసంహరించుకోవలసిందిగా అయన ప్రతిపక్ష సభ్యులను కోరారు

ఈ తీర్మానం మరుసటిరోజు ఉద్దేశ్యం మంచిదికాదనీ, అరాజకమూ గందరగోళమూ కలిగించడమే కమ్యూనిస్టుల అభిమతమై యున్నదనీ హైదరాబాదులోని తెలుగు మాటాడే ప్రాంతాలను అవతరించనున్న ఆంధ్ర రాష్ట్రంలో తిరుగాలి కలిసి చేయమని కోరడంలో వారిపరమార్థమల్లా ఏదో ఒక విధంగా అధికారాన్ని ఆక్రమించుకోగోరడమే అయినట్లు కనబడుతున్నదనీ పాంఖిక సేవాశాఖ మంత్రి శంకర దేవుగారు చెప్పారు "కాంగ్రెసు కూడ భాషా రాష్ట్రాలను కోరుకున్నది అయితే, భేద మేమంటే అందులోని చిక్కులూ కపాలూ వారు గ్రహించారు బలిచక్కువారు బ్యాయిలు ఎరగకుండా మాట్లాడి చేస్తున్నారు" అని అయన అన్నారు

తీర్మానంపైన మాణిక్ చంద్ పహాడీ, గోపిడి గంగారెడ్డి శ్రీ హరి యస్ యల్ శాస్త్రి, అప్పాజీ రావు గవాయి, పి హెచ్ వెంకటరామారావుగారు కూడ మాటాడారు

ఈ తీర్మానంపైన రేపు వోటింగు పెడతారు

పాట కచ్చేరి

బీదవిద్యార్థుల సహాయార్థము కుంకపాడు పభి (రిజిస్టర్డు) మద్రాసువారిచే చదువు చెప్పింపబడుచున్న బీద విద్యార్థుల సహాయార్థము ఈనెల 12-వ తేదీ సా॥ 4 30 గంటలకు మద్రాసు మహాజన సభి హాలు నందు పాపా వెంకట్రామయ్య నగరాజక్ లప్పక్క వాద్యములతో శ్రీ జి యస్ బాలసుబ్రహ్మణ్యం గారి పాటకచ్చేరి జరుగును

కొరియాలో సత్వర యుద్ధ విరమణ

రాజకీయ సంఘంలో ఎర్నెస్ట్ గ్రాస్ హితవు

యునైటెడ్ నేషన్స్ ఏప్రిల్ 10 పాన్‌ముంజాలో సమాలోచనలు మరుసటి గాసాగుతున్నాయని, అందువల్ల త్వరలో వ్యాధిగ్రస్తులు, క్షతగాత్రులు అయిన ఖైదీల పరటా ప్రారంభం అవుతుందనడానికి తగిన కారణం కన్పిస్తున్నదని అమెరికా నేడు పనిమితి ఎదుట పరిచింది

ఈవిషయాన్ని పనిమితి ఎదుట పరుస్తూ అమెరికా ప్రతినిధి ఎర్నెస్టు గ్రాస్ ఇప్పుడు ఇచ్చట ఈ కొరియా విషయాన్ని సూర్చి చర్చ జరపడంవల్ల అద్భుత యుద్ధవిరమణ సాధనకు ఎంతమాత్రం దోహదకారి కాదని విశదం చేశారు

కొరియాలో వెంటనే యుద్ధం ఆగిపోవాలని వెంటనే యుద్ధవిరమణ సమాలోచనలు ప్రారంభించి కొనాలని పోలండు ఒక తీర్మానాన్ని రాజకీయ సంఘంలో ప్రవేశపెట్టింది ఈతీర్మానాన్ని సూర్చి ఇప్పుడు చర్చ అవసరం అని గ్రాస్ ఈసంఘానికి నివేదించారు

పోలండు ఈ తీర్మానంలో ఒక్క కొరియా విషయాన్ని సూర్చి గాక, అయుధాల తిగింపు అటం బాంబుల నిషేధం జెనీవాసమయ పత్రాన్నిఅమెరికా అంగీకరించాలనడం రష్యా రాజ్యాలమధ్య శాంతి సంధి మొదలగా గలవిషయాలనుసూర్చి కూడా ప్రసంగించింది దీన్ని సూర్చి నిన్న రష్యాప్రతినిధి నైకిన్ 3 గంటలపాటు దీర్ఘంగా ఉపన్యసించారు అమెరికా ప్రతినిధి ఈ ఉపన్యాసాన్ని విమర్శిస్తూ బాల్గు సంవత్సరాలనుంచి ఇదేపేటను వింటున్నామని, ఇందులో కొత్తి ఏమీ లేదని అన్నారు అంతేగాక కొరియాలో జరుగుతున్న సమాలోచనలు ఎంత ముందుకుపోయింది దృష్టిలో పెట్టుకొని విచారిస్తే ఈయన ఉపన్యాసం అందులు దోహదం ఇచ్చేదికాక అవరోధం కల్పించేదిగా వున్నదనిగూడా వ్యక్తం అవుతుంది అన్నారు

కొరియాలో వెంటనే యుద్ధాన్ని విరమించాలని గూడా ఈ తీర్మానం కోరుతున్నది యుద్ధఖైదీల సమస్య తేలితే తప్పగాని ఈ యుద్ధాన్ని ఆపడం అనే ప్రసక్తిరాదని గ్రాస్ అన్నారు. అదికాక, అది యుద్ధవిరమణ పంథిని సూర్చి సమాలోచనల సందర్భంలో తేలవలసిన విషయం అని గూడా అయన స్పష్టంచేశారు

తీర్మానంలోని తక్షణ అంశాలకు ఎర్నెస్ట్ గ్రాస్ ఇచ్చిన సమాధానాలు ఈ విధంగా వున్నాయి అటంబాంబుల ప్రయోగాన్ని సరుకులు లేకుండా నిషేధించమనడంలో అర్థం లేదు వాటినిసూర్చి తిగిన హామీలుగూడా వుండాలి అహామీలను అంతా గూర్చి విస్తారమైన విశ్వాసం కుదరాలి క్రిమి అస్త్రాల విషయంలో జెనీవాసమయ పత్రం ప్రస్తుత స్థితులకు అనుగుణంగా లేదు ఆ పత్రం క్రిమి ప్రయోగాన్ని నిషేధిస్తున్నదిగాని, వాటి ఉత్పత్తిని అవి అస్త్రాలుగా ఆయుధశాల ఆయుధ భాండాగారాల్లో వుండటాన్ని నిషేధించడం లేదు అందువల్ల ఆ పత్రాన్ని సరిగ్గా సవరించవలసిన అవసరం కనిపిస్తున్నది.

కొరియాలో పట్టుబడిన 13 మంది అమెరికన్లు

విడిపించడానికి రష్యా వాగ్దానం

వాషింగన్ ఏప్రిల్ 10: కొరియా యుద్ధం ఆరంభంలో ఉత్తర కొరియన్లు బందీలుగా పట్టుకొన్న 13 మంది అమెరికన్లను విడిపించడానికి సహాయంచేసానని రష్యా వాగ్దానం చేసిందని స్టేట్ శాఖ నేడు ప్రకటించింది

రాజ్యాంగం 31 సూత్రానికి సవరణ

రాజ్యపరిషత్తులో రెండు అనధికార బిల్లులు

న్యూఢిల్లీ ఏప్రిల్ 10 రాజ్య పరిషత్తులో ఈనేటి యిదరు అనధికార సభ్యులు రెండు బిలులను ప్రవేశపెట్టారు శ్రీ సత్యప్రియ బెనర్జీ(కమ్యూనిస్టు-పశ్చిమ బెంగాలు) రాజ్యాంగంలోని 31 వ సూత్రాన్ని ఈ క్రింది విధంగా సవరించాలని తమ బిల్లులో సూచించారు -

ఒకటి, ఏ వ్యక్తియొక్క ఆస్తికి భంగం రాకుండా రాజ్యాంగం కాపాడుతుంది. కానైతే ఆస్తియొక్క గరిష్ఠ పరిమితి దాని స్వభావం కాసుల తీవ్రత నిర్ణయించ బడుతుంది

రెండు, ప్రజాశ్రేయస్సు నిమిత్తం ప్రభుత్వం ఏ ఆస్తినైనా పరిహారం యివ్వకుండానే స్వాధీన పరచుకోవచ్చు ఈ స్వాధీన పరచుకోవటం కాసవాసుపారం జరుగుతుంది

మూడు పరిహారం యివ్వదగిన సందర్భాలు ఏవి, ఆయా సందర్భాలలో ఏరూపంగా ఎంతమేరకు పరిహారం యివ్వాలి అనేదిశాసనరీత్యా నిర్ణయించవలసి వుంటుంది రెండవబిల్లు శ్రీమతి రుక్మిణీదేవి అరండేల్ చేత ప్రతిపాదించబడింది మతం పేరిటగాని విశాదం నిమిత్తంగాని జరుగుతోంద జంతువధ చేయకూడదనీ ఈ శాసనాన్ని ఉల్లంఘించే వారికి 20 రూ జరిమానా, 6 నెలల శిక్ష విధించాలని, ఆ బిల్లులో సూచించబడింది

శ్రీ కన్యకాపరమేశ్వరి వసంతోత్సవం

శ్రీ కన్యకాపరమేశ్వరి వసంతోత్సవం సందర్భమున కొత్తపలచాలడిలో రేపు 13 వ తేదీ సా॥ రగం శ్రీ కోటా బత్యరంగయ్య శాస్త్రులు గారు తెలుగులో వాదవి పట్టాభిషేకం విశూపాతుల యువరాజ్యాభిషేకం సూర్చి పురాణ ఉపన్యాసము జరుపుతారు

బర్మాసరిహద్దున భారతీయునివధ

జాతీయ చైనా గెరిల్లాల దుండగాలు

న్యూఢిల్లీ ఏప్రిల్ 10 'బర్మాలో సరిహద్దు ఎట్లాగైన మూసేవ్వడ్డ జాతీయ చైనా గెరిల్లాలు ఒక భారతీయుణి చంపివేశారు మరొక భారతీయుణ్ణి గాయపరిచారు ఇంకా కొంతమంది భారతీయ పర్యటకులను దోచారు అని విదేశాంగశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఏ కే చాందా నేడు పార్లమెంటులో సభలో ప్రకటించారు.

ఈ విషయం విచారణలో వున్నదని, రంగూనులోని భారతి రాయబారి బర్మా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడని ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ చాందా గారు తెలిపారు.

అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ ప్రధాని ఈ క్రింది విధంగా చెప్పారు బర్మా ప్రభుత్వానికి శత్రువులైన జాతి ఈ పని ఘటనకు కారణభూతులైనారు బర్మీస్ ప్రభుత్వము ఒకప్రతిగుసుబాటుదారులు మాత్రమే గాక సరిహద్దున వున్న కొండలోయలతో సూడా పోరాడాల్సివున్నది రంగూనులోని భారతి ఏజంటు ఈవిషయాన్ని సూర్చి విచారించడానికి సరిహద్దు ప్రాంతానికి ఖుద్దుగా బయల్దేరి ఈవిషయాన్ని సూర్చి భారతీయ రాయబారివర్గంవారు బర్మీస్ ప్రభుత్వంతో చర్చలుసూడా జరిపారు తమ చేయగలిగిన సహాయం చేయాలని బర్మీస్ ప్రభుత్వం కోరుతున్నది.

చిత్తూరుకు మంచినీటి సప్లయి

తాత్కాలిక ఏర్పాటుకు మున్సిపాలిటీ తీర్మానం

చిత్తూరు, ఏప్రిల్ 10 ఈ పట్టణ ప్రజలకు మంచినీళ్ళు సప్లయి చేసేందుకుగాను పట్టణ శివారవరకు వేయబడిన మంచినీటి సప్లయి గొట్టాలు నుంచి పట్టణంలోని ముఖ్య భాగాలకు తాత్కాలిక పంపులద్వారా ఈ నేపథ్యలో కొంత నీటిని సప్లయి చెయ్యాలని స్థానిక పురపాలక సంఘం వారు నిన్నటి సమావేశంలో తీర్మానించారు.

ఈ సాధారణ సమావేశానికి చైర్మన్ శ్రీ మతి ఆర్ రత్నమామయ్యగారు అధ్యక్షత వహించారు కౌన్సిలర్ జి కే స్వామిగారు పంపిన ప్రశ్నలు వాటికి కమీషనరుగారి సమాధానాలు సమావేశం ప్రారంభంలో చదువ బడినవి

ఆ తరువాత తిరువాన్మూరులో జరుగనున్న పయోజన విద్యా మహాసభకు ఈ పురపాలక సంఘం తరపున ప్రతినిధిని పంపించే తీర్మానం చర్చకు రాగా శ్రీ యుతులు జి కే స్వామి, విజయసింహా రెడ్డిగార్ల పేర్లు ప్రతిపాదించ బడినవి. తీర్మానం మీద వోటింగ్ జరిగింది స్వామిగారికి 11 వోట్లు, విజయసింహా రెడ్డిగారికి 13 వోట్లురాగా విజయసింహా రెడ్డిగారిని ఆ సమావేశానికి ఈ పురపాలక సంఘం ప్రతినిధిగా పంపించాలని తీర్మానించారు

అలంపూర్ గద్వాల్ ఉపఎన్నికలో హైదరాబాద్ కాంగ్రెసుకు విజయం

ఇద్దరు ఫ్రంట్ అభ్యర్థుల ఘోర పరాజయం

సికిందరాబాదు ఏప్రిల్ 11 గద్వాల్- అలంపూరు జంట నియోజకవర్గం నుంచి హైదరాబాదు శాసనసభకు జరిగిన ఉప ఎన్నికలో జనరల్- రిజర్వుడుస్థానాలు రెండూ తిరిగి కాంగ్రెసుకే లభించాయి ఈ ఉప ఎన్నిక ఫలితాలు నేటిఉదయం ప్రకటింపబడినవి పీఎల్స్ డెమోక్రాటిక్ ఫ్రంటు అభ్యర్థులు ఓడిపోయారు

వెనుకటి జనరల్ ఎన్నికలలో కూడ ఈ స్థానాలు రెండూ కాంగ్రెసుకే లభించాయి కాని ఒకానొక ఎన్నికల అర్జీనూలంగా ఆ ఎన్నిక రద్దయి ఈ ఉపఎన్నిక జరగవలసి వచ్చింది

దీనితో హైదరాబాదు శాసనసభ కాంగ్రెసుకు ఇంతవరకు ఉండిన మెజారిటీ (11) ఇప్పుడు 13 కు పెరిగింది నేటి పార్టీ స్థితి యిది కాంగ్రెసు 94 (స్పీకరుతో సహా) పీ డబ్ల్యు డి మోక్రటిక్ ఫ్రంటు 42 యునైటెడ్ పీపిల్సుపార్టీ 2 కి నిమ్మజాతుల సమాఖ్య 5, స్వతంత్రులు, ఇతరులు 6 మొత్తస్థానాలు 175.

వోటింగు ఫలితాలిలా

మొత్తం వోట్లు	102 689
పోలైనవోట్లు	77 646
రద్దయినవి	8 15

జనరల్ స్థానం:

పి ఎల్లారెడ్డిగారు (కాంగ్రెసు)	19,582
విజయ మోహన రెడ్డిగారు (ఫ్రంట్)	12,471

రిజర్వు స్థానం

వెంకన్నగారు (కాంగ్రెసు)	17,270
రాజయ్యగారు (ఫ్రంట్)	15 858
శ్రీ పెద్దగారు (స్వతంత్ర)	4 869

కాంగ్రెసు అభ్యర్థులిద్దరూ గలిచారు, స్వతంత్ర అభ్యర్థికి ధరావత్తుకూడ పోయింది

ఉదయగిరితాలూకాలో గ్రామపరిసితులు

మంత్రులకు శాసన సభ్యుని విజ్ఞప్తి

మదనపల్లి, ఏప్రిల్ 11 నెల్లూరు జిల్లా ఉదయగిరి తాలూకాలో క్షామం తీవ్రంగ వున్నందున అడవులలో ఉచితముగ పశువులను మేపుకొనుటకు అవకాశం ఇవ్వవలసిందిగా గ్రామపంచాయితీలను జనాభాసుబట్టి గ్రామకంటంక్రింద కొంతవిడిచిపెట్టి రిజర్వుఫారెస్టుగ నిర్ణయించాలని శ్రీ కే రామయ్యచౌదరి యం యల్ ఎ తేదీన పబ్లిక్‌వర్కు ఎ అడవుల మంత్రులను కలుసుకొని విజ్ఞప్తి చేశారు

పంటలు పోయిన ప్రాంతాలకు శిస్తు మినహాయించి ఇవ్వవలసిన బకాయిలను రద్దుచేసే వ్యవహారాయ ఋణములు వసూలును వాయిదా వేయాలనీ అవసరమైనచోట గంజికేంద్రాలను ఏర్పాటుచేయాలని కోరారు

తాలూకాలలోని వివిధప్రదేశాలకు ఇరిగేషనవసరములను, చెరువుల మరమ్మతులను ప్రారంభించి వెంటనే గంధంవారిపాలెం స్వామి(సీతారాంపురం) వెంకటేశ్వర (జువ్వ) నెల్లూరు వెంటనే మరమ్మతులు చేయించాలని కూడ చెప్పారు

గురజాల సెకండరీ ట్రెయినింగు స్కూలు

ద్వితీయ వార్షికోత్సవం

గురజాల ఏప్రిల్ 7: స్థానిక గాంధీజీ సెకండరీ గ్రేడ్ ట్రెయినింగు స్కూలు ద్వితీయవార్షికోత్సవం పందర్భంలో యీనెల 8 వ తేదీ ఉదయం బహుమతి ప్రదానాదులు జాతీయ జాతీకాగోహణోత్సవం జరిపారు భీమబండి వెంకటప్పారావుగారు వస్తువు ప్రదర్శనానికి ప్రారంభోత్సవం జరిపారు ఆపాటి సాయంకాలం జె వెంకటేశ్వరచౌదరిగారి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో విద్యార్థులు-రాజకీయాలు అనే విషయం గురించి దీనుగు చంద్రశేఖరరావుగారు

గంటల పంచాంగం

శ్రీ విజయ సం॥ చైత్ర బ॥ త్రయోదశి
1953 సం॥ ఏప్రిల్ 12 ఆదివారం
అ॥ త్రయోదశి ప 8 27 చతు తె 5-1
పూ॥ భా॥ ఉ 6 13 ఉ॥ భా॥ రా॥ 8 35 వర్జ్యం
ప 2 46 ల 4 12 ప
అమా॥ ఏ॥ ఏప్రిల్ 13 సోమవారం
పో॥ అమా॥ రా॥ 1-40 కేవ వా॥ 1-2 వర్జ్యం
ప 2 19 ల 3-44 ప

ఆంధ్రపత్రిక

ఒకుటేయని యొసరించిన కవనము
ఉపమేయము తన మనంబున కగు ఆ
పొరులకు కవిసేయుకవికి కరాయజము
కరవదర్మవదరుం కెల్గన్ (మహాకవిజయము)

శ్రీ విజయ సం॥ చైత్ర బ॥ త్రయోదశి
ఆదివారం

లంచగొండితనం, అవినీతి, నిర్మూలన

అవినీతి, లంచగొండితనం దేశంలో ప్రబలంగా వున్నవి ఈ సత్యాన్ని అందరూ, కేంద్రప్రభుత్వ హోం శాఖ మంత్రి డాక్టరు కట్జూ సహా, అంగీకరించారు నేటి ప్రభుత్వాన్ని, నేటి సమాజాన్ని కుంగదీస్తున్న ఈ రెండు 'జబ్బులను' నిర్మూలించడానికి ప్రభుత్వం దర్యాప్తులు తీసుకుంటూనే వుంది అవినీతిపరులు, లంచగొండులు అని నిర్ధారణ అయిన ఉద్యోగులపై కఠిన చర్యలను కూడా ప్రభుత్వం తీసుకుంటూవున్నది అయితే ఉద్యోగులలో లంచగొండులు అవినీతిపరులు ఎవరో తెలుసుకునేందుకు వారి నేరాలను ఋజువుచేసేందుకు ప్రస్తుత శాసనాలు, విచారణ పద్ధతులు తృప్తికరంగా లేవని అధికారవర్గాలు, అనధికారవర్గాలు కూడా అంగీకరించినవి దేశంలో పరిపాలనా విధానాన్ని సమగ్రంగా విచారించిన శ్రీ గోర్వాలా కూడా అనేకమంది అవినీతిపరులైన ఉద్యోగులు బయటపడక పోవడానికి కారణం ఈ నేరాలను తెలుసుకునేందుకు ప్రస్తుతవు ఏర్పాట్లు బాగా లేకపోవడమే నన్నారు మొన్న ప్రజా సభలో సర్దార్ హుకుంసింగ్ తీర్మానంపై జరిగిన చర్చకు సమాధానమిచ్చిన హోం శాఖామంత్రి డాక్టర్ కట్జూ ఈ స్థితిని అంగీకరించలేదు అవినీతిని, లంచగొండితనాన్ని నిర్మూలించడానికి ప్రభుత్వం చేయవలసినదంతా చేస్తున్నదని డాక్టర్ కిట్జూ అన్నారు

ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తనకు సంబంధించి కొత్త నిబంధనలను తయారు చేస్తున్నామని, అవి సిద్ధంకాగానే పార్లమెంటుకు సమర్పింపగలమని, సర్దార్ హుకుంసింగ్ సూచించిన పద్ధతిని సలహా యాజ్ఞేవేల ప్రభుత్వోద్యోగుల గురించి విచారణ జరిపి, చడంసాధ్యంగాదని హోంమంత్రి సమాధానమిచ్చారు ప్రభుత్వోద్యోగులు ప్రస్తుత నిబంధనల ప్రకారం తమ స్థిరాస్తి సంబంధించిన వివరాలను ప్రభుత్వానికి తెలుపుతూ ఉండాలి కొత్తనిబంధనల ప్రకారం స్థిరాస్తినే గాక రెండువందల రూపాయిలవిలువకు మించిన పరాస్థి వివరాలను కూడా తెలువవలసియుండును వీటివల్ల లంచగొండితనం పూర్తిగా నిర్మూలనమౌతుందనే ఆశ మాకు లేదు ఈ రెండు నిబంధనలకూ అందని విధంగా ఆస్తిని సమకూర్చుకోవడానికి అధికారులు ప్రయత్నింపవచ్చును నియమ నిబంధనలవల్ల మాత్రమే అవినీతి, లంచగొండితనం నిర్మూలనంగాదు, శ్రీ గోర్వాలా హెచ్చరించినట్లు సమాజంలోనే నైతిక పునరుజ్జీవనం జరగాలి నైతిక ప్రమాణాలు పూర్తిగా పడిపోయినవి నీతి నిజాయితీ అన్నవి ప్రసంగాల్లోనే కాని ప్రవర్తనలలో కన్పించడం లేదు దేశవ్యాప్తంగా నైతిక పునరుద్ధరణకు మహోద్యమాన్ని నిర్వహించాలి

అవినీతి, లంచగొండితనం అధికార వర్గాల్లో ఎంత వున్నదో, అనధికారవర్గాల్లోనూ అంతే వున్నది. ప్రజాస్వామిక దేశాల్లో ఎంత వున్నదో నియంతృత్వ దేశాల్లోనూ అంతేవున్నది వెనుకబడిన దేశాలకు మాత్రమే ఇవి పరిమితమై లేవు కొన్ని సందర్భాల్లో ఇవి వ్యాపార పరిధిలో కూడా సాగుతున్నది

వీటిని నిర్మూలించడం ప్రభుత్వంవల్లనే సాధ్యంగాదు ప్రజలు ప్రభుత్వంతో సహకరించినంత మాత్రాన ఇది సాగదు 'యథారాజా తథా ప్రజా' అన్నట్లు పాలకులలో 'అవినీతి' ఎంత తక్కువ మోతాదులో వున్నప్పటికి అది ప్రజాసామాన్యంవరకూ, అంటువ్యాధిలాగావ్యాపిస్తూనే వుంటుంది ప్రజా ప్రతినిధులలోనేమి అధికారవర్గాలలోనేమి అవినీతి కంట్రోల్సు అన్ని స్థాయిలకు వ్యాపించింది కంట్రోల్సు క్రమంగా తగ్గినా అవినీతిమాత్రం నిలిచివుంటాయి నట్లు కన్పిస్తుంది పాలకులు, ప్రజలకు ఆదర్శప్రాయులుగ వ్యవహరించలేనంతకాలం కేవలం అధికారులలో ప్రబలిన అవినీతిని నిర్మూలించడానికి ఎన్ని శాసనాలు చేసినా ప్రయోజనం వుండదు కేవలం ప్రతి పనికి అధికారులు ప్రతిఫలాన్ని అపేక్షిస్తుంటేనే, అవినీతి గాదు ఆశ్రిత, బంధు పక్షపాతంకూడ అవినీతే పార్లమెంట్ చేసే శాసనాలుగాకి, నైతిక, ధర్మస్మృతే ఈ అవినీతిని దుర్నడతను నిర్మూలించగలవు కనుక ప్రజాప్రతినిధులు కేవలం శాసనాలు చేయడంతో తృప్తిచెందక సమాజనైతిక పునరుద్ధరణకు కృషి చేయాలి

మద్రాసులో తెలుగు పిల్లల విద్యా సౌకర్యం

ఆంధ్ర భాషాభిమానులకు ఒక మనవి

మదరాసు ఏప్రిల్ 11 ఆంధ్ర భాషా సేవాసంఘ కార్యదర్శిని శ్రీ కాతి సుంపర్తి మహాలక్ష్మమ్మగారు (నెం 3/65 ఏ పిడారియర్ గుడిపేటి వారిటవును) ఇట్లా వ్రాసువ్నారు

తిరువళిక్కేణి ప్రాంతములోని ప్రైమరీ పాఠశాలలలో రాబోవు జూన్ మాసమునుండి తెలుగు బ్లలు చదువుకొనుటకుగల అవకాశములను తీసివేసెదరనియును మదరాసు నగరములోని యితర ప్రాంతములలోని వసించు ఆంధ్రబిడ్డలకుకూడ యిట్టి పరిస్థితులు సంభవించు నేమోయని ఆంధ్రులు ఆందోళపడుచున్నారని యిటీవల తెనుగు పత్రికలలో ప్రకటింపబడినది మదరాసు నగరమున నివసించు ఆంధ్రులు తమ బ్లలకు కావలసిన సౌకర్యములను ఏర్పాటు చేయుటకు మేము సిద్ధముగా ఉన్నాము ఏయే ప్రాంతముల లో పాఠశాలలు లేవో మా సంఘమునకు వెంటనే తెలియజేస్తే మేము ఆ విద్యాశాఖాధికారుల అనుమతిపొంది జూన్ నెలలో తెలుగు పిల్లలకు కావలసిన పాఠశాలలను పాపించెదము ఆంధ్రుల ఆంధ్ర భాషాభిమానులు ఉచిత కట్టడములను తాత్కాలికముగగాని శాశ్వతముగగాని ఒసంగి పాఠశాలలకు కావలసిన పరికరములు ఉపకరణములు వస్తు రూపకముగగాని ధనరూపకముగగాని సహాయ్యమొసంగి మా ఉద్యమమును ప్రోత్సహింపగోరెదము.

పరిశ్రమల వృద్ధికి సమగ్ర చట్టం

ప్రజాసభలో శ్రీ కృష్ణమాచారి ప్రతిపాదన

న్యూఢిల్లీ ఏప్రిల్ 10 పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి క్రమపరచడానికి సంబంధించిన చట్టమును అమలు చేయడంలో కనబడిన యిబ్బందులను తొలగించ ఉద్దేశిస్తున్న ఒక బిల్లును వాణిజ్య పరిశ్రమల శాఖమంత్రి శ్రీ టి టి కృష్ణమాచారిగారు నేడు ప్రజా సభలో ప్రతిపాదించారు

ఇట్టి ఉద్దేశ్యంతోనే పార్లమెంటు గత సమావేశంలో ప్రతిపాదించిన బిలును ఆయన ఉపసంహరించుకొన్నారు కొత్తబిలు విశాల తరమైనదనీ ఇదివరకు ప్రతిపాదించిన బిల్లులోని సవరణలు మాత్రమేగాక కొత్త సవరణలు గూడా దీనిలో వున్నాయని ఆచారిగారు అన్నారు

పరిశ్రమల రిజిస్ట్రేషను

పారిశ్రామిక సంస్థల రిజిస్ట్రేషను కాలాన్ని ఈ బిల్లు పొడిగిస్తున్నది పరిశ్రమల చట్టంలో యిట్టి రిజిస్ట్రేషనుకు అరుమూసాల మాత్రమే గడువు యిచ్చారు గెజెట్లు ప్రకటన ద్వారా రిజిస్ట్రేషన్ కాలమును నిర్ణయించే అధికారాన్ని ఈ బిల్లులోని సవరణ కేంద్ర ప్రభుత్వానికి యిస్తున్నది

ఏ పారిశ్రామిక సంస్థ రిజిస్ట్రేషను సైనా రద్దుచేసే అధికారం గూడా ఈ బిల్లు ప్రభుత్వానికి యిస్తున్నది

లైసెన్సులు

చట్టమునను సరించి లైసెన్సులను రద్దుచేసే అధికారం ప్రభుత్వానికి వున్నా రిజిస్ట్రేషన్లను రద్దు చేసే అధికారం లేదు

లైసెన్సులు యివ్వడానికి సంబంధించిన పరతులు ఈ క్రిందఉదహరించిన పారిశ్రామిక సంస్థలకు విస్తరించబడుతున్నవి (1) రిజిస్టరు చేసుకోవలసినప్పటికి ఇచ్చిన గడువులోపుగా రిజిస్టరు చేసుకొనని సంస్థలు (2) చట్టప్రారంభి సమయమున రిజిస్టరు చేసుకోవలసినవి కానప్పటికి చట్టంలోని నిర్వచనాల మూలకంగా తరువాత రిజిస్టరు చేసుకోవలసి వున్న సంస్థలు (3) తమస్థానమును మార్చుకోదలుస్తున్న సంస్థలు (4) అనుసూచీలు పరిశ్రమలోగాని మరొక షెడ్యూల్డు పరిశ్రమలోగాని క్రొత్త రకపు వస్తువులను తయారుచేయ దలుస్తున్న సంస్థలు

పరిశ్రమల కంట్రోలు మేనేజిమెంటు

కొన్నిసందర్భాల్లో ఒకానొక పారిశ్రామిక సంస్థ కంట్రోలును మేనేజ్ మెంటును స్వీకరించే అధికారం కేంద్రానికిచ్చే క్రొత్తఅధ్యాయం బిల్లులో చేర్చడమైంది ఇలాస్వీకరించడంలో యిప్పుడుకలుగుతున్న కష్టాలను బిల్లు తొలగిస్తున్నది ప్రభుత్వంవారు జారీచేసిన ఉత్తరువులను అనుసరించక పోయిన సంస్థల మేనేజిమెంటును పరిశ్రమకు ప్రజాక్షేమమునకు భంగకరంగా నిర్వహించబడుతున్నట్లు విచారణవల్ల తేలినసంస్థల మేనేజిమెంటును ప్రభుత్వం స్వీకరించవచ్చును

ఒకానొకసంస్థ మేనేజిమెంటును ప్రభుత్వం స్వీకరిస్తున్నట్లు ఉత్తరువు జరగ్గానే ఆ ఉత్తరువుకు పూర్వము కంపెనీని నిర్వహిస్తున్నవారందరు, మేనేజర్లు, డైరెక్టరులు మున్నగువారు తమ ఉద్యోగాలను వదిలివేసినట్లు ఎంచబడుతుంది ఒకానొక పారిశ్రామిక సంస్థ మేనేజింగ్ ఏజంటుతో గాని, డైరెక్టరుతో గాని చేసుకొన్న ఒప్పందం రద్దయినట్లు భావించబడుతుంది ప్రభుత్వం వారు నియమించే మేనేజింగ్ ఏజంటు ఇండియన్ కంపెనీస్ ఆక్టు ననుసరించి నియమించబడిన క్రమమైన ఏజంటు అవుతాడు కేంద్ర ప్రభుత్వంగీకారం లేనది ఆతడ్డి ఉద్యోగము నుండి తొలగించరాదు

కంపెనీ నిర్వహణకు ప్రభుత్వం నియమించే వ్యక్తులుగాని, సంస్థలుగాని ఆ కంపెనీ ఆస్తులన్నిటిని వశపరచుకుంటారు ఇండియన్ కంపెనీస్ ఆక్టు ననుసరించి క్రమంగా నియమించబడిన డైరెక్టర్లు అవుతారు

సరుకుల పంపకం ధరల కంట్రోలు

పెడ్యూల్డు పరిశ్రమలలో ఉత్పత్తి అయ్యే సరుకుల పంపకమును, ధరను కంట్రోలు చేసే అధికారం ప్రభుత్వానికి యిచ్చే మరొక క్రొత్త అధ్యాయం గూడా ఈ బిల్లులోవున్నది పరిశ్రమల చట్టంలోని నాలవ షెడ్యూలు వదిలివేయ బిల్లు సంకల్పిస్తున్నది ఈ షెడ్యూలు అనుసరించి ఒక లక్ష రూపాయల పెట్టుబడికి మించని పారిశ్రామిక సంస్థలకు చట్టం వర్తించదు చట్టంలో నియితర షెడ్యూలులను వర్తింప జేయడం కష్టమవుతుందనే కారణమువలన, పెట్టుబడి పెట్టిన ద్రవ్యాన్ని సరిగా నిర్వచించడం కనమనే కారణంవల్లనూ ఈ షెడ్యూలు వదిలి వేయ దలుస్తున్నారు వినప్పటికీ, ఏ పారిశ్రామిక సంస్థనైనా ఏ షెడ్యూల్డు పరిశ్రమలనైనా మినహాయించే అధికారాన్ని బిల్లు ప్రభుత్వానికి యిస్తున్నది

మదరాసు కళలు వృత్తుల ఉపాధ్యాయుల సంఘం

పైసంఘం ద్వితీయ వార్షికోత్సవం రేపు 12 వ తేదీ మధ్యాహ్న 2 30 గం పుతుసుపాక్కంలోని యం. సి

ఒరిస్సా కాంగ్రెస్ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానానికి నోటీసు

ప్రతిపక్ష నాయకుడు ఇచ్చినట్లు సూచన

కటక్ రాజకీయవర్గాలలో ఆశ్చర్యం

కటక్ ఏప్రిల్ 10 ఒరిస్సా కాంగ్రెసు మంత్రివర్గంపట్ల అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించడానికి రాష్ట్రశాసనసభ ప్రతిపక్షనాయకుడు శ్రీ కుంధాకర్ సుపాకర్ నోటీసు ఇచ్చినట్లు లాబీవర్గాలలో తెలుస్తున్నది ఈ తీర్మానంలో మంత్రివర్గంపై ఏ విధమైన ప్రత్యేక ఆరోపణ పేర్కొనబడలేదట

బడ్జెట్ సమావేశం పూర్తికావస్తున్నది యీ దశలో యీ తీర్మానపు నోటీసు ఇవ్వడం ఇక్కడి రాజకీయ వర్గాలలో ఆశ్చర్యం కలిగించింది పైగా బడ్జెట్ డిమాండ్లమీద క్రిందటి నెలలో వోటింగు జరిగినప్పుడు ఏ విధమైన స్వరభేదమూ కలగలేదు

ప్రతిపక్షపార్టీలు, గ్రూపులు అన్నీ కలిసినా ఇంతవరకు వారు ఆ విధంగా కలిసినట్లు గాని కనిపించడంలేదు - కాంగ్రెసు మంత్రివర్గానికి నిరపాయకరమైన మెజారిటీ వున్నది

శాసనసభలోని మొత్తం 140 స్థానాలలో ఎనిమిది ప్రస్తుతం ఖాళీగా వున్నవి వీటిలో మేడు స్థానాలకు సక్రమంగా ఎన్నికలు జరగలేదని ఎన్నికల వ్యాయస్థానం నిర్ణయించడం వల్ల అవి ఖాళీగానున్నవి గణతంత్ర పరిషత్తుకు చెందిన ఒక సభ్యుడు రాజీనామా చేశాడు మరో యిద్దరు స్వతంత్ర సభ్యులు పదిమంది కమ్యూనిస్టులు జనసంఘానికి రెండు, ఫార్వర్డు బ్లాక్ పార్టీకి ఒకపానం ఏపార్టీకి చెందని స్వతంత్ర సభ్యుడు ఒకడు

ఈ తీర్మానపు నోటీసు యివ్వకముందు ప్రతిపక్షనాయకుడు కమ్యూనిస్టు పార్టి విడా మిగతా ప్రతిపక్షనాయకులతో ఆరగంటసేపు సమావేశం జరిపారు (స్వతంత్ర) డాక్టరు పి పరిణ (ప్రజాసోషలిస్టు) నిశామని ఖుంటియా పండితి నీలకాంతిదాస్, పండితి గోదావరేశి మిత్రాగారలు ఆ సమావేశంలో పాలొన్నారు ప్రస్తుత మంత్రివర్గాన్ని అధికారం నుంచి తొలగించడానికి కావలసిన మెజారిటి బలం ప్రతిపక్షం వారికిలేదు

ప్రస్తుతపు చేర్పాటనుబట్టి కాపన సమావేశం రెంటతో గాని లేదా వచ్చే మంగళవారంతో గానీ పరిసమాప్తం కావలసియున్నది కనక యిటువంటి విశ్వాసరాహిత్య తీర్మానాల చర్చకు కావలసిన పదిహేను రోజుల వ్యవధి ఈ తీర్మానపు నోటీసుకు లభించదు అయితే శాసనసభ స్పీకరు ఈ అభ్యంతరం తొలగించి అధికారిక తీర్మానాల చర్చ అనంతరం ఈ తీర్మానంమీద చర్చ జరిగేలా జాగ్రత్త పడియేయగలన్నారా అనే విషయం యింకా తెలియడంలేదు స్పీకరు ఒక వేళ అటువంటి ఏర్పాటు చేసినటయితే శాసనసభకు యితరుల యెన్నికయిన గణతంత్ర పరిషత్తు సభ్యులు ప్రమాణం కాకపోవడం వల్ల వారికి ఓటరుగా పాల్గొనే అవకాశం లభిస్తుంది అప్పుడు గణతంత్ర పరిషత్తుబలం 29 వరకు పెరగగలదు (స్వ వి)

ఓఖా రేవు అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ ఋణం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 ఓఖారేవు అభివృద్ధికిగాను బొంబాయి ప్రభుత్వానికి రూ 50/ లక్షలు అప్పుఇవ్వడానికి ప్రభుత్వం నిశ్చయించినదని రవాణాశాఖ ఉపమంత్రి నేడు ప్రజాసభలో తెలియ జేశారు దీనిపైవడ్డీ 4½% ట. ఇతర రాష్ట్రాలలోని పైన రుకలవుల అభివృద్ధికి సహాయం కావాలని కూడా కోరడమైనదనీ అని ఆలోచనలో నున్నదనీ అన్నారు

ఈసంవత్సరంలో కాంట్రాక్టర్ల లో 8 పరుకు ఓడల నిర్మాణానికిగాను మరి 74 లక్షలు మంజూరు పెట్టడానికి ప్రభుత్వం తలపెట్టిందనీ మరికొన్ని ప్రతిపాదనలు ఆలోచనలో వున్నాయనీ అన్నారు

ఆహారశాఖ డిప్యూటి మంత్రి భారతదేశం పాకిస్తానుకు 88 578 టన్నుల గోధుమపంట దానికిబదులుగా లియ్యం తెప్పించుకొన్నదన్నారు 1951 52 లో 92 31 204 గజాల ఖద్దరు ఉత్పత్తి అయిందని రాజ్యసభలో నేడు వాణిజ్యశాఖ సహాయమంత్రి తెలిపారు ఆసంవత్సరంలో ప్రభుత్వం రూ 67,287/ లఖద్దరు కొన్నదట

సాంఘిక సంక్షేమ సంఘాన్ని నెలకొల్పేవిషయమై ప్రభుత్వం యోచిస్తున్నదని ప్లానింగుశాఖ డిప్యూటి మంత్రి అన్నారు

బర్మాలో కొమింటాంగ్ గెరిల్లాలు ఒక భారతీయుణ్ణి చంపివేశారనీ కొందరు వర్తకులను దోచుకున్నారనీ మరొకనిని గాయపరిచారనీ ఈ విషయం దర్యాప్తులో వున్నదని విదేశాంగశాఖ ఉపమంత్రి తెలిపారు

టి ముత్తయ్యచెట్టి పైగ్యాక్టరీలో

ఢిల్లీ-శ్రీనగర్ ఒప్పందం

ప్రాథమికహక్కుల అమలు సమస్య

స్టేట్స్‌కౌన్సిల్లో నెహ్రూవివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 1952 oll జూలైలో ఇండియా కాశ్మీర్లు చేసుకొన్న ఒప్పందంలోని తిక్కన భాగాలను అమలు చేయడాన్ని గూర్చి కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్ సభలో నేడు ప్రశ్నోత్తరాలు జరిగాయి

శ్రీ ఎస్, నుమాంతీ ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రధాని పార్లమెంటరీ కార్యదర్శిని శ్రీ పతి లక్ష్మీనారాయణ ఈ క్రింది ప్రకటన చేసింది "సదర్ ఇ-రియా సత్ ఎన్నికకు, పరిగణనకు చర్యలు గైకొనబడినవి ఇంతేగాక ఒప్పందం పరతులను కాశ్మీరు రాజ్యాంగ పరిషత్తు ఆమోదించింది ఇకమీద అమలు చేయాల్సి వున్న ఒప్పందం పరతులు సంస్థాన రాజ్యాంగ విధానంలో అంతర్భాగంగా వుంటాయి

"ప్రాథమిక హక్కులకు సంబంధించిన పరతులను సుప్రీంకోర్టు అధికారాన్ని కాశ్మీరుకు విస్తరించడము, మున్నగు పరతులను కాశ్మీరు ప్రభుత్వం యింకా అమలు చేయలేదు భారత రాజ్యాంగ విధానమందలి ప్రాథమిక హక్కులను ఒక ప్రకటన ద్వారా కాశ్మీరుకు వర్తింపజేస్తారా? లేక ఈ ప్రాథమిక పరతులు కాశ్మీరు రాజ్యాంగ విధానంలో అంతర్భాగంగా వుంటాయా? అని శ్రీ కుంజ్రూగారు ప్రశ్నించారు

ప్రధాని సమాధానమిస్తూ, "ఒప్పందం పరతులను సరించి ప్రాథమిక హక్కులు, కొన్ని మినహాయింపులతో జమ్ము కాశ్మీరు పౌరులకు వర్తింపజేయబడతాయి భూసంపాదన పరిహారం చెల్లింపుమున్నగు వాటికి యిది సంబంధించివున్నాయి" అని అన్నారు.

పండితి కుంజ్రూ ఈ విషయం స్వల్పవిషయమని ప్రధాని తెలుస్తున్నట్టున్నది ఇది స్వల్ప విషయం కాదని ప్రధాని గ్రహిస్తున్నారా? ఈ ఒప్పందం తీసుకున్నప్పుడు భారత రాజ్యాంగపరిషత్తులోని ప్రాథమిక హక్కులను కొన్ని మార్పులతో జమ్మూ కాశ్మీరుకు వర్తింపజేయాలని ప్రధాని తలచారా? లేక సంస్థాన రాజ్యాంగమే యీ హక్కులను యివ్వాలని తలచారా?

ప్రధాని ఒప్పందం చేసుకున్నప్పుడు ఈవిషయం నిర్ణయంకాలేదు

శ్రీమతి మంతీ ఒప్పందంలోని ముఖ్యపరతులను కాశ్మీరు ప్రభుత్వం అమలు చేయలేక పోవడంవల్ల చాలా అసంతృప్తి యేర్పడిందనీ, ఈ అసంతృప్తే జమ్ము ఎత్యాగానికి కారణమని ప్రభుత్వంవారికి తెలియునా?

ప్రధాని కొంతమంది తుంటరులు పరిస్థితులను వ్యతిరేకభావికి ఉపయోగించుకుంటున్నారని అవమానకరమైన విధమున ప్రవర్తిస్తున్నారని ప్రభుత్వానికి తెలిసివున్నది

వసంతి పారిలా ప్రవర్తిస్తున్నారన్నది ప్రస్తుతం కాదు ఇట అసంతృప్త ప్రజలు వున్నదనే విషయం ప్రభుత్వంవారికి తెలియునా? తెలిసినట్లయితే ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలని కాశ్మీరుప్రభుత్వాన్ని కోరుతారా?

ప్రధాని: ఎంతమాత్రమూ కోరరు తమకు విధియిష్టమైనా కాశ్మీరుప్రజలే నిర్ణయించుకుంటారు అది భారత ప్రభుత్వానికి యిష్టంలేకపోతే తమకు యిచ్చిన చర్యలను ప్రభుత్వం తీసుకుంటుంది కాశ్మీరుప్రజలే నిర్ణయం చేసుకోవాలని మొదటినుంచి మేము చెప్పుతున్నాము

అప్రాప్రియేషన్ బిల్లుపై స్టేట్స్ కౌన్సిల్ చర్చ

సుందరయ్య ప్రభృతుల తీవ్ర విమర్శలు

న్యూఢిల్లీ ఏప్రిల్ 10 రాజ్యసభలో ఈ వేళ అప్రాప్రియేషన్ బిల్లు మీద జరిగిన చర్చలో కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఎ సుందరయ్యగారు మాట్లాడుతూ ప్రభుత్వం శ్రేయోరాజ్యాన్ని ఎర్పరించదలచుకున్నట్లు చెబుతూ పేలోపల కటువైనట్టి పోలీసు రాజ్యానికి పునాదులు వేస్తున్నదనీ, గృహ నిర్మాణశాఖ సాగిస్తున్న ఎనలను బట్టిచూస్తే ఆ శాఖను గృహనిర్మాణశాఖ అనటం కన్న గృహ నిర్మూలనశాఖ అనటం యోగ్యంగా కన్పిస్తున్నదనీ విమర్శించారు

కొన్ని ఎయోక్కనిష్క్రియత్వాన్నీ అప్రయోజకత్వాన్నీ గూర్చి ప్రసావిస్తూ ఈ సభను రద్దుచేయడానికి ప్రభుత్వం గనుక బిలు తెస్తే దానిని తాను పంతపూర్వకంగా బలపరచానని ప్రభుత్వం స్టేట్స్ కౌన్సిలుకు యివ్వబలసిన మర్యాద యివ్వకపోవటం శోచనీయమనీ అన్నారు

అనంతరం బడ్జెట్టు ప్రతిపాదనలను విమర్శిస్తూ బీదలమీద పన్నులు విధించడం ధనికులమీద పన్నులు ఎత్తివేయటం విదేశీ పెట్టుబడిదారులకు యితోధిక సౌకర్యాలు కల్పించడం ఇన్నూడు ముక్కలలో చెప్పాలంటే బడ్జెటు పాపాలంకం అనీ, ప్రభుత్వానికి ఈ పరిస్థితులలో ఒక్కటైనా మంజూరు చేయటం గూడా కుష్కదండుగనే అన్నారు బిమ్మట కృషికార్లాక్ పార్టీ సభ్యులు శ్రీ ఎస్ రాజగోపాలయ్యరు గారు ప్రసంగిస్తూ కాన్సులు కు యివ్వబడుతున్న గౌరవాన్ని బట్టిచూస్తే ఎవరికైనా దాని అస్తిత్వం నిరర్థకమన్న అభిప్రాయం కలిగిస్తుందనీ హేమ పీడితమైన దక్షిణాది ప్రాంతాలకు ప్రభుత్వం తగినంత సహాయం చేయటంలేదనీ విమర్శించారు

కేశవ్ చంద్ గారు (స్వతంత్ర-హైదరాబాదు): నిర్బంధ ప్రాథమిక విద్య లేకపోతే ప్రజాస్వామ్యమే లేదనీ ప్రభుత్వం విద్యనిమిత్తం ఎక్కువ ధనం వ్యయపరచాలనీ సూచించారు మిలిటరీ ఖర్చులో పొదుపరితనం చూపవలసిన అవశ్యకతనుగూర్చి ఆయన హెచ్చరించారు

హరిప్రసాద్ పశ్చేనాగారు, దేశం దుస్థితిని బాగుపరచడానికి మార్గం పంచవర్షప్రణాళిక జయప్రదంగా అమలుజరపడమేనని అన్నారు

సురేంద్రమహంతీగారు (ఒరిస్సా) ప్రభుత్వాదాయంలో అధిక భాగం విదేశీనిపుణులకు జీతాలక్రింద ఖర్చయిపోతోందనీ, ముందు ఈ ఖర్చుతగ్గించే ఉపాయం చూడాలనీ హెచ్చరిక చేశారు

టి ఎస్ పట్టాభిరామ్ గారు (మద్రాసు- కాంగ్రెసు) ఆంధ్ర రాష్ట్రం విడిపోయినతర్వాత పరిశీలమద్రాసురాష్ట్రానికి అభివృద్ధిప్రాజెక్టులు అంటూ ఏమీవుండబోవని, రాగల విద్యాసౌకర్యాలను నివారించడానికి యిప్పటినుంచే తగినజాగ్రత్తలు తీసుకోవాలనీ అన్నారు

మతయ్ మంజూరక్ (కె ఎస్ పి తిరువాన్కూర్-కొచ్చిన్) నిర్వాహకత్వాన్ని నిర్మూలించే విషయంగురించి ప్రభుత్వం తగినంతశ్రద్ధ వహించటం లేదనీ కేంద్ర ప్రభుత్వమే మిరాష్ట్రప్రభుత్వాలేమి కార్మికుల సమస్యలను మనస్సుకు పట్టించుకున్నట్లే కన్పించదనీ అన్నారు

ఎసైతుల్లా (కాంగ్రెసు- బీహారు) గారు మాట్లాడుతూ, ప్రభుత్వంరక్షణ క్రింద చేస్తున్నవ్యయం అంతేఎక్కువగా పెరిగి ఏమీకాదనీ బడ్జెటు అంచనాలన్నీ కూడా తమఅభిప్రాయంలో తప్పుమాత్రంగా వున్నాయనీ అన్నారు

కె బి లాల్ గారు (కాంగ్రెసు బీహారు) విద్యా విధానాన్ని సమూలాగ్రంగా సంస్కరించాలని హెచ్చరిక చేశారు.

అనంతరం సమావేశం సంగళవారం వాటికి వాయిదా వేయబడింది

ఆంధ్ర రాష్ట్ర వ్యవహారాలపై ప్రధానితో రంగాగారి చర్చలు

న్యూఢిల్లీ ఏప్రిల్ 10 కృషికార్లాక్ పార్టీ నాయకులున్నూ పార్లమెంటు సభ్యులున్నూ అయిన ఎన్ జి రంగాగారు భారతప్రధాని పండిట్ నెహ్రూతో ఈ వేళ 40 నిముషాల సేపు సంప్రతింపులు జరిపారు

వివిధ రకాల శాసనసభలలోని కాంగ్రెసు పార్టీ లోనూ కృషికార్లాక్ పార్టీలవారు ఎక్కువగా చీరిపోవడం విషయమై ఈ ఇరువురికీ లోగడ ప్రారంభిస్తమైన సంభాషణలకు అనుస్యూతంగానే నేటి ఈ సంప్రతింపులు జరిగినట్లు తెలుస్తున్నది ఈ ఎడ్ఎ ఛత్యాన్ని పోలైనంతి విస్తృతం చేసే విధి ప్రజాస్వామ్య పక్షాల మధ్య సహకారఫాయలో ఎక్కడికాన్ని నెలకొల్పడానికి గల అవకాశాలను గూర్చి కూడా ఈ సమావేశాలలో వీరు పరామర్శ జరిపినట్లు తెలుస్తున్నది

బల్లారితాలూకా విషయంలోను మైసూరు తమిళనాడులలోని తెలుగు ప్రాంతాల భవిష్యత్తును నిర్ణయించడానికి కొండరీ కమిషనును నియమించటం విషయంలోను ఆంధ్రులు మనోభావాలు ఎలా వున్నదీగూడా రంగాగారు పండిట్ నెహ్రూకు వివరించినట్లు తెలుస్తున్నది కె ఎల్ ఎ జనరల్ కాన్సిలు ఢిల్లీలో ఏప్రిల్ 14 వ తేదీన సమావేశం అవుతుంది, ఆ సమావేశంలో రంగాగారు తమకు పండిట్ నెహ్రూకు జరిగిన సంప్రతింపుల సారాన్ని కాంగ్రెసు కార్యదర్శి మహేశ్ గారికి తమకు పంపిన ఉత్తరప్రత్యుత్తరాల పాఠాంతాన్నీ సభ్యులకు వివేదించగలరని తెలుస్తున్నది

శ్రీ వెంకట్రామన్ కేసు విచారణ

మిల్లర్సు ట్రేడింగ్ కంపెనీ కాషియర్ క్రాసుపరీక్ష

న్యూఢిల్లీ ఏప్రిల్ 10: ఈ వేళ భారతీయప్రభుత్వ వాణిజ్య పారిశ్రామిక శాఖ మాజీకార్యదర్శి శ్రీ వెంకట్రామన్ పై మోపబడిన అభియోగాలను విచారిస్తున్న సందర్భంలో విచారణాధికారి ఎర్ ఆర్ ట్రేవర్ హారిస్ వెంకట్రామన్ గారు తిమ దుస్తులను తాము స్వయంగా కాక మిల్లర్స్ ట్రేడింగ్ కంపెనీద్వారా కుట్టించు కోవటం తనకు చాలా వింతగా కన్పిస్తున్నదని వ్యాఖ్యానించారు

